RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 38 | ఎడిటర్ : బి. వెంకటేశం | శనివారం, మే, 24, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## అధికారం లేకపోయినా...

# ఆధిపత్యం..!?






- ప్రమోషన్ లేకుండా విధి నిర్వహణ..?
- ఎవరి అండతో ఇంత బరితెగింపు సారు..!?
- పేట గ్యాస్ సిలిండర్ కేసులు గాలికి వదిలేసినట్లా..!?
- సీనియర్ అసిస్టెంట్ విధులు ఆదాయం లేదని తెగింపా..!?
- ఇదెక్కడ బాధ్యత తెల్వాలి.. సారు...?

12లో..



## తెలంగాణకు కేంద్రం వరాలు

### కవచ్, మిల్లెట్స్ ప్రాజెక్ట్ లకు గ్రీన్ సిగ్నల్

### కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్,మే,23,తెలంగాణ పత్రిక:** హైదరాబాద్ నగరానికి కేంద్ర ప్రభుత్వం రెండు కీలక ప్రాజెక్టులను కేటాయించింది. సుమారు రూ.200 కోట్ల వ్యయంతో 'గ్లోబల్ సెంటర్ ఆఫ్ మిల్లెట్స్' (అంతర్జాతీయ చిరుధాన్యాల కేంద్రం)తో పాటు, రైల్వే రంగానికి చెందిన ప్రతిష్ఠాత్మక 'కవచ్ ప్రాజెక్ట్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' కూడా ఇక్కడ ఏర్పాటు కానున్నాయని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేంద్ర మంత్రి ఈ విషయాలను తెలిపారు. అంతర్జాతీయ చిరుధాన్యాల కేంద్రాన్ని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నెలకొల్పుతారని ఆయన వివరించారు. ఈ కేంద్రం ద్వారా చిరుధాన్యాలకు సంబంధించిన పరిశోధనలు ముమ్మరంగా సాగుతాయని, వాటి ఉత్పత్తిని పెంచడంలో హైదరాబాద్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.

# శాసనసభకు రండి..

## ప్రజా సమస్యలపై చర్చించండి..



### 'మీరు ఆ ఒక్క పనిచేస్తే చాలు'.. కేసీఆర్‌కు సీఎం రేవంత్ విజ్ఞప్తి

**సంగారెడ్డి, మే,23, తెలంగాణ పత్రిక :** శుక్రవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో ఏర్పాటు చేసిన బహిరంగసభలో సీఎం రేవంత్ పాల్గొని ప్రసంగించారు.మెదక్ ప్రాంతానికి ఇందిరమ్మకు ఉన్న అనుబంధం విడదీయలేనిదన్నారు. మెదక్ పేరు గుర్తొస్తేనే ఇందిరమ్మను తలచుకుంటాం.. ఇందిరమ్మ గుర్తొచ్చిన ప్రతీసారి మెదక్ గుర్తొస్తుందని తెలిపారు. తనచివరి శ్వాస వరకు మెదక్‌ఎంపీగా కొనసాగిన నాయకురాలు ఇందిరమ్మ అనిగుర్తుచేశారు. గతప్రభుత్వ హయాంలో నిమ్జ్ అభివృద్ధి కుంటుపడింది. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిమ్జ్ భూ నిర్వాసితులకు నష్టపరిహారం పెంచాం,భూసేకరణను వేగవంతం చేశాం. త్వరలో హ్యుందాయ్ కార్ల తయారీ కంపెనీ ఇక్కడ పనులు మొదలుపెడతారని చెప్పడానికి సంతోషిస్తున్నా అనికీలక ప్రకటన చేశారు.ఈ సందర్భంగా ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్‌కు కూడా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక విజ్ఞప్తి చేశారు.

## ఆపరేషన్ సిందూర్ ఉగ్రవాదానికి

# దీటైన జవాబు: షా



**న్యూఢిల్లీ,మే 23:** ఆపరేషన్ సిందూర్ ఉగ్రవాదానికి దీటైన జవాబు అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఉగ్రస్థావరాలపై మెరుపుదాడులతో విరుచుకుపడ్డామని తెలిపారు. దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన 22వ సరిహద్దు భద్రతా దళం ఇన్వెస్టిచర్ కార్యక్రమంలో అమిత్ షా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా భారత సాయుధ దళాలపై షా ప్రశంసల వర్షం కురిపించారు. సరిహద్దులను రక్షిస్తున్న జవాన్లకు సెల్యూట్ చేశారు.'పహల్గాం లో ఉగ్రవాదులు మన ప్రజలను దారుణంగా చంపారు. ఈ దాడులతో అన్ని హద్దులూ దాటారు. ఈ దాడి తర్వాత తగిన ప్రతిస్పందన ఉంటుందని ప్రధాని అప్పుడే చెప్పారు. అది ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తోంది.

## ఆస్ట్రేలియాలో వరద బీభత్సం...




**సిడ్నీ,మే,23:** ఆస్ట్రేలియా ఆగ్నేయ ప్రాంతాన్ని భారీ వర్షాలు,వరదలు ముంచెత్తు తున్నాయి. గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలకు జనజీవనం స్తంభించింది. శుక్రవారం నాడు వరద నీటిలో చిక్కు కున్న ఓకారులో ఒక వ్యక్తి మృతదేహాన్ని అధికారులు గుర్తించారు. దీంతో ఈ ప్రకృతి వైపరీత్యంలో మరణించిన వారి సంఖ్య నాలుగుకు చేరింది. ఈ వారం ఆరంభం నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గల్లంతైన మరో వ్యక్తి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, సిడ్నీకి సుమారు 550 కిలోమీటర్ల దూరంలోని కాఫ్స్ హార్బర్ సమీపంలో ఈ మృతదేహం లభ్యమైంది. వరదల కారణంగా దాదాపు 50,000 మంది ప్రజలు బాహ్య ప్రపంచంతో సంబంధాలు కోల్పోయి, జలదిగ్బంధంలో చిక్కుకున్నారని అత్యవసర సేవల సిబ్బంది తెలిపారు. వరద తగ్గుముఖం పట్టిన ప్రాంతాల్లో ఇళ్లకు తిరిగి వెళ్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. "వరద నీటిలో అనేక కాలుష్య కారకాలు ఉంటాయి. ఎలుకలు, పాములు వంటి విష పురుగులు కూడా చేరే అవకాశం ఉంది. కాబట్టి ప్రజలు ఈ ప్రమాదాలను అంచనా వేసుకోవాలి. విద్యుత్ సరఫరా కూడా ప్రమాదకరంగా మారవచ్చు" అని రాష్ట్ర అత్యవసర సేవల ఉప కమిషనర్ డేమియన్ జాన్‌స్టన్ మీడియా సమావేశంలో వివరించారు.

## గల్లీలో కుస్తీ.. ఢిల్లీలో దోస్తీ

### కవిత లేఖపై మంత్రి పొన్నం..




**హైదరాబాద్,మే,23, తెలంగాణ పత్రిక:** కాంగ్రెస్ ఆరోపణలకు బలం చేకూర్చేలా ఎమ్మెల్సీ కవిత లేఖ ఉందని బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్ లో నేడు మీడియాతో మాట్లాడుతూ ఏనాడు బీజేపీ , బీఆర్ఎస్ పార్టీలు వేరు కాదనే విషయం మరోసారి వెలుగులోకి వచ్చిందని అన్నారు. ఆ రెండు పార్టీల వ్యవహారం గల్లీలో కుస్తీ.. ఢిల్లీలో దోస్తీ అన్న చందంగా ఉందని మండిపడ్డారు. బీజేపీ ఎందుకు బీఆర్ఎస్ ను ప్రశ్నించడం లేదని కాం గ్రెస్ ప్రశ్నిస్తే.. రాజకీయం అన్నారని.. ఇప్పుడు అదే విష యంలో కేసీఆర్ కూతురే అడుగుతుందని, దీనికి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఇటీవల కాలంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రహస్య ఒప్పందాలు చేసుకున్నాయని మంత్రి ప్రభాకర్ ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి గులాబీ పార్టీకి పూర్తిగా సరెండర్ అయిపోయిందంటూ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో బీజేపీపై కేసీఆర్ ఎలాంటి కామెంట్ చేయకపోవడాన్ని కవిత జీర్ణించుకోలేకపోయిందని, అందుకే అన్ని విషయాలను ఆమె లేఖ ద్వారా బయటపెట్టిందని అన్నారు.

## నాన్నకు లేఖ.. కాంగ్రెస్ వదిలిన బాణం :బండి సంజయ్



**హైదరాబాద్,మే,23,తెలంగాణ పత్రిక:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితఆ పార్టీ అధినేత కేసీఆర్‌కు నాన్నకు ప్రేమతో అంటూ రాసిన లేఖ రాజకీయ వర్గాల్లో సంచలనం రేపుతోంది. ఆ పార్టీ పాజిటివ్స్, నెగెటివ్స్ అంటూ పేర్కొంటూ లేఖ రాసినట్లు తెలుస్తుండగా.. ఈ ఘటనపై కాంగ్రెస్, బీజేపీ నేతలు తీవ్రంగా స్పందిస్తున్నారు. తాజాగా కవిత లేఖపై కేంద్రమంత్రి బండి సంజ య్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. నాన్నకు లేఖ వ్యవహారంలో కవితను కాంగ్రెస్ వదిలిన బాణం గా అభివర్ణించారు. ఇది కేవలం రాజకీయ డ్రామా మాత్రమేనని, తెలంగాణ ప్రజలు దీనిని పట్టించుకోవడం లేదని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ విఫలమయ్యాయని.. ఈ పార్టీలు కుటుంబ పాలనకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కుటుంబ సంక్షోభాలను ప్రజలపై రుద్దుతున్నారని మండిపడ్డారు. పాలనలో జరిగిన అవినీతి, మద్యం మాఫియా, భూకబ్జాలు, ఉద్యోగ నియామకాల్లో అక్రమాలను ప్రజలు ఎప్పటికీ క్షమించబోరని అన్నారు. అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు.



## పెద్దమ్మగుడి వద్ద ఆక్రమణల తొలగింపు

**హైదరాబాద్,మే,23,తెలంగాణ పత్రిక :** హైదరాబాద్ నగరంలోని అత్యంత ఖరీదైన ప్రాంతాల్లో ఒకటైన జూబ్లీహిల్స్‌లో కబ్జాకు గురైన విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సుమారు రూ.200 కోట్ల విలువ చేసే రెండెకరాల పార్కు స్థలాన్ని ఆక్రమణదారుల చెర నుంచి విడిపించారు. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 41లోని పెద్దమ్మ గుడి సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇక్కడ నాలాతో పాటు పార్కుకు కేటాయించిన రహదారిని ఆక్రమించి అక్రమంగా నిర్మించిన కట్టడాలను హైడ్రా సిబ్బంది కూల్చివేశారు. వివరాల్లోకి వెళితే, ఒక వ్యక్తి ఇంటిని అద్దెకు తీసుకుని, ఆ ఇంటి యజమానికి తెలియకుండానే చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ స్థలాన్ని, ప్రజావసరాలకు ఉద్దేశించిన భూమిని కబ్జా చేశాడు.



## మాస్కోలో డ్రోన్ దాడి..

**న్యూఢిల్లీ,మే 23:** ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్‌కు మూడు చెరువుల నీళ్లు తాగించిన భారత్.. అంతర్జాతీయంగానూ శత్రుదేశాన్ని ఏకాకినిచేయాలని చూస్తోంది. ఇందులో భాగంగానే దౌత్య యుద్ధాన్ని షురూ చేసింది. పాకిస్థాన్ దుశ్చర్యలను ఎండగట్టేందుకు అఖిలపక్ష బృందాలను విదేశాలకు పంపించింది.పాకిస్థాన్‌కు మూడు చెరువుల నీళ్లు తాగిస్తోంది భారత్.తమతో పెట్టుకుంటే ఎట్లుంటదోశత్రుదేశానికి చూపిస్తోంది. ఉగ్రవాదం, జమ్మూ కశ్మీర్ విషయంలో తగ్గేదేలే అని అంటోంది. పహల్గాం దాడి ఉదంతం తర్వాత నుంచి ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాక్ విషయంలో ఇండియా పూర్తి కఠినంగా వ్యవహరిస్తోంది. ఇప్పటికే ఆపరేషన్ సిందూర్‌తో ఆ దేశానికి వెన్నులో వణుకు పుట్టించింది. భారత్‌తోయుద్ధం కాదు కదా, ఇటు వైపుఒక్క తూటా పేల్చాలన్నా ఒకటికి పది సార్లు ఆలోచించుకునేలా చేసింది. ఇక్కడితో ఆగని భారత్.. దౌత్య యుద్ధంతో అంతర్జాతీయంగా పాక్‌ను ఏకాకిని చేసేందుకు ప్రయత్నిస్తోంది.

# వాటర్ ప్లాంట్ యజమానులు ప్రజలకు శుద్ధ జలం అందించాలి

## రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల




కొత్తగూడెం ఆర్ సి మార్చి 23 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని పాతపాలంచ గ్రామం నందు. వాటర్ ప్లాంట్ యజమానులు ప్రజలకు స్వచ్ఛమైన శుద్ధ జలం అందించాల ని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు. పాత పాల్వంచలో శుక్రవారం నూతనంగా ఏర్పాటు చేసిన,కామాక్షి ఆర్వో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ను,కొత్వాల, ప్రారంభించారు ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ నీటి పరిశుభ్రత వలన రోగాలు ప్రబలకుండా జాగ్రత్త పడవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ ప్లాంట్ యజమాని ముదిగొండ సాంబశివరావు, పలువురు రజక సంఘం నాయకులు, గోవిందరావు కాంగ్రెస్ నాయకులు కాపర్తి వెంకటాచారి,ఎస్ కే చాంద్ పాషా, ఉండేటి శాంతి వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.,

# సర్వేయర్ ట్రైనింగ్ సెలక్షన్ లలో మహిళలకు 33% రిజర్వేషన్ మరియుఎస్.సి.రిజర్వేషనుల వర్గీకరణను అమలు చేయాలి



కొత్తగూడెం ఆర్ సి మే 23 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం:- కలెక్టరెట్, భద్రాద్రి, మే (23):- ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని, జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏవో. అడ్మిట్రేటివ్ ఆఫీసర్ కు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ల్యాండ్ సర్వేయర్ ట్రైనింగ్ సెలక్షన్ లలో మహిళలకు 33% రిజర్వేషన్, యస్.సి. రిజర్వేషన్ వర్గీకరణను అమలు చేయాలని కోరుతూ మెమోరండం ఇచ్చిన మాదిగ జే.ఏ.సి. రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు.

# నవ వధూవరులను ఆశీర్వదించిన బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు. కురిమెళ్ళ శంకర్



కొత్తగూడెం ఆర్ సి మే 23 (తెలంగాణ పత్రిక ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుంచుపల్లి మండల కేంద్రంలోని. విద్యానగర్ కాలనీలోని హనుమాన్ సదన్ సేవా సమితి ఫంక్షన్ హాల్ నందు సుబ్బారావు,మనవడు బాబు రావు వివాహ మహోత్సవానికి, హాజరైన బహుజన్ సమాజ్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు కురిమెల్ల శంకర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు,ఈ కార్యక్రమంలో పుచ్చకాయల సాంగ్స్ రావు, బీసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు,

# తుమ్మల ఆర్తిని సన్మానించిన కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే23 (తెలంగాణ పత్రిక): ఇటీవల హైదరాబాదులో జరిగిన మిస్ తెలంగాణ పోటీలలో మిస్ రేడియన్స్ లుక్ ఆఫ్ తెలంగాణ మిస్ ఫోటోజెనిక్ విభాగంలో జిల్లాలోని అక్బర్ పేట్-భూంపల్లి మండలం రుద్రారం గ్రామానికి చెందిన యువతి తుమ్మల ఆర్తిని విజేతగా నిలిచింది. ఈమేరకు శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి తుమ్మల ఆర్తి ని శాలువాతో సన్మానించి బహుమతి అందజేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఎంచుకున్న రంగంలో ఉన్నత శిఖరాలు అధిరోహించి జిల్లా ప్రతిభను చాటాలని ఆల్ ద బెస్ట్ తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఫోటోలు దిగారు.

# క్షయ నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

గొల్లపల్లి మే 23 (తెలంగాణా పత్రిక):గొల్లపల్లి మండలం శేకల్ల గ్రామంలో శుక్రవారం క్షయ నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం, జ్వరం తదితర లక్షణాలు ఉంటే వెంటనే పరీక్షలు చేయిం చుకోవాలని సూచించారు ప్రతి ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధికి ఉచితంగా మందులు అందజేస్తారని అన్నారు..మండల వైద్యాధికారి డాక్టర్ వై, శ్రీకాంత్ సూపర్వైజర్ ఎన్,నరేందర్ శ్రీనివాస్ ఎస్ టి ఎస్ శ్రీనివాస్ మన్మోహన్ ఎం ఎల్ హెచ్ పి సహానియా, ఎల్ టి ఎన్ సుమలత, ఏఎన్ఎం రజిత్, బి,రజని ఎస్ ,లావణ్య ఆశలు పాల్గొనటం పాల్గొన్నారు



# భాషా నైపుణ్యాలు.. పెంపొందించాలి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 23 (తెలంగాణ పత్రిక): విద్యార్థులు మాతృభాషలో ప్రావీణ్యం సాధిస్తే అన్ని భాషల్లో సులభంగా ముందడుగు వేస్తారని సిద్దిపేట రూరల్ మండల విద్యాశాఖ అధికారి, ఇరుకోడు మోడల్ స్కూల్ లో నిర్వహిస్తున్న ఉపాధ్యాయ శిక్షణ శిబిరం కోర్స్ డైరెక్టర్ కొత్త రాజిరెడ్డి అన్నారు. ఉపాధ్యాయులకు కెపాసిటీ బిల్డింగ్ పేరున ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న వృత్యంతర శిక్షణలో భాగంగా శుక్రవారం ఇరుకోడు మోడల్ స్కూల్లో జిల్లాస్థాయి తెలుగు శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఆలోచన మాతృభాషలోనే ఉంటుందని తెలిపారు. విద్యార్థులలో తెలుగు భాషా నైపుణ్యాలు సంపూర్ణంగా ఉండేట్లు ఉపాధ్యాయులు తమ బోధనా వ్యూహాలను అమలు చేయాలని సూచించారు. మాతృభాష ను ధారాళంగా చదవడం రాయడం వచ్చినవారు అన్ని రంగాల్లో ప్రావీణ్యం సాధిస్తారని చెప్పారు. మారుతున్న కాలానుగుణంగా విద్యా బోధనకు టెక్నాలజీ ఉ పయోగించాలన్నారు. ప్రభుత్వం పాఠశాలలో ఏర్పాటు చేసిన ఐ.ఎఫ్.బి ప్యానెల్స్ ను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కృత్రిమ మేధ ద్వారా వెనుక బడిన విద్యార్థులను ప్రతిభా వంతులుగా తీర్చిదిద్దాలని సూచించారు. శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించిన రాష్ట్ర రిసోర్స్ పర్సన్ భాను ప్రకాశ్



మాట్లాడుతూ శిక్షణను ఉపాధ్యాయులు వృత్తిని నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయులు శిక్షణలో నేర్చుకునే విషయాలను పాఠశాలల్లో ఆచరణ రూపంలోకి తీసుకురావాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని సిద్దిపేట జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి శౌకత్ ఆలి సందర్శించారు. రిసోర్స్ పర్సన్లు పన్యాల అంజిరెడ్డి, జానకం భైరారెడ్డి , వనం సుధాకర్, వేలేటి శైలజ, జక్కుల శ్రీనివాస్, గుగ్గిళ్ళ పరమేశ్వరాచారి, అమరవాది రాజశేఖర్ శర్మ, అమరవాది కళ్యాణ్ చక్రవర్తి ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ సిద్దిపేట జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి ఆదరాసుపల్లి శశిధర శర్మ పాల్గొన్నారు

## నంబాల కేశవరావు మరణంపై

# న్యాయ విచారణ జరపాలి!

## ఆపరేషన్ కగార్ ఆపి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి..!!




సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 23 (తెలంగాణ పత్రిక):కేంద్ర ప్రభుత్వం మావోయిస్టుల నిర్మూలనే లక్ష్యంగా రాజ్యాంగ విరుద్ధంగా చేపడుతున్న ఆపరేషన్ కగార్, కర్రేగుట్టలను తక్షణమే ఆపి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలనీ డిమాండ్ చేస్తూ శుక్రవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో అన్ని రాజకీయ పార్టీలు మరియు విద్యార్థి, ప్రజాసంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాగుల భూపతి అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ సిపిఐ మావోయిస్టు పార్టీ కేంద్ర ప్రధాన కార్యదర్శి నాంబాల కేశవరావు మరణం పై అనేక అనుమానాలు ఉ న్నాయని, ఆయన మరణం పై తక్షణమే సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. శత్రు దేశంగా భావించే పాకిస్తాన్ తో శాంతి చర్చలు జరిపే మోడీ ప్రభుత్వానికి ఈ దేశ పేద ప్రజల పక్షాన సుదీర్ఘకాలంగా అనేక త్యాగాలకు ఓర్చి ఉద్యమిస్తున్న మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరిపేందుకు ఎందుకు ముందుకు రావడం లేదో తెలపాలన్నారు. దేశంలో మావోయిస్టుల నిర్మూలన పేరుతో భాజపా ప్రభుత్వం అడవులలో ఉన్న వందలాదిమంది అమాయకపు ఆదివాసీలను చంపుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అడవుల్లో ఉన్న సహజ సిద్ధమైన వనరులను అంబాని, అదానీ లాంటి పెట్టుబడిదారులకు అప్పజెప్పడం కోసం అడ్డుగా ఉన్న మావోయిస్టులపై కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తు దేశ సరిహద్దుల్లో ఉండే మిలిటరీ, పోలీస్ బలగాలను అడవుల్లోకి పంపి మారణ హోమానికి పాల్పడుతున్నదని అన్నారు. నిరాయుధులుగా ప్రాణాలతో దొరికిన మావోయిస్టులను పోలీసులు అనేక చిత్ర హింసలకు గురిచేసి ఉద్దేశపూర్వకంగా ఏకపక్షంగా చంపి ఎన్కౌంటర్ అని కట్టు కథలు అల్లుతున్నారని మండిపడ్డారు. వేలాది మంది అమాయకపు ఆదివాసి ప్రజలను జైల్లోనిబంధించినట్టు తెలిపారు. తక్షణమే ఆపరేషన్ కగార్ మరియు కర్రెగుట్ట లను నిలుపుదల చేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ విషయం పై అన్ని రాజకీయ పార్టీలు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేలా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్,సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శశిధర్, సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమొక్రసీ జిల్లా నాయకుడు విజయ్ కుమార్, ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ సత్తయ్య మరియు భారాస నాయకులు పోచబోయిన శ్రీహరి యాదవ్, సత్యనారాయణ గౌడ్, భీమసేన , జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు రంగాచారి, పీడీఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వి.శ్రీకాంత్, ఏఐటియుసీ, సిఐటీయు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్,గోపాల స్వామి, ఐఎఫ్టియు జిల్లా నాయకులు యాదగిరి, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, యూఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జనార్ధన్, అభిషేక్ , రవి, పిడిఎం, కెవిపిఎస్, దళిత, రైతు, ప్రజా సంఘాల ఉమ్మడి వేదిక నాయకులు దుర్గరాములు, రోమాల బాబు, భిక్షపతి, కమలాకర్, వంగల సంతోష్, రమనాకర్, రిటైర్డ్ టీచర్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ పరిశీలికులు ప్రమోద్ కుమార్ ని

# మర్యాదగాపూర్వకంగా కలిసిన ఎడవెల్లి కృష్ణ

కొత్తగూడెం ఆర్ సి మే 23 (తెలంగాణ పత్రిక ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలంలోని. అడవి శాఖ చైర్మన్. డిసిసి అధ్యక్షులు. పోదాం వీరయ్య క్యాంప్ ఆఫీసులో మర్యాదగాపూర్వకంగా కలిసి. బొకేతో సత్కరించిన. రాష్ట్ర నాయకులు. ఎడవెల్లి కృష్ణ. కలిసి మాట్లాడుతూ. కొత్తగూడెం నియోజకవర్గంలో. పార్టీ పరిస్థితి బాగాలేదు. కార్యకర్తలు మనోవేదంతో ఉన్నారు. ఈ నియోజకవర్గంలో ఇన్చార్జి లేక. ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. గౌరవ ముఖ్యమంత్రి తో చర్చించి . ఈ నియోజకవర్గంలో ఇంచార్జిని ఏర్పాటు చేయాలని. ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలో భాగంగా. ఇంద్రమ్మ ఇళ్లను. నిరుపేదలకు అందే విధంగా. ప్రభుత్వం ముందుండి పనిచేస్తుందని. ఆయన కొనియాడారు. ప్రభుత్వం ఏ పథకం ప్రవేశపెట్టిన. నిత్యం ప్రజల మధ్య ఉంటూ. కోరట్లో ముందుండి. నడుచుకుంటానని. పార్టీ ఏపీనిచ్చిన. తూచా తప్పకుండా పాటిస్తానని. కొత్తగా నియోజకవర్గంలో ఐదు మండలాలలో. మండల అధ్యక్షులు ఏర్పాటు చేయడంలో ముందుండి నడిపిస్తానని. కష్టపడ్డ కార్యదర్శి పదవులు రావాలని. ఆయన అన్నారు. ప్రమోద్ కుమార్ స్పందించి. రానున్న రోజుల్లో. మీకు



మంచి రోజులు వస్తాయి. మీరేమీ అధర్య పడొద్దు అని. నీకు మంచే జరుగుతది అని ఆ భగవంతుని కోరుకుంటూ. నేను కూడా ముఖ్యమంత్రి. రాష్ట్ర నాయకత్వంలో. మీకు సంయుక్త స్థానం కల్పిస్తామని. పార్టీ ఎప్పుడు మీకు అండదండలుగా ఉంటుందని. ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో. ఐ ఎన్ టి యు సి.రాష్ట్ర నాయకులు ఎస్ ఏ జలీల్. బి ఎన్ చారి. కట్ట సోమయ్య. తదితరులు పాల్గొన్నారు.

## బీరన్న ఉత్సవాల్లో పోచమ్మ

# బోనాలతో పోటెత్తిన యాదవ మహిళలు...



వీణవంక ప్రతినిధి, మే 23( తెలంగాణ పత్రిక): వీణవంక మండల కేంద్రంలో బీరన్న ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం పోచమ్మ బోనాలు ఘనంగా జరుపుకున్నారు. అంగరంగ వైభవంగా జరుగుతున్న బీరన్న ఉ త్సవాలలో భాగంగా మూడవ రోజున పోచమ్మ బోనాలను యాదవ మహిళలు సంతోష సంబరాలతో కుటుంబ సమేతంగా ఉదయత్ పూర్వం స్థానమాచరించి, పసుపు, బియ్యం కలిపిన బోనాన్ని వండుకొని , పసుపు, కుంకుమ బొట్లతో,వేప ఆకులతో, మెరుపులతో, పూలతో అలంకరించుకొని, ప్రతి ఇంటి నుండి గొల్ల, కురుమ కుటుంబ సభ్యులు ఒగ్గుడోళ్ళ చప్పుల మధ్య ఒగ్గు పూజార్ల మధ్య, కుల పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యుల మధ్య పోచమ్మ బోనాల కు గొల్ల కురుమ మహిళలు స్వయంభుగా వెలసిన మెట్టుపెల్లి పోచమ్మ తల్లిని దర్శించుకుని, పసుపు కుంకుమ వేసి, పూజ ద్రవ్యాలు వేసి, బెల్లం శాక, బోనంలోని నైవేద్యం సమర్పించి, యాటపోతులను పోచమ్మ తల్లికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, గొల్ల, కురుమ కుల పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు, గొల్ల కురుమలు కుటుంబ సమేతంగా పోచమ్మ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు.





# కేసీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర

## -చదువు అన్నారెడ్డి



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మే,23 (తెలంగాణ పత్రిక): కాలేశ్వరం కమిషన్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ పై కుట్రలకు తెరలేపిందని సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి విమర్శిం చారు. శుక్రవారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నాడని దుయ్యబట్టారు. కాలేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణను కేసీఆర్ సస్యశ్యామలం చేశాడని, రైతుల సాగునీటి ఘోష తీర్చేందుకు భగీరథుడిలా కంకణం కట్టుకున్నారన్నారు. తెలంగాణను ధాన్యకారంగా మార్చిన ఘనత కేసీఆర్ దేనని కొనియాడారు. కేసీఆర్ తెలంగాణకు ఏం అన్యాయం చేశాడని నోటీసులు ఇస్తారని ప్రశ్నించారు. వీటిని ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ కక్ష సాధింపు నోటీసులుగానే పరిగణిస్తామని తెలిపారు. విచారణ పేరుతో కేసీఆర్ ను ఇబ్బంది పెట్టాలని చూస్తే..తెలంగాణ మరోసారి మర్ల పడుతుందని హెచ్చరించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చ కుండా..ప్రజల వ్యతిరేకతను మూటగట్టుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన తెలంగాణ జాతిపిత కేసీఆర్ ను పెడితే..నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై తిరగబడేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

# మాజీ సర్పంచ్ కొమ్మూరి గోపాలరావు మాతృమూర్తి మృతి

## మాజీ ఎంపీ నామ సంతాపం



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 23): ఎర్రపాలెం మండలం రామాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొమ్మూరి గోపాలరావు మాతృమూర్తి సుశీలమ్మ శుక్రవారం కన్నుమూశారు. ఈ వార్త తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. సుశీలమ్మ మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన ఆయన, గోపాలరావు కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...



కోనరావుపేట మే 23 (తెలంగాణ పత్రిక): వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి వేణుమాధవ్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా ఫీవర్ సర్వే మరియు డ్రై డే నిర్వహించారు. కురుస్తున్న వర్షాలతో నిల్వ ఉన్న నీటిని గుర్తించి లార్వా ద్వారా దోమలు పెరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహించి జ్వర బాధితులకు పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రషీద్, ఎమ్.ఎల్.హెచ్.పి అరుణ్ చందు,ఏఎన్ఎం జ్యోతి,పంచాయతీ కార్యదర్శి విజయ్, ఆశ వర్కర్లు కళావతి,కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య



తెలంగాణ పత్రిక జహీరాబాద్ మే 23 జహీరాబాద్ కు ముఖ్యమంత్రి పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసిన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ కార్పొరేషన్ చైర్మన్ తన్వీర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఏకలవ్య మోడల్ స్కూల్ లో ఇంటర్మీడియట్ ప్రవేశాల దరఖాస్తు గడువు ముగింపు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మే 23. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం, మహబూబాబాద్ డివిజన్ లోని, ( ఏకలవ్య గురుకుల మోడల్ రెసిడెన్సీయల్ స్కూల్ )కొత్తగూడ నందు, ఇంటర్మీడియట్ ప్రవేశాల దరఖాస్తు గడువు నేటితో ముగియనున్నదని కొత్తగూడ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపల్ అజయ్ సింగ్ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో బైపీసీ, ఎంపీసీ, సీఈసీ ల ప్రవేశాల కొరకు అర్హత గల విద్యార్థులు, మే 24 న నేటితో దరఖాస్తు ముగుస్తున్నందున, విద్యార్థులు గమనించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# సంపాదకీయం

## లక్ష్మణరేఖ దాటేస్తున్నారా..?

దేశానికి రాష్ట్రపతి ఎంత కీలకమో రాష్ట్రాలకు గవర్నర్ పదవి అంతే కీలకం. వీళ్లద్దరూ భారత రాజ్యాంగ బద్ధంగా ప్రభుత్వాలు నడుస్తున్నాయో లేదో చూడాలి తప్ప రాజకీయ పార్టీల్లా పాలిటిక్స్ చేస్తే పనిచేయదని క్లారిటీ ఇచ్చింది. గవర్నర్ల విచక్షణాధికారానికి కత్తెర వేసింది. రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను దుర్వినియోగం చేస్తున్న గవర్నర్ల వల్ల అత్యున్నతమైన ఆ ఉన్నత వ్యవస్థకు ఇలాంటి నిబంధనలు విధించాల్సి వచ్చింది. అయితే, ఇకపై ఇలాంటి పరిస్థితిలో మార్పు వస్తుందని అంతా ఆశిస్తున్నారు. గవర్నర్ల నియామకంలో మార్పులు వచ్చినా రాకపోయినా.. ఇప్పుడు, సుప్రీం తీర్పుతో.. గవర్నర్లు దారిలోకి వస్తారనడంలో సందేహం లేదు. ఇక, ఎలాగూ కేంద్రంలో ఉన్న అధికార పార్టీకి కూడా దాదాపు హెచ్చరికలు వెళ్లినట్లే భావించాలి గనుక.. సుప్రీం కోర్టుకు వ్యతిరేకంగా, రాజ్యాంగానికి విరుద్ధంగా నడుచుకునే సాహసం అయితే చేయరనే అభిప్రాయాలు ఉన్నాయి. ఇండియాలో పాలిటిక్స్ ఎంత పీక్స్‌లో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అయితే, పాలనలో మాత్రం స్వార్థపూరిత రాజకీయాలు ఉండకూడదనే ఉద్దేశంతోనే రాజ్‌భవన్‌కు కూడా రాజ్యాంగం అధికారాలు ఇచ్చింది భారత రాజ్యాంగం. ఒకవేళ, ప్రజా ప్రతినిధులు రాజకీయాలు చేస్తున్నా.. రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వాలకు సక్రమమైన సలహాలు ఇవ్వడానికి రాజ్‌భవన్‌లో ఉండే రాష్ట్రపతికి, గవర్నర్లకు విచక్షణాధికారాలు కూడా కట్టబెట్టింది. అయితే, ఇక్కడ కూడా పొలిటికల్ వ్యవహారాలకే పెద్దపీట వేస్తున్న పరిస్థితి. "నా ప్రభుత్వం ఫలానా పని చేసిందని గర్వగా చెబుతున్నాను" అనాల్సిన గవర్నర్లు ఆ ప్రభుత్వాలతోనే ఫైట్ చేస్తున్నారు. వివాదాస్పద బిల్లులైతే ఓకే గానీ.. పాలనా పరమైన కీలక బిల్లుల్ని కూడా పక్కనపెట్టేస్తోంది రాజ్‌భవన్. కొన్ని సందర్భాల్లో పాలనకు కూడా అడ్డొస్తున్నారు. అసెంబ్లీ ఆమోదించిన బిల్లుల్ని రాజ్‌భవన్‌లోనే తొక్కి పెట్టి, కక్ష్యపూరింతంగా వ్యవహరిస్తున్నారు. గవర్నర్‌లను రాజకీయంగా ఉపయోగించుకునే దుస్థితి ఇప్పటిది కాకపోయినప్పటికీ? ఇటీవల కాలంలో ఇది మరింత దిగజారింది. అందుకే, సుప్రీం కోర్టు ఫైనల్ రూల్ ఇచ్చేసింది. ఇకపై బిల్లులను ఇష్టం వచ్చినట్లు ఆపేస్తామంటే కదరదనీ.. గవర్నర్ల విచక్షణాధికారానికి సుప్రీం కోర్టు కత్తెర వేసింది. ప్రజాస్వామ్యాన్ని దాటి గవర్నర్లకైనా? రాష్ట్రపతికైనా సూపర్ అధికారాలు లేవంటూ కుండబద్దలు కొట్టింది. దశాబ్ధంగా దేశంలోని పలు రాష్ట్రాల గవర్నర్ల తీరుపై సుప్రీం కోర్టుకు ఫిర్యాదులు వెళ్తున్నాయి. అసెంబ్లీలో ఆమోదించి, రాజ్‌భవన్‌కు పంపుతున్న బిల్లులను సంవత్సరాల తరబడి ఆపేస్తున్నారంటూ ఆందోళనలు వచ్చాయి. దేశ రాజధాని ఢిల్లీ నుండి కేరళ, తమిళనాడు, తెలంగాణా, పశ్చిమ బెంగాల్, పంజాబ్, జార్ఖండ్ వరకు తమ గవర్నర్లపై ఆ రాష్ట్ర ప్రభుత్వాలు ఆరోపణలు గుప్పించాయి. కొందరైతే ఇంకాస్త ముందుకెళ్లి గవర్నర్‌ను తొలగించమని వినతులు కూడా పెట్టారు. ఆయా రాష్ట్రాలు..'తమ గవర్నర్లు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీల కొమ్ముకాస్తున్నారని' చెబితే? 'గవర్నర్ ఎందులోనైనా కలుగచేసుకుంటారు' అనే స్థాయిలో గవర్నర్లు మాట్లాడారు. అయితే, ఈ పరిస్థితి నాన్ బిజెపి ప్రభుత్వం ఉన్న దాదాపు అన్ని రాష్ట్రాల్లోనూ కనిపించింది. కొన్ని రాష్ట్రాల్లో అయితే ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం కంటే కేంద్రం నామినేట్ చేసిన గవర్నర్‌దే రూలింగ్ అనే లెవల్‌కు వెళ్లింది. దేశంలోని మాజీ న్యాయమూర్తులు కూడా ఈ ధోరణిని రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని పేర్కొన్నారు. వామపక్ష పార్టీలైతే? గవర్నర్ పదవిని "అసంబద్ధం"గా పేర్కొంటూ రద్దు చేయాలని కూడా డిమాండ్ చేశాయి. ఇక, ఈ యుద్ధానికి ఇప్పుడు ముగింపు వచ్చింది. ఇటీవల, తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి తీరుపై తమిళనాడు ప్రభుత్వం సుప్రీమ్ కోర్టుకు వెళ్లగా.. అత్యున్నత న్యాయస్థానం సంచలన తీర్పు ఇచ్చింది. ఏప్రిల్ 11న ఈ తీర్పు కాపీని బహిరంగపరిచింది కోర్టు. తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి వర్సెస్ తమిళనాడు ప్రభుత్వం కేసులో దేశ అత్యున్నత న్యాయస్థానం ఈ సంచలన తీర్పు ఇచ్చింది. రాష్ట్ర శాసనసభ పంపించిన బిల్లులను ఆమోదించకుండా పక్కన పెట్టే అధికారం గవర్నర్‌కు లేదని తేల్చి చెప్పింది. అలాంటి వీటో అధికారాలు గవర్నర్‌కు ఉండబోవని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహాదేవన్‌తో కూడిన ఇద్దరు సభ్యుల ధర్మాసనం ఈ మేరకు కీలక తీర్పును వెలువరించింది. తమిళనాడు అసెంబ్లీ తీర్మానించి రాజ్‌భవన్‌కు పంపించిన 10 బిల్లులకు సంబంధించి 2020 నుండీ గవర్నర్ ఆర్ఎన్ రవి ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా ఉండటం చట్టవిరుద్ధమని ప్రకటించింది. సాధారణంగా రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను గవర్నర్ తన అంగీకారాన్ని తెలియజేయాల్సి ఉంటుంది. రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఆ బిల్లులు ఉంటేనే గానీ వాటిని పునఃపరిశీలనకు పంపించే అవకాశం దాదాపుగా ఉండదు. అయితే, తమిళనాడు అసెంబ్లీ ఆమోదించిన అనేక బిల్లులను గవర్నర్ రవి ఆమోదించకుండా ఉద్దేశపూరకంగా అడ్డుకుంటున్నారనేది ప్రభుత్వం వాదన. దీన్ని తమిళనాడు ప్రభుత్వం సుప్రీం కోర్టులో సవాలు చేయగా? రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం, గవర్నర్ తన విధులను నిర్వర్తించడానికి స్పష్టంగా కాలపరిమితి లేదని, ఎలాంటి సమయ పరిమితులు లేనప్పటికీ, తనకు అందిన బిల్లులను ఆమోదించకపోవడం, దీనివల్ల రాష్ట్రంలో చట్టాల రూపకల్పన ప్రక్రియను ఆలస్యం చేయడానికి అంగీకరించినట్టయిందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. శాసనసభ ఆమోదించిన బిల్లులపై గవర్నర్ చర్యలు తీసుకోవడానికి గడువును నిర్దేశిస్తూ.. కోర్టు ఆదేశాలు జారీ చేయడం ఇదే ప్రథమం. 'బిల్లులపై ఎలాంటి చర్యలూ తీసుకోకుండా ఆలస్యం చేయడం ద్వారా రాష్ట్రంలో శాసన నిర్మాణ వ్యవస్థకు గవర్నర్ అవరోధం కలిగించవచ్చన్న అర్థం వచ్చేలా రాజ్యాంగంలోని 200వ అధికరణాన్ని చదువుకోకూడదు' అని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. ఆర్టికల్ 200ని ఆర్టికల్ 163తో పాటు చదవాలని కోర్టు వెల్లడించింది. దీని ప్రకారం.. క్యాబినెట్ సలహా మేరకు గవర్నర్ చర్య తీసుకోడానికి కట్టుబడి ఉండాలని" పేర్కొంది. నిజానికి, గవర్నర్ స్థాయిలో ఉన్నవారికి కోర్టుల నుండి మొట్టికాయలు పడటం.. రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన పదవిలో ఉన్న వ్యక్తిని రాజ్యాంగబద్ధంగా నడుచుకోమని పదేపదే చెప్పాల్సిరావడం ఆ పదవికి, మొత్తంగా రాజ్‌భవన్‌కే అవమానంగా మారుతున్న పరిస్థితి. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలకు, రాష్ట్రాల అధికారాలకు తాము అతీతులమన్న తరహాలో వ్యవహరిస్తున్న గవర్నర్లకు ఈ తీర్పు స్పష్టమైన హెచ్చరికే అనుకోవాలి. కాలపరిమితులను దాటితే గవర్నర్ల నిర్ణయాలు కూడా న్యాయసమీక్ష ముందు నిలవాల్సివస్తుందన్న సూచన చాలా మార్పులను తీసుకొస్తుందనడంలో సందేహం లేదు. ఇది, ఇకపై రాష్ట్ర ప్రభుత్వాలకు, గవర్నర్లకు మధ్య సఖ్యతను కుదురుస్తుందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

## ఊరు ఖాళీ చేయమంటున్నారు...
# లేకుంటే జెసిబితో కూల్చి వేస్తామంటున్నారు

### భయా బ్రాంతులకు గురవుతున్న ఈప్పల్ నౌగాం ప్రజలు






కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక):మేము నివాసం ఉన్నా ఊరు ఖాళీ చేయమంటున్నారు .లేదంటే జెసిబి తో కొందరు భూస్వాములు కూల్చివేస్తామని బెదిరిస్తున్నారు అని కొమరం భీం జిల్లాలోని ఈప్పల్ నవేగాం ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. కొమురం భీం జిల్లా ఆసిఫాబాద్ మండలం ఇప్పల్ నవేగావ్ గ్రామస్తులు జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ కమిటీ సహకారంతో శుక్రవారం నాడు అర్ ది ఓ లోకేశ్వరరావును కలిసి తమ సమస్యను వివరించారు. గత కొంతకాలంగా అసిఫాబాద్ మండల కేంద్రంలోని కొందరు మీరు ఉంటున్న గ్రామం మా పట్టాలో ఉందని, మా భూమి మాకు కావాలని గ్రామాన్ని ఖాళీ చేసి వదిలి వెళ్ళిపోవాలని, లేదా జెసిబి లతో ఇల్లను కూల్చివేస్తామని బెదిరిస్తున్నారని అసిఫాబాద్ ఆర్డీవో ముందు వాపోయారు. 200 సంవత్సరాల మా పూర్వీకుల కాలం నుంచి ఇక్కడే నివసిస్తున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ, న్యాయం చేయాలని ఆర్డీవో కి విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన ఆర్డిఓ లోకేశ్వరరావు గ్రామస్తులందరికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

## వలిగొండలో జూన్ 7,8న బొడ్రాయి పండుగ బోనాల వేడుక



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మే 23:మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో శుక్రవారం పురోహితులు నందిభట్ల లక్ష్మీనారాయణ శాస్త్రి మరియు గ్రామ పెద్దలు గ్రామస్తులు వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో శ్రీ శీతల పరమేశ్వరి అమ్మవారి పండగ జూన్ 7,8 న నిర్వహించాలని తీర్మానం చేశారు అనంతరం గ్రామ పురోహితులు మాట్లాడుతూ జూన్ 7 తారీకు శనివారం రోజున శ్రీ శీతల పరమేశ్వరి అమ్మవారికి గణపతి పూజ, పుణ్యవచనం, పంచామృతాలు అభిషేకము హెూమం నివేదన తర్వాత ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఆడపడుచులచే జలభిషేకం, నిర్వహిస్తారు మంత్రపుష్పం అదే రోజు బలిహరణ ఉంటుంది జూన్ 8 ఆదివారం రోజున అమ్మవారి అలంకరణ తర్వాత ఉదయం 10 గంటలకు నుండి వడి బియాలు పోసుకొని బోనాలు సమర్పించాలని అర్చకులు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామస్తులు కుల సంఘాల నాయకులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## యాదవ సమాజ శ్రేయస్సుకు పాటు పడాలి:హరీష్ రావు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 23 (తెలంగాణ పత్రిక):యాదవ సమాజ శ్రేయస్సుకు పాటుపడలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేట నియోజకవర్గ శ్రీ కృష్ణయాదవ ఫంక్షన్ హల్ నూతన పాలక వర్గం ఇటీవల ఎన్నిక కాగ శుక్రవారం మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావుని సిద్దిపేట క్యాంపు కార్యాలయం లో కలసారు. సిద్దిపేట శ్రీ కృష్ణ యాదవ ఫంక్షన్ హల్ ను రూ. 2కోట్లతో రాష్ట్రంలో ఆదర్శంగా నిర్మించుకున్నామని అన్నారు. అభివృద్ధి చేసుకున్నామని యాదవ సమాజం కు ఫంక్షన్ హల్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. నూతన కార్యవర్గం ఏర్పాటు పట్ల సంతోషం వ్యక్తం చేశారు. యాదవ సమాజం లో ఉండే పేద కుటుంబాలకు, ఉన్నత చదువు లు చదివే పేద విద్యార్థుల కు సహాయం అందించడం లో పాలక వర్గం ముందుండాలని సూచించారు. యాదవ సమాజ శ్రేయస్సు కు పాటుపడాలని, నూతన కార్యవర్గానికి నా



సంపూర్ణ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. నూతన అధ్యక్షులు బైరీ రాములు ను మరియు వారి కార్యవర్గాన్ని శాలవాతో సత్కరించారు.. ఈ కార్యక్రమం లో యాదవ సంఘం సీనియర్ నాయకులు శ్రీహరి యాదవ్, ఐలయ్య యాదవ్, గంధం రాజు తదితరులు ఉన్నారు.

## నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు అమ్మాలి

### మండల ఫెర్టిలైజర్స్ యజమానులకు ప్రత్యేక అవగాహన...

#### వీణవంక ట్రైని ఎస్సై సాయికృష్ణ..



వీణవంక ప్రతినిధి,మే 23( తెలంగాణ పత్రిక):వీణవంక పోలీస్ స్టేషన్ లో శుక్రవారం విత్తనాలు, ఎరువుల దుకాణాదారులతో ట్రైనీ ఎస్సై , వ్యవసాయ అధికారి తో ప్రత్యేక సమావేశమయ్యారు. జమ్మికుంట రూరల్ సర్కిల్ సీఐసూచనల మేరకు, వ్యవసాయ అధికారితో కలిసి విత్తనాలు, ఎరువులు,పురుగుమందులు విక్రయించే డీలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఫెర్టిలైజర్ షాప్ యజమానులకు సూచనలు తెలియజేస్తూ.. .నకిలీ విత్తనాలు అమ్మకానికి పాల్పడకూడదని,గుర్తు తెలియని వ్యక్తులకు పురుగుమందులు,కీటకనాశకాల అమ్మకాలు చేయవద్దని, పురుగుమందులు అమ్మేటప్పుడు రైతు ఆధార్, పాస్‌బుక్ జిరాక్స్, ఫోన్ నంబర్ తీసుకొని రిజిస్టర్‌లో నమోదు చేయాలని,లాట్ నంబర్, పీసీ నంబర్ సరిగా ఉండాలని,సరైన లైసెన్సు ఉన్నవారే అమ్మకాలు నిర్వహించాలని,ఈ నిబంధన లుఉల్లంఘించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని, వీణవంక ట్రైని ఎస్సై సాయికృష్ణ ఫెర్టిలైజర్ షాప్ యజమానుల ను హెచ్చరించారు.

# జిల్లాలో గంజాయి పై ఉక్కు పాదం

### మాదకద్రవ్యాలు ప్రజల ఆరోగ్యాన్నీ, భవిష్యత్తును నాశనం చేస్తాయి

#### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- మే 23 :- ఆదిలాబాద్ జిల్లాలో ఇప్పటిదాకా 50 గంజాయి కేసులు నమోదు కాగా అందులో దాదాపు 26 కిలోల గంజాయి, 230 గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. మాదకద్రవ్యాల కేసులలో జిల్లాలో ఇప్పటివరకు 90 మంది అరెస్ట్... మాదక ద్రవ్యాలను ఉక్కు పాదంతో అని చెయ్యాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా గంజాయి మరియు మాదకద్రవ్యాలను అరికట్టడం జరుగుతుంది. అందులో భాగంగానే శుక్రవారం రోజు భీంపూర్ మండలం తాంసి (కే) గ్రామం లో మంచి కంటి అశోక్, ఓంకార్ల వ్యవసాయ భూమిలో గంజాయి మొక్కలు సాగు చేస్తున్నారని వెళ్లగా 30 గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకొని వారిద్దరిపై భీంపురం పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపడం జరిగింది. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా గంజాయి ని అరికట్టడానికి జిల్లా పోలీసు సిబ్బంది షీ టీం సిబ్బంది ప్రత్యేకంగా గ్రామ గ్రామీణ పోలీసు మీకోసం కార్యక్రమాల నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తుంది. ప్రజలు మాదకద్రవ్యాల బారిన పడకుండా ప్రత్యేక చర్యలను తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ అందులో 107 మంది పై కేసులు కాగా ఇప్పటివరకు 90 మంది అరెస్టు అయ్యారని వారి వద్ద నుండి దాదాపు 26 కిలోల ఎండు గంజాయి, 230 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు . గంజాయిని అరికట్టేందుకు ప్రత్యేకంగా కళాశాలలో విద్యా ప్రాంగణాలలో విద్యార్థులు, పోలీసులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల తో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి పర్యవేక్షించడం



జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా గంజాయిని సేవించడం, పండించడం, వర్తకం చేయడం, వ్యాపారం చేయడం లాంటివి నిషేధంగా వాటిని నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతూ జిల్లాలో గంజాయిని రూపమాపడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో గంజాయిని సేవించిన వారిని పట్టుకునేందుకు ప్రత్యేకంగా గంజాయి కిట్లను ఉపయోగిస్తూ పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. గంజాయి పండించిన వారికి ప్రభుత్వ పథకాలు ఎలాంటివి అందకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటూ జిల్లా కలెక్టర్ కి నివేదిక సమర్పించినట్లు తెలిపారు. ఎలాంటి సమాచారాన్ని మెసేజ్ యువర్ ఎస్పీ కార్యక్రమంలో అందించబడిన వాట్సప్ ద్వారా 8712659973 నెంబర్ కి అందించవచ్చు, ఈ నెంబర్ జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో ఉంటుంది. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి తెలిపారు.

## ఓలోజు రామాచారి ఉమాలకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసిన గన్నోజు గోవిందమ్మ




(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 23): 59 వ డివిజన్ ఖమ్మం రూరల్ పోలోజు రామాచారి ఉమాలకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ ఐక్యత సంఘం కమిటీ సభ్యులు మరియు జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం మహిళా అధ్యక్షురాలు స్వయంగా వారి ఇంటికి వెళ్లి సాల్వతో సన్మానించి బొకేనో అందజేసి వారికి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 59వ డివిజన్ విశ్వబ్రాహ్మణ ఐక్యత సంఘం కమిటీ సభ్యులు మరియు జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం మహిళ అధ్యక్షురాలు గన్నోజు గోవిందమ్మ బీసీ జిల్లా అధ్యక్షులు బాణాల లక్ష్మణ్ తాడోజి వెంకటాచారి వట్టికూటి ఉమాదేవి సత్యవతి స్వాతి వాణి సతీషు కరాటే వేణు నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి పేరం మల్లయ్య మరికొందరు పాల్గొన్నారు.

## వలిగొండ మండలం నూతన ఎమ్మార్వో గా దశరథ బాధ్యతలు స్వీకరణ



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మే 23: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం తాసిల్దారి నూతనంగా వలిగొండ మండలానికి చండూరు మండలం నుండి వచ్చి పదవి బాధ్యతలు స్వీకరించిన తాసిల్దారు దశరథను వలిగొండ మండలం తెలంగాణ పత్రిక ప్రెస్ రిపోర్టర్ జి బాలరాజు సాధారణంగా శాలువాతో సన్మానం చేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపినారు.

## ఈనెల 26 నుంచి సర్వేయర్లకు శిక్షణ తరగతులు:జిల్లా కలెక్టర్



కొత్తగూడెం ఆర్ సి మే 23 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం భూభారతిలో భూమి సర్వే చేయడం కోసం లైసెన్సు సర్వేయర్లుగా ఎంపికైన వారికి ఈనెల 26 నుంచి జూలై 26 వరకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్. తెలిపారు. కొత్తగూడెం మైనింగ్ కళాశాలలో శిక్షణ కోసం జరుగుతున్న ఏర్పాట్లను గురువారం పరిశీలించారు. కళాశాలలో తరగతి గదులు, డ్రాయింగ్ రూమ్‌లను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

రాయికల్ మే23 (తెలంగాణ ప్రతిక):జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతల అవగాహన కార్యక్రమం మే 5 నుండి జూన్ 13 వరకు జరగనుండగా అందులో భాగంగా శుక్రవారం రోజు రామాజీపేట గ్రామపంచాయతీ ఆవరణలో ఏఈఓ పద్మావతి ఆధ్వర్యంలో పొలాస శాస్త్రవేత్త లతో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా వారు రైతులకు పలు సూచనలు చేస్తూ తక్కువ మోతాదులో యూరియా వాడడం అదేవిధంగా విచ్చలవిడిగా క్రిమిసంహారక మందులు వాడడం వల్ల కలిగే నేలలో సారవంతం తగ్గుతుందని అందుకే రైతులు సేంద్రియ వ్యవసాయం జీవన ఎరువుల వినియోగము తో నేలను సంరక్షించవచ్చని , భూసార పరీక్షలు చేయించుకుని దానికి సరిపడా మోతాదులో ఎరువులు వాడడం వల్ల భూమి క్షారత్వం కోల్పోకుండా ఉండి అధిక దిగుబడులు వస్తాయని, పంట మార్పిడి చేయడం వల్ల చీడపీడల నివారణ నుండి పంటలను కాపాడుకోవచ్చని మరియు నీటి వినియోగం గూర్చి కూడా రైతులకు వివరించారు. మరియు రైతులు వారి యొక్క సందేహాలకు సమాధానాలు ఇస్తూ అన్నదాతలకు శాస్త్రవేత్తలు డాక్టర్ సైదా నాయక్ అసోసియేట్ డీన్, డాక్టర్ శేషు అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు డాక్టర్ సతీష్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పొలాస అగ్రికల్చర్ కాలేజ్ జగిత్యాల వారి అవగాహన కల్పించారు . ఏ ఈ ఓ పద్మావతి మాట్లాడుతూ గ్రామంలో రైతులకు పంటలపై అవగాహన పెంచుకొని ఏదైనా సమస్య ఉన్నచో , ఏ సమయంలో ఏ పంటలు వేసుకోవాలనే రైతులు వాటి వివరాల కోసం నన్ను ప్రదించినచో వారికి ఎల్లప్పుడూ సలహాలు ఇస్తూ సంబంధిత అధికారుల వివరాలు రైతులకు ఇవ్వగలనని తెలిపారు .



# మృతుని కుటుంబానికి బియ్యం వితరణ...



కోనరావుపేట మే 23 (తెలంగాణ పత్రిక): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో మెరుగు రాములు ఇటీవలె అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని లంబడిలా ఐక్యవేదిక రాష్ట్ర ఇంచార్జ్ బానోతు నరేష్ నాయక్ పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా నరేష్ నాయక్ మాట్లాడుతూ రాములు గత 30 సంవత్సరాలుగా అటవీ శాఖలో వాచర్ గా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడని, ఇటీవల అనారోగ్యానికి గురై మరణించడంతో ఆ కుటుంబం పెద్దదిక్కును కోల్పోయి ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తుందని అన్నారు. కాగా మృతునికి భార్య ఇద్దరు కూతుర్లు ఉండగా అందులో చిన్న కూతురు వికలాంగురాలు అని అట్టి నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని ఆయన కోరారు. ఇక్కడ కుమ్మరి దిలీప్ కుమార్, రమేష్ నాయక్, రాజు నాయక్, గోపాల్ నాయక్, కరుణాకర్, నారాయణ, సత్తయ్య, భూమరాజు తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్



సత్తుపల్లి మే 23 (తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ నిర్మాణంలో భాగంగా. .నియోజకవ ర్గంలోని సత్తుపల్లి మండలం బేతుపల్లి గ్రామంలో 37 మంది పేద కుటుంబ లబ్ధిదారులకు గురువారం ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పంపిణీ చేశారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి"



ఎల్లారెడ్డి, మే23(తెలంగాణ పత్రిక):ప్రతిఒక్కరూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఏఎస్సై గంగసాగర్ సూచించారు. శుక్రవారం సదాశివనగర్ మండలం ఆదర్శ పాఠశాలలో ఎంఈఓ యోసేఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం సైబర్ నేరాలు పెరిగాయని, ఆన్‌లైన్ మోసాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. బ్యాంకు అధికారులుగా మాట్లాడేవారిని, రుణాలు ఇస్తామని చెప్పే వారిని నమ్మొద్దన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించే వ్యక్తుల సమాచారాన్ని డయల్ 100కు లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, కళాజాత బృందం సభ్యులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేద్దాం

కామారెడ్డి , మే 23 , (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ప్రపంచ పర్యవరణ దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం కామారెడ్డి జిల్లా దగ్గి శివారులో గల మంచిప్ప ఆటవి ప్రాంతంలో నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమములో ముఖ్య అధిదిగా చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శరవణన్ పాల్గొన్నారు. ఆటవి ప్రాంతంలో గల ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరివేయడం జరిగింది . ఈ సందర్భంగా మాట్లాడుతు యునైటెడ్ స్టేట్స్ మరియూ పర్యావరణ మంత్రిత్వ శాఖ ఇచ్చిన పిలుపు మేరకు "అంతం చేద్దాం ప్లాస్టిక్ కాలుష్యం ప్రపంచవ్యాప్తంగా " అనే నినాదంతో ముందుకు వెళ్లాలని సూచించారు. 5 మైక్రాన్ కన్న ఎక్కువ మందం గల ప్లాస్టిక్ ను వాడకూడదు అని శుచించారు, అవి భూమిలో కలిసిపోవడానికి వందల సంవత్సరాలు పడుతున్నదని తేలిపారు, మొక్కలు నాటి పర్యవరణాన్ని పచ్చదనంగా శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపినారు . ఈట్టి కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి నికిత బోగా , ఆటవి డివిజనల్ అధికారి పి వి . రామకృష్ణ, అటవీ రేంజ్ అధికారి వి.రమేష్, సెక్షన్ అధికారులు ముభాషీర్, సలీం, శ్రీదర్, ఆటవి సిబ్బందీ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ సర్పంచులు

తెలంగాణ పత్రిక మే 23రాయికోడ్ మండల కేంద్రంలో శ్రీ వీరభద్రేశ్వర ఆలయంలో పిప్పడు%శీ%పల్లి గ్రామానికి చెందిన హరికృష్ణ వివాహ వేడుకల్లో పాల్గొన్న వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ప్రవీణ్ కుమార్ హనుమంతు నాగార్జున నరేష్ కృష్ణ ప్రవీణ్ విట్టల్ రెడ్డి కిష్టారెడ్డి మాజీ ఎంపిటిసిలు కుటుంబ సభ్యులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ఉపాధ్యాయులు కాలానికి అనుగుణంగా ఇంగ్లీష్ మాధ్యమం పై అవగాహన కలిగి ఉండాలి

### జిల్లా విద్యాధికారి -బొల్లారం బిక్షపతి



తెలంగాణ పత్రిక, మిర్యాలగూడ మే 23: మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక బోధనా పద్ధతులు అమలుపరచుటకు ఉపాధ్యాయ శిక్షణలు ఉపయోగపడతాయని జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి తెలిపారు. మిర్యాలగూడ దామరచర్ల అడవిదేవులపల్లి మండలాల ఉపాధ్యాయ శిక్షణ కేంద్రాలను సందర్శించి మాట్లాడుతూ విద్యాశాఖ ఆదేశానుసారం పాఠశాల పునః ప్రారంభానికి ముందే ప్రతి ఉపాధ్యాయుడు ఐదు రోజులు శిక్షణ పొంది ఉండాలని పేర్కొన్నారు. శిక్షణ అంశాలను ఉపాధ్యాయుల నుండి అడిగి తెలుసుకునిసమాధానాలు రాబట్టారు. శిక్షణలో ఉపాధ్యాయులకు అందుతున్న వసతులు భోజనం సౌకర్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రాథమిక స్థాయిలోనే గుణాత్మక విద్యను అమలుపరిచి తల్లిదండ్రుల కోరిక మేరకు ఆంగ్ల మాధ్యమమునకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మాతృభాష తెలుగులో విద్యార్థులందరూ ధారణంగా చదవడం రాయడం వంటి నైపుణ్యాలు మెరుగు పరచాలని ప్రాథమి స్థాయి పూర్తి అయ్యేనాటికి గణితంలో చతుర్విధ ప్రక్రియలు ప్రతి విద్యార్థి కి రావాలని పేర్కొన్నారు. జూన్ 6 నుండి ఉపాధ్యాయులందరూ బడిబాటలో పాల్గొని ఆవాస ప్రాంతంలో ఉన్న బడిఈడు విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి నాణ్యమైన విద్యపై భరోసా కల్పించి నమోదు చేయించాలని ఆదేశించారు. వారి వెంట మండల విద్యాధికారులు లావూరి బాలు, ఎం బాలాజీ నాయక్, ఆర్ వరలక్ష్మి లు పాల్గొన్నారు.

# శ్రీ బసవేశ్వర మహారాజ్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి






జహీరాబాద్ ప్రతినిధి మే 23 ( తెలంగాణ పత్రిక) విశ్వగురు బసవేశ్వర మహారాజ్ విగ్రహావిష్కరణ ఒక స్ఫూర్తిని నింపుతోంది బసవన్న స్ఫూర్తితో జనగణనలో కులగణన చేపట్టాలని రాహుల్ గాంధీ జోడో యాత్రలో స్పష్టం చేశారు బసవేశ్వరుడు ఆనాడే సామాజిక న్యాయాన్ని అందించేందుకు కృషి చేశారు బసవన్న స్ఫూర్తితో అందరికీ సామాజిక న్యాయం అందించాలని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోంది ఆయన స్ఫూర్తితో ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నాం ఝరాసంగం మండలంలోని మాచునూరులో రూ.26 కోట్లతో నిర్మించిన కేంద్రీయ విద్యాలయ భవనాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పాల్గొన్న మంత్రులు కొండా సురేఖ దామోదర రాజనర్సింహ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఎంపీ సురేష్ షెట్కర్ జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఎమ్మెల్యేలు కార్పొరేషన్ చైర్మన్లు ఉన్నతాధికారులు

# ఇండియన్ ఆయిల్ అవుట్ లెట్ ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





జహీరాబాద్ ప్రతినిధి మే 23(తెలంగాణ పత్రిక)పస్తాపూర్ సభాస్థలి వద్ద జహీరాబాద్ నియోజకవర్గంలో రూ100 కోట్లతో నిర్మించిన 9 కిలో మీటర్ల గ్రీన్ కారిడార్ నిమ్జ్ రోడ్డు, రూ.100 కోట్లతో జహీరాబాద్ పట్టణంలో నిర్మించిన రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జిని ప్రారంభించిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి చిరాగ్‌పల్లి-ఇప్పపల్లి గ్రామాల మధ్య రూ.20 కోట్లతో రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ చేసిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పస్తాపూర్ సభాస్థలి వద్ద ఏర్పాటు చేసిన వివిధ శాఖల స్టాల్ లను సందర్శించిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి రూ 2 కోట్ల తో 3 షిఫ్ట్ ల వారిగ మహిళా సహకార సంఘాలచే నిర్వహించబోయే ఇండియన్ ఆయిల్ ఔట్ లెట్ ను ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి

# ఎరువుల విక్రయాలు ఈపాస్ మెషిన్ల ద్వారానే చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ జిల్లా మే 23 తెలంగాణ పత్రిక :ఎరువుల విక్రయాలను ఈపాస్ మెషిన్ల ద్వారానే చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. శుక్రవారం వరంగల్ శివనగర్ లోని సాయి కన్వెన్షన్ లో వరంగల్ జిల్లాలోని రిటైల్ ఎరువుల వ్యాపారులకు కొత్త ఎల్ 1 ఈపాస్ మెషిన్ల కంపెనీ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొని డీలర్లకు ఈపాస్ మెషిన్ ను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డీలర్లు అందరూ తప్పనిసరిగా ఎరువుల విక్రయాలను ఈపాస్ మెషిన్ ద్వారా మాత్రమే చేపట్టాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న ఈపాస్ మిషన్ల స్థానంలో కొత్త ఎల్ 1 ఈపాస్ మెషిన్లను పంపిణీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఎరువుల శాఖ వారు రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ ఆదేశాల మేరకు శుక్రవారం రోజు 171 ఈపాస్ మెషిన్లను కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ వారు డీలర్లకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది తెలిపారు. రైతులకు ఎరువుల పంపిణీ పారదర్శకంగా సాగేందుకు, ప్రభుత్వ నిబంధనల మేరకు ఆధునిక సాంకేతికత వినియోగం లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ-పాస్ మెషిన్లతో ఎరువుల పంపిణీ మరింత సమర్థవంతంగా సాగుతుందని. రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో, సరైన రేట్లకు అందుబాటులోకి వస్తాయని అన్నారు. డీలర్లు నిబంధనల ప్రకారం మెషిన్లను ఉపయోగించి సరఫరా జరపాలని తెలిపారు. ఈ-పాస్ మెషిన్లతో ఎరువుల పంపిణీ మరింత సమర్థవంతంగా సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, వ్యవసాయ సహాయ సంచాలకులు కే దామోదర్ రెడ్డి , జి నర్సింగం, వ్యవసాయ అధికారి రవీందర్ , టెక్నికల్ ఏవో కృష్ణారెడ్డి , కోరమండల్ ఇంటర్నేషనల్ కంపెనీ జోనల్ మేనేజర్ సుజన్ కుమార్ , సుమన్ రెడ్డి , కోరమండల్ కంపెనీ సిబ్బంది వరంగల్ జిల్లాలోని ఎరువుల రిటైల్ డీలర్లు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణులకు గుర్తింపు కార్డుల పంపిణీ



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 23):గుర్తింపు కార్డు వ్యక్తి యొక్క వ్యక్తిత్వాన్ని,గుర్తింపు ను నిలబెడుతుందని నాయి బ్రాహ్మణ సంఘం నగర అధ్యక్షుడు యలమందల జగదీష్ అన్నారు. ఖమ్మం నగరంలోని బుర్హాన్ పురం నాయి బ్రాహ్మణ కాలనీలో గల సంఘ కార్యాలయంలో సంఘ సభ్యుల సమక్షంలో హాజరైన ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డును అందజేశారు. నగరంలో వివిధ హెయిర్ సెలూన్ లలో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణులకు గుర్తింపు కార్డులను అందించటం వల్ల సంఘ సభ్యుడియొక్క వ్యక్తిత్వాన్ని మరియు గౌరవాన్ని పెంపొందింపజేస్తుందని అన్నారు. సమాజంలో తనకంటూ ఓ గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఇప్పటివరకు ఎక్కడా లేని విధంగా సంఘ సభ్యులకు గుర్తింపు కార్డులను ఇవ్వడంతో భవిష్యత్ లో నాయీ బ్రాహ్మణులకు అందాల్సిన సంక్షేమ ఫలాలు అందించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. సంఘ సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని, మన ఉపాధి కోల్పోయేలా చేసి, నాయీబ్రాహ్మణుల జీవితాల్లో చీకట్లు నింపుతున్న కార్పొరేట్ హెయిర్ సెలూన్ లకు అడ్డుకట్ట వేసేంత వరకు వివిధ రాజకీయ, సామాజిక సంఘాల మద్దతు కూడగట్టుకొని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## యూటీ పనులను పరిశీలించిన మంత్రి పొంగులేటి





(తెలంగాణ పత్రిక మండల్ రిపోర్టర్ ఖమ్మం జిల్లా మే 23): కూసుమంచి : పాలేరు సాగర్ కాలువ వద్ద జరుగుతున్న యూటీ పనులను తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం పరిశీలించారు. మంత్రి గత సెప్టెంబర్ 1న వచ్చిన అకాల వరదలకు పాలేరు లో సాగర్ కాలువకు గండ్లు పడటంతో యూటీ పూర్తిగా కూలిపోయింది. కాగా మంత్రి పొంగులేటి ఆదేశాల మేరకు అధికారులు పనులు వేగవంతం చేశారు. ఈ సందర్భంగా ఆకస్మాత్తుగా పనుల పరిశీలనకు వచ్చారు. ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి పనులు జరుగుతున్న తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. పూర్తి వర్షాకాలం వచ్చేసరికి మొత్తం పనులు పూర్తి చేయాలని వచ్చే 15 నుండి 20 రోజుల్లో 24 గంటలు రెండు షిఫ్టు పని జరిగేలా చూడాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. అనంతరం పాలేరులో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు.

## విద్యుత్ షాక్ తో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి బిల్డర్ నుంచి నష్టపరిహారం ఇప్పించిన ఆనంద్ కృష్ణారెడ్డి



పటాన్చెరు మే 23 తెలంగాణా పత్రిక: బొల్లారం మున్సిపల్ పరిధిలోని లక్ష్మి నగర్ కాలనీలో నివాసం ఉంటున్న నక్క శ్రీను బాబు విద్యుత్ షాక్ తో మరణించాడు. చందా నగర్ లో నిర్మాణంలో ఉన్న ఓ ఇంటిలో కరెంట్ పని చేస్తుండగా షాక్ తగిలి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. దీంతో విషయం గురించి మృతుని బంధువులు బొల్లారం మున్సిపల్ బిజెపి ప్రెసిడెంట్ కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి కి సమాచారం అందించారు. చందా నగర్ లో ఇంటి యజమానిని పిలిపించి మృతుడు శ్రీను బాబు భార్య కుమారి కి రూ 13,00,000/- ఇప్పించడం జరిగింది. మృతునికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుని కుటుంబం తరపున మాట్లాడి నష్టపరిహారం ఇప్పించిన ఆనంద్ కృష్ణారెడ్డి కి అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## దేవాలయ అభివృద్ధి విరాళాల దాతలకు ఘన సన్మానం



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మే, 23 (తెలంగాణ పత్రిక): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మొట్లపల్లి గ్రామంలో గల హనుమాన్ దేవాలయ అభివృద్ధికి విరాళాలు ఇచ్చిన దాతలను గురువారం రోజున శాలువాలతో సత్కరించి..మెమొంటోలను అందజేశారు. హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ దేవాలయ చైర్మన్ గూడూరి రఘుపతి రెడ్డి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు ఆ ఆంజనేయుని కృపా కటక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, పిల్లాపాపలతో, పాడి పంటలతో కలకాలం వర్ధిల్లాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో మోట్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ నరహరి పద్మ-వెంకటరెడ్డి, భజన మండలి కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గాయపడిన గీత కార్మికుడిని పరామర్శించిన గౌడ సంఘాల నాయకులు

నల్లబెల్లి మే 23 (తెలంగాణపత్రిక) నల్లబెల్లి మండలం లెంకపల్లి గ్రామానికి చెందిన గడ్డమీది మొగిలి గౌడ్ తాటి చెట్టు పై నుంచి పడి తీవ్ర గాయాలపాలు కావడం జరిగింది. హన్మకొండ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న మొగిలి గౌడ్ ను శుక్రవారం గౌడ సంఘాల నాయకులు బోనగాని యాదగిరి గౌడ్, అనంతుల రమేష్ గౌడ్, జనగాం శ్రీనివాస్ గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, పులి మోహన్ గౌడ్, చిర్ర రమేష్ గౌడ్, దూలం రాజు గౌడ్, నాగపూరి రమేష్ గౌడ్, కోల రాజు గౌడ్ తదితరులు పరామర్శించడం జరిగింది. ప్రభుత్వం నుండి రావాల్సిన ఎక్స్ గ్రేషియా కోసం మొగిలి గౌడ్ కు సంబందించిన దరఖాస్తును ఆబకారి శాఖకు పంపించడం జరుగుతుందన్నారు. నిరుపేద గీత కార్మికుడైన మొగిలి గౌడ్ కు ప్రభుత్వం వెంటనే హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం 25 వేల రూపాయలు మంజూరు చేయాలని గౌడ సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# జహీరాబాద్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం

## సియం రేవంత్ రెడ్డి



జహీరాబాద్ ప్రతినిధి మే 23(తెలంగాణ పత్రిక) పస్తాపూర్ సభాస్థలి– సీఎం శ్రీ రేవంత్ రెడ్డి కామెంట్స్ బసవేశ్వరుడు సమాజంలో అణచివేతకు గురైన వారికి న్యాయం జరగాలని అందుకు వేదికగా అనుభవ మంటపాలు నిర్మించారు మెదక్ పేరు తలచుకుంటే ఇందిరాగాంధీ గారు గుర్తుకు వస్తారు ఇందిరమ్మ కు అండగా ఉన్న ప్రజలు మెదక్ జిల్లా ప్రజలు. మెదక్ జిల్లా అభివృద్ధి కి మా ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుంది జహీరాబాద్ నిమ్జ్ భూ సేకరణ వేగవంతం చేశాం. భూ పరిహారం పెంచి రైతులకు అందించాం హుందాయి కార్ల ఉత్పత్తి సంస్థ కు 450 ఎకరాలను కేటాయించాం నిమ్జ్ భూ సేకరణ లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఇండ్లు అందించేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశిస్తున్న 5,612 నిర్వాసిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం జహీరాబాద్ అభివృద్ధి కి స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారుల తో కలిసి కార్యాచరణ సిద్ధం చేస్తే నిధులు మంజూరు చేస్తాం నారాయణఖేడ్ అభివృద్ధి కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించి నిధులు మంజూరు చేస్తా ప్రమాదాల నివారణకు జిల్లాలో ఉన్న జాతీయ రహదారులకు అవసరమైన చోట కేంద్రం సహాయంతో అండర్ పాస్ లు నిర్మిస్తాం సింగూర్ ప్రాజెక్టు ను ఎకో టూరిజం ప్రదేశంగా అభివృద్ధి చేస్తాం రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుంది. రైతు మాఫీ , రైతు భరోసా పథకాలు అమలు చేస్తున్నాం సన్న వడ్లు పండించే రైతులకు బోనస్ ఇస్తున్నాం అమ్మ గారి ఇంటికీ వెళ్లాలన్న అమ్మోరు దర్శనం చేసుకోవాలన్న నయా పైసా ఖర్చు లేకుండా మహిళలకుఆర్ టీ సి లో ఉచిత ప్రయాణం కల్పించాము ఇప్పటి వరకూ 5,500 కోట్లు ఆడ బిడ్డల బస్సు ప్రయాణం కు నిధులు కేటాయించాం 5 ఏండ్ల లో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తాం పెద్ద ఎత్తున ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేశాం 15 నెలల్లో 3 లక్షల కోట్ల పెట్టుబడుల్ని తెచ్చే ప్రయత్నం చేస్తున్నాం చెరుకు రైతులు సహకారం సంఘం గా ఏర్పడి ముందుకు వస్తే నిమ్జ్ లో స్థలం కేటాయించి చెరుకు కర్మాగారం ఏర్పాటుకు సహకారం అందిస్తాం

# పద్మావతి అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో,విశేష కుంకుమార్చన

### - అంగరంగ వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణ మహోత్సవం





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 23 (తెలంగాణ పత్రిక)అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో స్వామివారికి ఏకాదశి సందర్భంగా నవ కలశ పంచామృతాభిషేకాన్ని అర్చక స్వాములు నిర్వహించారు.సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోష్పప్ద దర్శనాన్ని చేయించడం జరిగింది.5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు.ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.శుక్రవారం స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు.ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో,పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.సాయంత్రం 6:30 కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలా పనలతో శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి మహా మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయన మనోహరంగా శ్రీవారిని దర్శించి ఆనంద పరవశులైనారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకలైశ్వర్య ప్రదాయిని అయిన శ్రీ పద్మావతి అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో,విశేష కుంకుమార్చన సేవ చేయడం జరిగింది.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.

# రైతులకు జిలుగు విత్తనాలను సరఫరా చేయండి

## ఎస్ ఎస్ నగర్ మాజీ జడ్పిటిసి పడగల రాజేశ్వరరావు



కామారెడ్డి ,మే 23,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) రాష్ట్రంలో సకాలంలో వర్షాలు పడుతున్నందున వెంటనే సహకార సంఘాల ద్వారా రైతులకు అవసరమైన జిలుగు పెద్ద జన్ను విత్తనాలను సరఫరా చేయాలని కామారెడ్డి జిల్లా ఉమ్మడి సదాశివ నగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శుక్రవారం ఆయన టిఆర్ఎస్ నాయకులతో కలిసి ఓ ప్రకటన విడుదల చేశారు ఇప్పటికే నిజామాబాద్ జిల్లాలో సహకార సంఘాల ద్వారా జిలుగు పెద్ద జన్ను విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచారని అన్నారు కానీ ఆదే కామారెడ్డి జిల్లాలో ఇప్పటివరకు ఏ సహకార సంఘానికి కూడా జిలుగు పెద్ద విత్తనాలు సరఫరా చేయలేదని ఆయన పేర్కొన్నారు రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం జిలుగు పెద్ద జనం విత్తనాల రేటు పెంచి రైతుల నడ్డి విరుస్తుందన్నారు గతంలో జిలుగు బస్తాకు 1116 రూపాయలు ఉండగా ఇప్పుడు ఇరవై ఒక్క 21 37 రూపాయలు అలాగే పెద్ద జన్ను బస్తాకు గతంలో 14 48 ఉండగా ఇప్పుడు 25 10 పెంచారని ఆయన విమర్శించారు పెంచిన రేట్లు వెంటనే దించాలని డిమాండ్ చేశారు కామారెడ్డి జిల్లా రైతాంగానికి ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు ఇప్పటికైనా రైతులకు అవసరమైన జిలుగు పెజ్జనుము విత్తనాలను సరఫరా చేయాలన్నారు అలాగే సన్నవడ్లను కొనుగోలు చేసిన ప్రభుత్వం వెంటనే రైతులకు బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకవైపు సేంద్రీయ వ్యవసాయం చేయాలని భారీ ప్రకటనలు ఇచ్చినప్పటికిని కామారెడ్డి జిల్లాలో పరిస్థితుకు అవసరమైన జిలుగు పెద్దజను విత్తనాలను సరఫరా చేయకపోవడం పట్ల రైతులపై ఈ ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో అర్థమైతుందన్నారు ఇప్పటికైనా ఈ విత్తనాలు సరఫరా చేయాలని లేని పక్షంలో రైతుల పక్షాన ఆందోళన చేయవలసి వస్తుందని హెచ్చరించారు ఈ సమావేశంలో జిల్లా బీసీ నాయకుడు కలాలి సాయ గౌడ్ మాజీ యూత్ అధ్యక్షుడు శివకుమార్ టిఆర్ఎస్ నాయకులు సోనరావు శ్రీధర్ రావు తదితరులు పాల్గొన్నారు

# ఇంటిగ్రేటెడ్ స్కూల్ రహదారి పనులు ప్రారంభం



కల్హూరు మే 23 (తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రతిష్టాత్మకంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్లను కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా అన్నివిధానిక హంగులతో ఒకే చోట 2500 విద్యార్థులు విద్యనభ్యసించే విధంగా అవకాశం కల్పిస్తున్నారు. ఈ క్రమంలో మండల పరిధిలోని చెన్నూరు గ్రామపంచాయతీ నందు 25 ఎకరాల ఆవరణంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయడం జరిగింది.సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజదేవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం చెన్నూరు గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కి వెళ్లే రహదారి పనులను ప్రారంభించారు. ముందస్తుగా పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం రోడ్డు వెంబడి ఉన్న జంగిల్ క్లియర్ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి, కె.వి.ఆర్, పసుమర్తి మోహన్ రావు, మాదాల వెంకటేశ్వరరావు, మాదాల గోపాలరావు, మండవ శ్రీనివాసరావు, కొడిసెల బాబూరావు, శిరసాని జమలయ్య, కాకర్ల రామకృష్ణ, తోటేటి సురేష్, చల్లా లక్ష్మీనారాయణ, శ్రీరామకృష్ణ ,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# 25న జరిగే గ్రామ పాలన అధికారుల ఎంపిక పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి

## కామారెడ్డి జిల్లా కలెక్టర్




కామారెడ్డి, మే 23 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఈ నెల 25 న జరుగనున్న గ్రామ పాలన ఎంపిక పరీక్ష ను పకడ్బందీగా నిర్వహించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామ పాలన అధికారుల ఎంపిక పరీక్ష నిర్వహణకు ఇన్విజిలేటర్లు లకు, పలువురు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 25 న ఆదివారం రోజున కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో (అటానమస్) నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్ష ఉదయం గం.10.30 నుండి మధ్యాహ్నం గం.1.30 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షకు జిల్లాలో 402 మంది పరీక్ష రాస్తున్నట్లు, గతంలో వి.ఆర్.ఒ , వి.ఆర్. ఏ. లుగా పనిచేసిన వారు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో పాటు ఫోటోతో కలిగిన గుర్తింపు కార్డ్ వెంట తీసుకురావాలని తెలిపారు. ఈ పరీక్ష నిర్వహణకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలో శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. పరీక్ష జరుగు సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా చూడాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలో ఏఎన్ఎం లను అవసరమైన మందులతో సహా డ్యూటీ వేయాలని తెలిపారు. పరీక్ష హాలులోకి వెళ్ళే సమయంలో అభ్యర్థులను నిశిత పరిశీలన చేయడం జరుగుతుందని, అభ్యర్థులు ఎలక్ట్రానిక్ పరికరాలు, గాడ్జెస్ అనుమతించబోమని తెలిపారు. ఉదయం గం. 9.30 లకు అభ్యర్థులను పరీక్ష హాలులోకి అనుమతించడం జరుగుతుందని, 10 గంటలకు మెయిన్ గేటు మూసి వేయడం జరుగుతుందని తెలిపారు. 10.25 లకు ప్రశ్న పత్రాలు అభ్యర్థులకు పంపిణీ చేయడం, గం. 10.30 లకు పరీక్ష ప్రారంభం అవుతుందని తెలిపారు. మధ్యాహ్నం గం.1.25 లకు హెచ్చరిక గంట మోగించబడుతుందని, చివరగా గం.1.30 లకు పరీక్ష నిర్వహణ పూర్తయి జవాబు పత్రాలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు సమయ పాలన పాటించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ వి. విక్టర్ మాట్లాడుతూ, అభ్యర్థులు సమయానుకూలంగా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, మాస్ కాపీయింగ్ కు పాల్పడకూడదని తెలిపారు. ఇన్విజిలేటర్లు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు ఈ సమావేశంలో అదన ఏఎస్పీ చైతన్య రెడ్డి ఆర్డిఓ వీణ చీఫ్ సూపరింటెంట్ విశ్వప్రసాద్ పరిశీలకులు శంకర్ జిల్లా విద్య శాఖ అధికారి రాజు తదితరులు పాల్గొన్నారు

# వరుస ప్రమాదాలతో.. ఎట్టకేలకు స్పందించిన అధికారులు... ప్రారంభమైన రెండువైపుల రోడ్డు మార్గాలు...





వీణవంక ప్రతినిధి,మే23( తెలంగాణ పత్రిక):వీణవంక – జమ్మికుంట పట్టణాలను కలిపే, నాలుగు వరుసల రహదారి మార్గంలో, ఒకవైపు పూర్తిగా రైతులు వరి ధాన్యాలను, మొక్కజొన్న ఆరబోసి రోడ్డును బ్లాక్ చేయడంతో ఇటీవల కాలంలో రెండు వరుస ప్రమాదాలు జరిగాయి. ఒక ప్రమాదంలో వృద్ధుడు తీవ్రంగా గాయపడి చికిత్సగా, మరో ప్రమాదంలో భార్య, భర్తలు కొడుకు తీవ్రంగా గాయపడ్డారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా, సబ్‌స్టేషన్ సమీపంలో రోడ్డుకు అడ్డంగా, తాటి మొద్దు వేయడంతో, అది గమనించని వాహనదారుడు బైక్ తో, ఆ తాటిమొద్దును గుద్దడంతో రాత్రి 8:30 కు దీకొట్టగా తీవ్ర గాయాల పాలై, చికిత్స పొందుతున్నారు. ఇది గమనించిన వీణవంక పోలీసుల జోక్యంతో నర్సింగాపూర్, వల్భాపూర్ గ్రామాల మధ్య రోడ్ల పైన పోసిన ధాన్యాలను, మొక్కజొన్న కంకులను, బండ్లను శుక్రవారం తొలగించి, రెండొవైపు మార్గాన్ని ప్రారంభించినందుకు వాహనదారులు, ప్రయాణికుల ప్రశంసలు పొందుతున్నారు. వీణవంక ట్రైన్ ఎస్సై సాయి కృష్ణ మాట్లాడుతూ..రోడ్డు పై ఇరు వైపుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేయడం జరిగిందని,ఎక్కడైనా రోడ్లపై అడ్డంకులు ఉన్నచో గ్రామం లోని అధికారులకు గానీ, పోలీస్ వారికి గానీ తెలియజేయగలరని, రోడ్లపై వెళ్ళేటపుడు జాగ్రత్తగా వెళ్లాలని కోరారు.

# అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ-రోడ్డున పడ్డ కుటుంబాలు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 23 (తెలంగాణ పత్రిక) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మాణం చేస్తున్న ఆర్ ఓ బి రహదారి పక్కన ఉన్న 10 కుటుంబాలు అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థతో దారి లేక పలు కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడింది.వర్షపు నీరు చేరి మురికి కూపంలా మారింది.దీంతో దుర్గంధం, దుర్వాసనలతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ మురుగునీటిలో పందులు సంచరిస్తుండటంతో దుర్గంధం పెరుగుతోంది. దోమలు కుప్పలు కుప్పలుగా పెరుగుతున్నాయి. అనారోగ్యం బారిన పడతామనే భయం ఒక వైపు ఉండగా ఇంకిన మురికి నీరు పునాదుల్లోకి చేరి ఎక్కడ ఇళ్లకు నష్టం కలుగుతుందేమోనని పలు కుటుంబాలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.గత సంవత్సరం నుండి డ్రైనేజ్ వ్యవస్థతో దారి లేక అవస్థలు పడుతున్నామని,అనుసూర్య అనే వృద్ధురాలు కాలు విరిగి జారీపడిన సంఘటన మరవకముందే, బొట్ల మహేందర్ తల్లి మృతి చెందడంతో దహన సంస్కారాలకు తీసుకువెళ్లే దారి మొత్తం డ్రైనేజీ వ్యవస్థ ఉండడంతో,పక్కన ఉన్న పద్మశాలి సంఘం గోడను కూల్చివేసి తీసుకుపోయామని మా కుటుంబాలు డ్రైనేజ్ వ్యవస్థతో అనారోగ్యానికి గురై, హాస్పిటల్ బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.పలుమార్లు మాజీ ప్రజాప్రతినిధులు మున్సిపల్ కమిషనర్,అధికారులు, ఆర్బీ నిర్వహిస్తున్న గుత్తేదారుడు తీసుకెళ్లిన సంఘటన కూడా ఉ న్నాయని, కానీ ఇవేమీ పట్టినట్టు మా సమస్యలను పట్టించుకునే నాధుడే కరువయ్యాడని కన్నీరు మున్నీరైనారు.ఇప్పటికైనా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి తో పనిచేస్తుంది



ఈరోజు ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో పర్యటించి పలు రోడ్ల విస్తరణ, పాఠశాల అదనపు తరగతి గది నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేయడం జరిగింది.ముత్తగూడెం వద్ద 8 కోట్ల రూపాయలతో తిరుమలాయపాలెం నుండి తాలేరు తాండ వరకు రోడ్డును రెండు వరసల రోడ్డు గా అభివృద్ధి, ఎస్ఎస్పీ కెనాల్ పై హై లెవెల్ వంతెన నిర్మాణ పనులకు, ఎం.వి. పాలెం ప్రాథమిక పాఠశాలలో రూ. 13.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న అదనపు తరగతి గది నిర్మాణ పనులకు, 14 కోట్ల రూపాయలతో పొన్నెకల్ నుండి పిట్టలవారిగూడెం రోడ్డు, రెండు వరసల రోడ్డుగా అభివృద్ధి పనులకు, కాచిరాజుగూడెం వద్ద రూ. 19 కోట్ల రూపాయలతో చింతపల్లి నుండి కాచిరాజుగూడెం వరకు రోడ్డును రెండు వరసల రహదారిగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశాను. ఎం.వి. పాలెం ప్రాథమిక పాఠశాల వద్ద ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేసి, పనులు నాణ్యతతో, సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# యాదవ సమాజ శ్రేయస్సు కు పాటు పడాలి: హరీష్ రావు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి మే 23 (తెలంగాణ పత్రిక) యాదవ సమాజం లో పేదలకు, పేద విద్యార్థుల కు సహాయం అందించేందుకు కృషి చేయాలి. అనిసిద్దిపేట నియోజకవర్గం శ్రీ కృష్ణ యాదవ ఫంక్షన్ హాల్ నూతన పాలక వర్గాన్ని అభినందించిన హరీష్ రావు యాదవ సమాజ శ్రేయస్సు కు పాటు పడలని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే టి హరీష్ రావు అన్నారు. సిద్దిపేట నియోజకవర్గ శ్రీ కృష్ణయాదవ ఫంక్షన్ హాల్ నూతన పాలక వర్గం ఇటీవల ఎన్నిక కాగ మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే టి హరీష్ రావు ని సిద్దిపేట క్యాంపు కార్యాలయం లో కలిసారు.సిద్దిపేట శ్రీ కృష్ణ యాదవ ఫంక్షన్ హాల్ ను రూ.2 కోట్ల తో రాష్ట్రం లోనే ఆదర్శం గా నిర్మించుకున్నామని, అభివృద్ధి చేసుకున్నామని యాదవ సమాజం కు ఫంక్షన్ హాల్ ఎంత గానో ఉపయోగపడుతుందన్నారు. నూతన కార్యవర్గం ఏర్పాటు పట్ల సంతోషం వ్యక్తం చేశారు. యాదవ సమాజం లో ఉండే పేద కుటుంబాలకు, ఉన్నత చదువు లు చదివే పేద విద్యార్థుల కు సహాయం అందించడం లో పాలక వర్గం ముందుండాలని సూచించారు. .యాదవ సమాజ శ్రేయస్సు కు పాటుపడాలన్నారు



# జహీరాబాద్ అభివృద్ధికి
# అన్ని విధాలుగా సహకారం అందిస్తాం



## రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి

తెలంగాణ పత్రిక మే 23 జహీరాబాద్ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకారం అందిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి అన్నారు జహీరాబాద్ బహిరంగసభలో శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి మెదక్ ప్రాంతానికి ఇందిరమ్మకు ఉన్న అనుబంధం విడదీయలేనిదని ఆయన అన్నారు. మెదక్ పేరు గుర్తొస్తేనే ఇందిరమ్మను తలచుకుంటామని తెలిపారు మెదక్ పేరు గుర్తొస్తేనే ఇందిరమ్మను తలచుకుంటామని తెలిపారు. అలాగే ఇందిరమ్మ గుర్తొచ్చిన ప్రతీసారి మెదక్‌ని తలుచుకుంటామని ఆయన వివరించారు. ఇందిరమ్మ తన చివరి రోజుల్లో మెదక్ ఎంపీగా కొనసాగారని గుర్తుచేశారు. రైతులను అప్పుల బాధ నుంచి విముక్తి కలిగించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతు భరోసాని 12 వేలకు పెంచి సహాయం



అందిస్తున్నామని చెప్పారు. భూమి లేని రైతులకు కూడా సహాయం అందిస్తున్నామని తెలిపారు.. వరి వేసుకుంటే ఉరే అని ఆనాటి పాలకులు అన్నారని.. కానీ నేడు వరి పంటకు బోనస్ ఇస్తున్నామన్నారు. 18 నెలల్లో మహాలక్ష్మి పథకం కోసం 5500 కోట్లు కేటాయించామని.. కోటి మంది మహిళలను కొటేశ్వరులు చేయాలన్నదే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు.



మిస్ వరల్డ్ కాంపిటీషన్ కి వచ్చిన వారు మన ఆడబిడ్డలు చేసిన వస్తువులను చూశారన్నారు.. మహిళలే బస్సులు కొని ఆర్టీసీకి కిరాయి ఇచ్చేలా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఇందిరమ్మని ఆదర్శంగా తీసుకుని సోనియమ్మ స్ఫూర్తితో ఆడబిడ్డలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తామని భరోసా ఇచ్చారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా ఉన్న యువతకు గత పదేళ్లుగా ఉ ద్యోగాలు లేవని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కోసం చర్యలు తీసుకుంటున్నామని.. మీ అందరూ అండగా ఉంటే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమని చెప్పారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు కోసం ప్రధాని మోడీని ఎన్ని సార్లు అయిన కలుస్తామని స్పష్టం చేశారు. చెరువు మీద అలిగితే మనకే వాసన వస్తుందని అన్నారు. నేను మీ కోసం పని చేస్తా%ౌ% కష్టపడుతానన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిమ్జ్ అభివృద్ధి కుంటుపడిందని ముఖ్యమంత్రి ఆరోపించారు. హౌ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిమ్జ్ భూ నిర్వాసితులకు నష్టపరిహారం పెంచాం, భూసేకరణను వేగవంతం చేశామని చెప్పుకొచ్చారు. త్వరలో హ్యుందాయ్ కార్ల తయారీ కంపెనీ ఇక్కడ పనులు ప్రారంభిస్తోందని చెప్పారు. నిమ్జ్ భూ నిర్వాసితులైన 5612 కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఆ కుటుంబాలకు భోజనాలు పెట్టి ఇండ్ల పట్టాలు ఇచ్చే బాధ్యత జగ్గారెడ్డికి అప్పగించారు. జహీరాబాద్ అభివృద్ధి కోసం ప్రత్యేక సమీక్ష చేసి నిధులు మంజూరు చేస్తాం. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు%ౌ%ఆ తర్వాత అభివృద్ధి మన అజెండా. సంజీవ రెడ్డి, సురేష్ షెట్కార్ నారాయణఖేడ్ కి రెండు కళ్ళలాంటి వారు. పటాన్ చెరు మినీ ఇండియా ప్రాంతం బిహెచ్ఎల్ . బీడీఎల్ నిమ్జ్ ఇక్రిశాట్ ఇవన్నీ కాంగ్రెస్ హయాంలో వచ్చినవే.. సింగూరు నుంచి మంజీరా జలాలు హైదరాబాద్ దాహార్తిని తీరుస్తున్నాయి. సింగూరు ప్రాజెక్టును టూరిజం హబ్ గా మారుస్తాం అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు 15 నెలల్లో తెలంగాణ కు 3 లక్షల కోట్ల పెట్టు బడుల్ని తెచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు జహీరాబాద్ చెరుకు రైతులు సహకారం సంఘం గా ఏర్పడి ముందుకు వస్తే నిమ్జ్ లో స్థలం కేటాయించి చెరుకు కర్మాగారం ఏర్పాటుకు సహకారం అందిస్తామని చెప్పారు ప్రతిపక్ష రాజకీయ నాయకులు అసెంబ్లీకి రావాలని మరోసారి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏ రోజు తాను సీఎంగా అహంకారానికి పోలేదని చెప్పారు. ప్రతిపక్షాలు అండగా ఉంటే అద్భుతాలు చేస్తామని.. ప్రపంచంలో తెలంగాణని గొప్ప రాష్ట్రంగా తీర్చుదిద్దుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ దామోదర్ రాజనర్సింహా ఎంపీ సురేష్ కుమార్ మాజీ మంత్రి రాష్ట్ర ప్రభుత్వం సలహాదారులు షబ్బీర్ అలీ ,ఎమ్మెల్యేలు సంజీవరెడ్డి లక్ష్మ కాంతారావు మదన్ మోహన్ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఎస్పీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య కార్పొరేషన్ చైర్మన్ తన్వీర్ మెదక్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సునీత హనుమంతరావు పటేల్ మాజీ జెడ్పిటిసిలు మాజీ ఎంపీపీలు వివిధ గ్రామాల సర్పంచులు కార్యకర్తలు మహిళలుతదితరులు పాల్గొన్నారు




# బాల్య వివాహాల నిర్మూలనకు పటిష్ట చర్యలు

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా:- ప్రతినిధి మే 23 తెలంగాణ పత్రిక:జిల్లాలో బాల్యవివాహాలకు పూర్తి స్థాయిలో నియంత్రించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బాల్యవివాహాల నిర్మూలన, లింగ నిర్ధారణ పరీక్షల నిషేధం, మాదక ద్రవ్యాల నిర్మూలన, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారం, ఇసుక అక్రమ రవాణా, మున్సిపల్ అంశాలు, రహదారి భద్రత, రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు పంపిణీ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో బాల్యవివాహాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని సూచించారు. గత రెండు సంవత్సరాలలో జిల్లాలో 29 బాల్య వివాహాలను అడ్డుకున్నట్లు చెప్పారు. బాల్య వివాహాలు జరుతున్నట్లు తెలిసిన వెంటనే సంబంధిత అధికారులు తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని, బాల్య వివాహాలను ప్రోత్సహించినవారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తరచూ గ్రామాలను సందర్శిస్తూ మళ్ళీ వివాహం జరపకుండా చూడాలన్నారు. సంబంధిత బాలబాలికలకు మెరుగైన విద్యను అందించాలన్నారు. జిల్లాలో స్కానింగ్ కేంద్రాలు, రోగ నిర్ధారణ పరీక్షల కేంద్రాలను తనిఖీలు చేస్తూ, కేంద్రాలలో పనిచేస్తున్న వారి అర్హత పత్రాలను వైద్య శాఖ అధికారులు సరిచూడాలన్నారు. స్కానింగ్ కేంద్రాల్లో లింగ నిర్ధారణ పరీక్షలు జరిపేవారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆర్ఎంపి లు ప్రథమ చికిత్స తప్ప, ఏ ఇతర చికిత్సలను చేయకుండా నియంత్రించాలని ఆదేశించారు. నిర్మల్ జిల్లాను మత్తు పదార్థాల రహిత జిల్లాగా మార్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గంజాయి, నాటు సారా ఇతర నిషేధిత పదార్థాల అక్రమ రవాణాను గుర్తించి, కేసులు నమోదు చేయాలన్నారు. విద్యా సంస్థల 400 మీటర్ల పరిధిలో గుట్కా, సిగరెట్ అమ్మకాలను నిషేధించాలని అన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా




విద్యా సంస్థల్లో అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, అధిక ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించాలన్నారు. తరచూ ప్రమాదాలు సంభవించే ప్రదేశాల్లో సూచికల బోర్డులు, వేగ నియంత్రణ చర్యలు ఏర్పాటు చేయాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేసి ప్రమాదాలు నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టం కేసుల విచారణ వేగవంతంగా ఉండాలన్నారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు చేపట్టేలా అధికారులను ఆదేశించారు. నకిలీ వ్యవసాయ విత్తనాల అమ్మకానికి అడ్డుకట్ట వేయాలని వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎప్పటికప్పుడు ఎరువులు, విత్తనాల దుకాణాలు తనిఖీలు చేయాలనీ అన్నారు. విత్తనాల నాణ్యతపై అనుమానాలు ఉంటే నాణ్యతా పరీక్షలకు పంపాలని, నిషేధించిన విత్తనాలు, పురుగుల మందుల వాడకంపై నిషేధం పకడ్బందీగా అమలు చేయాలన్నారు. నకిలీ విత్తనాలు, పురుగుల మందులు విక్రయించిన దుకాణదారులు, డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో నియంత్రించాలని, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అక్రమ రవాణాను అరికట్టాలన్నారు. అక్రమంగా ఇసుక త్రవ్వకాలు చేపట్టినా, నిల్వ ఉంచిన, రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఇసుక కొరత రాకుండా చూడాలన్నారు. గృహ, ఇతర నిర్మాణాల అవసరాలకు రుసుములు చెల్లించి, రసీదులు పొందిన వారికి మాత్రమే ఇసుకను సరఫరా చేయాలన్నారు. అనంతరం ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, బాల్య వివాహాలను నిరోధించడానికి సంక్షేమ, పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేస్తాయని అన్నారు. బాల్యవివాహాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటామని, త్వరలోనే ట్రాఫిక్, మహిళా పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టామని, ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ మత్తుపదార్థాల వాడకాన్ని పూర్తిగా నిరోధిస్తామని తెలిపారు. గంజా, నిషేదిత మత్తుపదార్థాలు వినియోగించిన, రవాణా చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 100 లేదా 8712659599 నంబర్లకు సమాచారం అనంతరం గంజా, నిషేదిత మత్తుపదార్థాల నిషేధంపై అధికారులతో కలిసి పోస్టర్లను కలెక్టర్, ఎస్పీ లు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, అదనపు ఎస్పీలు అవినాష్ కుమార్, రాజేష్ మీనా, ఉపేంద్ర రెడ్డి, సంక్షేమ, వైద్యారోగ్య, పోలీసు, అబ్కారీ, ఆర్ అండ్ బి, మున్సిపల్, రెవెన్యూ, వ్యవసాయ, విద్యా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థికి స్ఫూర్తి పౌండేషన్ ఆర్థిక చేయూత

కల్లూరు మే 23 (తెలంగాణ పత్రిక): మున్సిపాలిటీ కేంద్రంలోని ఇంజనీరింగ్ చదువుతున్న గంపల ఉమాసాయి దీపక్ ఆర్థిక పరిస్థితుల కారణంగా ఫీజు చెల్లించలేని పరిస్థితిలో స్థానికుల ద్వారా, పత్రికా కథనాల ద్వారా భువనగిరి నందు విద్యను అభ్యసిస్తున్నట్లు తెలిపారు. స్ఫూర్తి పౌండేషన్ చైర్మన్ శ్రీవ్యాల్ స్ఫూర్తి పౌండేషన్ ధాతల సహకారంతో స్ఫూర్తి ఫౌండేషన్ సేవలను తెలుసుకొని తన ఆర్థిక పరిస్థితులను వివరించగా స్పందించిన స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరక రామారావు ఫౌండేషన్ నిర్వాహకులతో చర్చించి విద్యార్థికి లక్ష 8 వేల రూపాయలు ఫీజు చెల్లించడం జరిగింది. సి ఎస్ సి విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ యాదాద్రి భువనగిరి నందు విద్యను అభ్యసిస్తున్నట్లు తెలిపారు. స్ఫూర్తి పౌండేషన్ చైర్మన్ శ్రీవ్యాల్ స్ఫూర్తి పౌండేషన్ ధాతల సహకారంతో స్ఫూర్తి పౌండేషన్ బోర్డు మెంబర్ తేజస్విని, వావిలాల సమక్షంలో విద్యార్థికి తల్లిదండ్రుల సమక్షంలో శు క్రవారం అందించారు. మా ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకొని ఆపదకాలంలో ఆర్థిక చేయూత అందించినందుకు జీవితాంతం ఋణపడి ఉంటామని తెలిపారు. స్ఫూర్తి పౌండేషన్ దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# నిజమైన అర్హులకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

## చర్ల మండల అధ్యక్షుడు కొండా చరణ్

చర్ల మే 23( తెలంగాణ పత్రిక):చర్ల మండల కేంద్రంలో బీఎస్పి పార్టీ కార్యాలయంలో పార్టీ మండల కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా చరణ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నియామకంలో గ్రామ కమిటీలు ఇచ్చిన లిస్టు అన్యాయమని, చర్ల మండల వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొన్నదని, ఆవేదన వ్యక్తం చేశారు. మూడో దఫాలో కేటాయించవలసిన వ్యక్తులను మొదటి దశలోనే కేటాయించడం సరైంది కాదన్నారు. రాజకీయ కుట్రలో భాగంగా పేదలకు అన్యాయం జరుగుతుందని, ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు గుర్తించాలని కోరారు. తక్షణమే రాజకీయాలకతీతంగా నిరుపేదలను గుర్తించి న్యాయం చేయాలన్నారు. లేనిఎడల బీఎస్పీ ఆధ్వర్యంలో అర్హులైన వారిని గుర్తించి ఉ ద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు సామల ప్రవీణ్, పార్టీ ప్రధాన కార్యదర్శి చెన్నం మోహన్, పార్టీ కోశాధికారి పంబి



కుమారి, పార్టీ మండల ఈసీ మెంబర్ ఏకుల వెంకటేశ్వర్లు, పార్టీ మండల ఈసీ మెంబర్ గుర్రాల విజయ్ కుమార్, ఉప్పరిగుడెం సెక్టార్ అధ్యక్షులు రాజు, కుదునూరు సెక్టార్ అధ్యక్షులు పర్శిక త్రిమూర్తులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేయాలని చూస్తే కఠిన చర్యలు తప్పవు -సీఐ

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (మే 23) హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలో వరంగల్ సీపీ శ్రీ సన్ ప్రిత్ సింగ్ ఆదేశాల మేరకు కమలాపూర్ మండల కేంద్రాలలో ఉన్న సీడ్స్ అండ్ ఫర్టిలైజర్ షాప్ లలో వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ తో తనిఖీ లు నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, బిల్ బుక్, తదితర రికార్డ్స్ తనిఖీ చేసి షాప్ లో ఉన్నా సీడ్స్ మరియు ఫర్టిలైజర్ పరిశీలించి నకిలీ విత్తనాలు, కాలం చెల్లిన విత్తనాలు, కాలం చెల్లిన పురుగుమందులు, నకిలీ పురుగు మందులు అమ్మే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుంది మరియు తరచుగా షాపులను తనిఖీ చేయడం జరుగుతుందని, రైతులను మోసం చేయాలని చూసే షాపు యజమానులపై కఠినంగా వ్యవహరిస్తామని, రైతులు కూడా అప్రమత్తంగా ఉండి వ్యవసాయ అధికారులు సూచించిన విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. మరియు ఏ షాపులో కొన్న తప్పకుండా బిల్ తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో విడి విత్తనాలు, ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఉ న్నట్లు నకిలీ పురుగు మందులు కాలం చెల్లిన పురుగుమందులో విత్తనాలు ఎవరైనా అమ్ముతున్నట్లు సమాచారం వస్తే వెంటనే డయల్ 100 లేదా పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలని పలు సూచనలు అందించారు.



# స్వదేశీ పరిజ్ఞాని వీరగోని సందీప్ డా.పాండాల

గాలి కంటే ఆరు రెట్ల వేగం
సెకనుకు రెండు కిలో మీటర్లు....
నిమిషానికి నూటిరవై కిలో మీటర్లు వేగంతో పయనించే హైపోసోనిక్ మిస్సైళ్లను
స్వదేశీ పరిజ్ఞానంతో తయారుచేసి అగ్రరాజ్యాలకు సవాలు విసిరిన
జై విజ్ఞాన్ టీం సభ్యుల్లో ఒకరు
నా తెలంగాణ తెలుగోడు...
అది ఓరుగల్లు గడ్డ
గీసుకొండ ముద్దుబిడ్డ
అతడే అతడే వీరగొని సందీప్
ఇదేకదా నిజమైన హీరోయిజమంటె...!
గౌరవం ఇవ్వాలిసింది
కరెన్సీకీ కాదు..!
కెమెరా ముందు కులికే నటులకో,
సెంచరీలు కొట్టే క్రికెటర్లకో,
తొడగొట్టి రైలాపి దూపులతో
వందమందిని చితక్కొట్టే యాక్టర్లకు కాదు.
యాడ్స్ రెమ్యూనేషన్ హీరోలకు కాదు....!
హీరోలంటే శత్రుదేశం
మనవైపు చూడాలంటేనే
వెన్నులో వణుకు పుట్టించే
సైంటిస్ట్ వీరగొని సందీప్ లాంటి వాళ్ళే
మన అసలు సిసలైన హీరోలు.
మన అభిమానానికి
అర్థం పరమార్థం మారాలి....!
వీళ్లే ముందు యుగపు దూతలు
పావన నవజీవన బృందావన నిర్మాతలు
వీరే నీ నా అభిమాన హీరోలు
ఇలాంటి హీరోను కన్న ప్రత్యక్ష దైవాలకు ప్రణమిల్లుతూ
ఆనంద భాష్పాల పాదాభిషేకం చెయ్యాలి,
ఇదీ నా భారత భూమి,
వేదభూమి కర్మ భూమి
నా దేశంలో ఉన్న మహానుభావు
లందరికీ పాదాభివందనం,
ఇలాంటి తపస్వి మహర్షి గురించి
ఎంత చెప్పినా తక్కువే. మరీ...
మీరేమంటారో సరి ...!
జై జవాన్ జైకిసాన్ జై విజ్ఞాన్
జై భాలత్ జై జగత్...!!

**డా పాండాల మహేశ్వర్**
**గోసుకొంథ పోచంపల్లి యాదాద్రి భువనగిరి**



# అత్యాధునిక సౌకర్యాలతో.... ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ

**- గంటకు 120 టన్నుల క్రషింగ్- క్రూడ్ పామ్ ఆయిల్, రిఫైన్డ్ పామాయిల్ తయారీ,ప్యాకింగ్ - గంటకు 250 టన్నుల రిఫైన్డ్ ఆయిల్ పామ్ ప్యాకింగ్- నాలుగు మెగావాట్ల కో-జనరేషన్ విద్యుత్ ప్లాంట్- ఆయిల్ పామ్ బయోమాస్ వ్యర్థాలతో విద్యుత్ ఉత్పత్తి- ఆయిల్ పామ్ అడ్డాగా సిద్దిపేట జిల్లా**



నంగునూరు, మే22 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా ఆయిల్ పామ్ అడ్డాగా మారుతున్నది. మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉండడంతో రాష్ట్ర ప్రభుత్వ ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహిస్తున్నది. బడ్జెట్‌లో రూ.1000 కోట్లు కేటాయించడంతో రైతులు సాగుకు మొగ్గు చూపుతున్నారు. రాష్ట్రంలో ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల తర్వాత సిద్దిపేట జిల్లాలో అత్యధికంగా సాగుచేస్తున్నారు.

నాలుగేళ్ల కిందట సాగు చేసిన ఆయిల్ ఫామ్ పంట దిగుబడులు చేతికి వస్తుండటంతో అన్నదాతలను లాభాల బాట పట్టిస్తోంది. ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో నర్మెటలో కొనుగోళ్లు ప్రారంభం అయ్యాయి. దీంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తు న్నారు. నంగునూరు మండలం నర్మెటలో ప్రభుత్వం ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మిస్తుండదతో జిల్లా వ్యాప్తంగా సాగు విస్తీర్ణం పెరిగింది. 2022లో 2,774 ఎకరాల్లో సాగు చేయగా 2025లో 12,339 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. రంగనాయక సాగర్, ములుగు, ఎల్లాయిగూడ గ్రామాల్లో మూడు చోట్ల నర్సరీలను ఏర్పాటు చేసి సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఉచితంగా డ్రిప్పును అందజేసింది. ఇందు కోసం ఎకరానికి రూ.80 వేల రాయితీని అందిస్తోంది.

**అత్యాధునిక సౌకర్యాలతో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ**

సిద్దిపేట జిల్లాలోని నంగునూరు మండలం నర్మెట గ్రామంలో రూ.300 కోట్లతో 62 ఎకరాలలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని నిర్మిస్తున్నారు. ఈ టెక్నాలజీతో దేశంలోనే మొట్టమొదటి ఫ్యాక్టరీని ఇక్కడ నిర్మిస్తున్నారు. ఇప్పటివరకు ఖమ్మం జిల్లా అశ్వరావుపేట, అప్పారావుపేట లలో మాత్రమే ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. అశ్వరావుపేటలో గంటకు 30 టన్నులు, అప్పారావుపేటలో గంటకు 90 టన్నుల పామాయిల్ గింజలను క్రషింగ్ చేసే సామర్థ్యం మాత్రమే ఉంది. అక్కడ తయారైన క్రూడ్ పామాయిల్ ను హైదరాబాదులోని రాజేంద్రనగర్ లోనున్న ఆయిల్ ఫెడ్ కంపెనీకి తరలించి అక్కడ రిఫైన్డ్ చేసి ప్యాకింగ్ లో మార్కెట్లోకి పంపుతున్నారు. సిద్దిపేట జిల్లాలో కేసీఆర్, హరీశ్ రావు ప్రాతినిధ్యం వహిస్తుండడం, బీఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్, ఆర్థిక, ఆరోగ్య శాఖల మంత్రిగా హరీశ్ రావు ప్రత్యేక చొరవ తీసుకోవడంతో పాటు నిరంతరం సమీక్షా సమావేశాలను నిర్వహించి ఆయిల్ పామ్ సాగు చేయాలని రైతులను ప్రోత్సహించారు. దీంట్లో భాగంగానే నర్మెట గ్రామంలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని అత్యాధునిక సౌకర్యాలతో నిర్మిస్తున్నారు. 62 ఎకరాలలో నిర్మిస్తున్న ఈ ఫ్యాక్టరీలో గంటకు 30 టన్నుల ఆయిల్ పామ్ గింజలను క్రషింగ్ చేయవచ్చు. అవసరాన్ని బట్టి గంటకు 120 టన్నుల గింజలను క్రషింగ్ చేసే విధంగా ఈ ఫ్యాక్టరీని నిర్మిస్తున్నారు. క్రషింగ్ చేసిన గింజల నుంచి క్రూడ్ పామాయిల్ ను దాని నుంచి రిఫైండ్ ఆయిల్ తయారుచేసి ప్యాకింగ్ లో మార్కెట్లోకి పంపనున్నారు. గంటకు 250 టన్నుల పామ్ ఆయిల్ ప్యాకింగ్ ఉత్పత్తి చేసే సామర్థ్యంతో ఈ ఫ్యాక్టరీని నిర్మిస్తున్నారు. కాలుష్య రహితంగా నిర్మిస్తున్న ఈ ఫ్యాక్టరీ నుండి వెలువడే మురుగునీటిని శుద్ధిచేసి తిరిగి వినియోగించుకునే విధంగా ప్రణాళికలు రూపొందించి దీనిని నిర్మిస్తున్నారు.

**నాలుగు మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి**

నర్మెటలో నిర్మిస్తున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీలో ఆయిల్ పామ్ గెలల నుంచి వెలువడే బయోమాస్ వ్యర్థాలతో విద్యుత్ ఉత్పత్తి చేయనున్నారు. ఇందుకోసం పరిశ్రమ ఆవరణలో నాలుగు మెగావాట్ల కో జనరేషన్ విద్యుత్ ప్లాంట్ ను నిర్మిస్తున్నారు. ఆయిల్ పామ్ గెలలనుంచి వచ్చే వ్యర్థాలను ఉడికించి ఆధునిక టర్బైన్లతో విద్యుత్తును ఉత్పత్తి చేస్తారు. దీని వల్ల రూ.1.5 ల ఖర్చుతో ఒక యూనిట్ విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. దీనివల్ల విద్యుత్ భారం తగ్గుతుంది



**2500 మందికి ఉపాధి**

ఈ ఫ్యాక్టరీ నిర్మాణంతో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ప్రత్యక్షంగా 500 మంది, పరోక్షంగా 2000 మందికి కలిపి 2500 మంది ఉపాధి పొందనున్నారు. దీనికి తోడు రైతులకు అన్ని ఖర్చులు పోనూ ఎకరానికి రూ.ఒక లక్ష నుంచి రూ.1.5 లక్షల వరకు ఆదాయం లభిస్తుంది.

**రెండు రకాల ఆయిల్ ఉత్పత్తి**

**-కర్నూజ ప్రణేష్ గౌడ్ ఎఈఈ, సైట్ ఇంచార్జి, ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ**

త్వరలో ప్రారంభం...

త్వరలో ప్రారంభం కానున్న పామ్ ఆయిల్ ఫ్యాక్టరీలో రైతుల ఉత్పత్తి ఆయిల్ పామ్ పంటను కొనుగోలు చేసిన తర్వాత క్రూడ్ పామ్ ఆయిల్, దాని నుంచి రిఫైన్డ్ పామాయిల్ ను తయారు చేసి ఇక్కడే ప్యాకింగ్ చేసి మార్కెట్ కు తరలిస్తారు. రిఫైన్డ్ ఆయిల్ తయార్ చేసిన తరువాత మిగిలిన గింజలను క్రషింగ్ చేస్తే వచ్చే పలుకుల నుంచి పామ్ కెర్నల్ ఆయిల్ తయారు చేస్తారు. ఈ ఆయిల్ ను కాస్మోటిక్స్ తయారీకి వినియోగిస్తారు. పలుకుల నుంచి ఆయిల్ తీసిన తర్వాత మిగిలింది కేకు తయారు అవుతుంది. దీనిని పశువుల దాణా కోసం వినియోగిస్తారు. రెండు నెలల్లో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తయి, పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తుంది.

**రైతులకు విస్తృత అవగాహన..**

సిద్దిపేట జిల్లాలో ఆయిల్ పామ్ సాగుపై గ్రామాల్లో ఉద్యానవన, వ్యవసాయ శాఖలు సంయుక్తంగా అవగాహన కల్పిస్తున్నారు. ఆయిల్ పామ్ సాగుకు అనుకూలమైన వాతావరణం, మంచి భూములు ఉండడంతో పాటు కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా జిల్లాలో రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ రిజర్వాయర్లు నిర్మించారు. వీటి ద్వారా పుష్కలమైన సాగునీరు రైతుల పొలాలకు అందుతున్నది. మండుటెండల్లో సైతం చెరువులు, కుంటల్లో నీరు ఉండడంతో భూగర్భజలాలు గణనీయంగా పెరిగాయి. దీంతో సాగునీటికి ఢోకా లేకుండా పోయింది. దీంతో ఎక్కువ మొత్తంలో రైతులు సాగుకు ముందుకు వస్తున్నారు.ఆయిల్ పామ్ మొక్కలు నాటడానికి ప్రస్తుత సమయం అనుకూలం కావడంతో రైతులతో మొక్కలు నాటించేందుకు జిల్లా అధికార యంత్రాంగం ప్రణాళికలను సిద్ధం చేశారు. ఆయిల్ పామ్ సాగుతో లాభాలు, దిగుబడి, ఇతర పంటలతో పోల్చితే ఈ పంటలో ఉన్న లాభాలు ఏంటో వివరిస్తున్నారు. జిల్లాలోని రంగనాయక సాగర్ రిజర్వాయర్ వద్ద ఆయిల్ పామ్ నర్సరీ, జగదేవ్‌పూర్ మండలం ఎల్లాయి గూడ నర్సరీ, ములుగులో నర్సరీలను ఏర్పాటు చేశారు. వీటన్నింటిలో కలిపి ప్రస్తుతం సుమారు 6 వేల ఎకరాలకు సరిపడా మొక్కలు సిద్ధం చేశారు. రైతుల అవసరాల మేరకు మొక్కలు అందించడానికి అధికార యంత్రాంగం సిద్ధంగా ఉన్నది. గ్రామాల్లో అయిల్ పామ్ సాగు చేసే రైతుల వివరాలను నమోదు చేసుకొని వారికి కావాల్సిన బిందుసేద్యం పరికరాలను వెనువెంటనే అందించి రైతుల పొలంలో బిగిస్తున్నారు. సంప్రదాయ నూనె గింజల ఆయిల్ పామ్ పంట నూనె దిగుబడి 4 నుంచి 5 రెట్లు అధికంగా ఉంటుంది. మొక్కలు నాటిన తర్వాత నాలుగో సంవత్సరం నుంచి కాపు మొదలై 30 సంవత్సరాల వరకు నిరంతర దిగుబడితో నిరంతర ఆదాయం వస్తున్నది. తెగుళ్లు, చీడపీడలు ఇతర పంటలతో పోలిస్తే ఆయిల్ పామ్‌లో చాలా తక్కువ. ఈ పంట తుఫాన్, వడగండ్ల వానలు ప్రకృతి వైపరిత్యాలను సమర్థంగా తట్టుకుంటుంది. కోతుల బెడద, అడవి పందుల బెడద ఉండదు. ఆయిల్ పామ్ సాగులో ఖర్చు చాలా తక్కువ, కూలీల అవసరం చాలా తక్కువ ఉంటుంది. ఒక రైతు సుమారు 10 ఎకరాల ఆయిల్ పామ్ తోటను పర్యవేక్షణ చేయవచ్చు. ఇతర పంటల మాదిరి ధాన్యాన్ని ఆరబెట్టడం, తూర్పారబట్టడం, తేమశాతం నిలవడం లాంటి సమస్యలు ఆయిల్ పామ్‌లో లేవు. దళారీ వ్యవస్థ అసలే ఉండదు. రైతు గెలలను కోసిన తర్వాత నేరుగా ఫ్యాక్టరీకి తరలించి మూడు రోజుల్లో గెలలు, రవాణా చార్జిలు పొందే అవకాశం ఉంటుంది. ఆయిల్ పామ్ సాగుతో నిరంతర దిగుబడి, ఆదాయంతో రైతుల ఆర్థిక పురోగతి, అత్యున్నత శక్తి చేరుకొని రైతు మాత్రమే కాకుండా రైతు భావితరాలు కూడా ఆయిల్ పామ్ లబ్ది పొందే అవకాశం ఉంటుంది. ఆయిల్ పామ్ సాగు చేయడంతో నిరంతర దిగుబడి వచ్చి రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాడు. ఇతర పంటలో పోలిస్తే ఖర్చుల పోను అయిల్‌పామ్ సాగుతో ఏడాదికి ఎకరాకు నికరంగా రూ.1,00,000 ఆదాయం మిగులుతుంది. మొదటి మూడు సంవత్సరాలు ఆదాయం కోసం అంతర పంటలుగా కూరగాయలు, మొక్కజొన్న, పత్తి, బొబ్బర్లు, పెసర్లు, కందులు ఉలువలు, పొద్దుతిరుగుడు, అరటి, బొప్పాయి, వేరుశనగ లాంటి పంటలు పండించవచ్చు. ఐదు సంవత్సరాల తర్వాత కూడా కోకో, పొట్టి మిరియాలు తదితర పంటలను అంతర సేద్యంగా సాగుచేయడం ద్వారా అదనపు ఆదాయం పొందే అవకాశం ఉంది.

**సిద్దిపేట జిల్లా మార్కెటింగ్ విధానం ఇలా..**

1) ఆయిల్ పామ్ చట్టం 1993 ప్రకారం ఆయిల్ పామ్ గెలలను ఆయిల్‌ఫెడ్ కొనుగోలు చేస్తుంది. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట గ్రామంలోని ఫ్యాక్టరీలో కొనుగోలు చేస్తుంది. ప్రతినెలా నిబంధనల ప్రకారం రాష్ట్ర ఉద్యానవనశాఖ, ఆయిల్‌ఫెడ్ ధరలు నిర్ణయిస్తాయి. రైతు ప్రతినిధుల సమక్షంలో గెలల ధరను నిర్ణయిస్తారు. గెలల డబ్బులు, రవాణా చార్జీలు ప్రతి వారంలో రెండు సార్లు, సోమ, గురువారాల్లో రైతుల ఖాతాల్లో జమ చేస్తారు. ఫ్యాక్టరీకి దూర ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేస్తారు.రైతు ఫోన్‌కు మెసేజ్ సౌకర్యం కల్పిస్తారు.

**కొనుగోళ్లు ప్రారంభం**

మొదటి సంవత్సరం ఆయిల్ ఫామ్ సాగు చేసిన మొక్కలు 2024లో మొదటి క్రాఫ్ చేతికి రావడంతో నర్మెటలో కొనుగోళ్లను ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల నుంచి ఇప్పటి వరకు ఆయిల్ ఫామ్ గింజలను సేకరించి అప్పరావుపేట, అశ్వరావుపేట లోని ఆయిల్ కర్మాగారానికి తరలించారు. పంటను అమ్మిన మూడు రోజుల్లోనే రైతు ఖాతాలో డబ్బులు జమ కావడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రారంభంలో క్వింటాలుకు రూ.1,330 ధర ఉండగా ప్రస్తుతం రూ.2,100 మద్దతు ధర లభిస్తోంది.

**రూ.4లక్షల ఆదాయం**

**- తిప్పని నాగేంద్రం, రైతు, అక్కెనపల్లి**

నాలుగేళ్ల కిందట ఆయిల్ ఫామ్ సాగు చేశానని సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామానికి చెందిన రైతు తిప్పని నాగేంద్రం తెలిపారు. చెట్లు ఏపుగా పెరిగి మంచి దిగుబడి వస్తోందన్నారు. ప్రతి 15 రోజులకో మారు గెలలను తెంపుతూ ఇప్పటి వరకు 13 సార్లు నర్మెటకు తరలించి విక్రయించినట్లు చెప్పారు. ఇప్పటి రూ.నాలుగు లక్షల ఆదాయం వచ్చిందన్నారు. వీటికి తోడు అంతర పంటలు సాగు చేసి అధిక లాభాలు సాధించ వచ్చు అన్నారు .

**800 టన్నులు సేకరించాం**

**- ఎం.రాములు, పీఎంవో, ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ, నర్మెట**

ఇప్పటివరకు నర్మెటలోని ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలో 800 టన్నుల ఆయిల్ పామ్ గింజలు సేకరించి అశ్వారావు పేట, అప్పారావు పేట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలకు తరలించామని ప్లాంట్ మానిటరింగ్ అధికారి ఎం.రాములు తెలిపారు. జూలై మొదటి వారానికి ఇక్కడి ఫ్యాక్టరీ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తుందని, ఇక్కడే క్రషింగ్, క్రూడ్ ఆయిల్ రిఫైన్డ్ ఆయిల్ తయారీ, ప్యాకింగ్ తయారవుతుందని తెలిపారు.

**ఆయిల్ పామ్ సాగుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి**

రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుపై ప్రత్యేక దృష్టిసారించింది. రాష్ట్రంలో వ్యవసాయ, అనుబంధ రంగాలను లాభదాయకంగా మార్చేందుకు చర్యలు తీసుకుంటోంది. రాష్ట్రంలో పెరిగిన పంటల మార్పిడి ఆవశ్యకత దృష్ట్యా పామ్ ఆయిల్ సాగును పెద్ద ఎత్తున చేపట్టేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. వంట నూనెల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించడానికి కేంద్ర ప్రభుత్వం 1992 నుంచి వివిధ కార్యక్రమాలతో ఆయిల్ పామ్ అభివృద్ధిని ప్రోత్సహిస్తోంది. ప్రస్తుతం, రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు, కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమం అయిన నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ %-% ఆయిల్ పామ్ (ఎన్‌ఎంఈఓ-ఓపీ)తో అమలు చేస్తుంది.



**14 కంపెనీలకు అనుమతి**

రాష్ట్రంలోని 31 జిల్లాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తరణ చేపట్టేందుకు 14 కంపెనీలకు అనుమతులిచ్చింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 1993లో మొదటి ఆయిల్ పామ్ తోటను ప్రారంభించారు. ఆయిల్ ఫెడ్ సంస్థ ఆయిల్ పామ్ సాగు పెంచడానికి కృషి చేసింది. రాష్ట్రంలో 8 జిల్లాలలో ఆయిల్ పామ్ సాగు చేపడుతున్నది. రాష్ట్రంలో 1992-93 నుంచి ఇప్పటివరకు సుమారు 2.27 లక్షల ఎకరాలు ఆయిల్ పామ్ సాగులోకి రాగా అందులో 34,338 మంది రైతులకు సంబంధించి 1.38 లక్షల ఎకరాలు (రాష్ట్రంలో 61% ఆయిల్ పామ్ విస్తీర్ణం) తెలంగాణ ఆయిల్ ఫెడ్ జిల్లాల్లోనే ఉన్నది. ఎన్‌ఎంఈఓ-ఓపీ పథకంలో భాగంగా 2021-22 నుంచి ఆయిల్ ఫెడ్ 24,326 మంది రైతులకు సంబంధించి 91,784 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేపట్టింది. ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో గంటకు 120 టన్నుల గెలలు ఆడించగల సామర్థ్యం ఉన్న మిల్లులు అశ్వారావుపేట, అప్పారావు పేటలో పని చేస్తున్నాయి.



**70 వేల ఎకరాలకు సరిపడా మొక్కలు..**

ఆయిల్ పామ్ మొక్కలు పెంచడం కోసం, ఇప్పటి వరకు 12 నర్సరీలు ఏర్పాటు చేసి రైతుల కు నాణ్యమైన మొక్కలు అందించడానికి అన్ని ఏర్పాట్లు చేశారు. ఆయిల్ ఫెడ్ వద్ద ప్రస్తుతం 70 వేల ఎకరాలకు సరిపడా ఆయిల్ పామ్ మొక్కలు అందుబాటులో ఉన్నాయి. ప్రపంచంలో మలేషియా, ఇండోనేషియా ఆయిల్ పామ్ రంగంలో అద్భుతమైన పురోగతి సాధించి మిగిలిన దేశాలకు ముడి పామాయిల్ ను పెద్ద ఎత్తున ఎగుమతి చేస్తున్నాయి. మలేషియా ఆయిల్ పామ్ పెంపకంలో అవలంబిస్తున్న సాంకేతికతలు, పంట ఉత్పత్తి పద్ధతులపై అధ్యయనానికి అక్టోబర్ 23 నుంచి 26 వరకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బృందం పర్యటించింది. మొక్కల పెంపకం, ప్రాసెసింగ్ కర్మాగారాలను పరిశీలించారు. రైతులకు అధిక ధరలను అందించి, ఆయిల్ పామ్ సాగును లాభసాటిగా చేసి రైతులను ప్రోత్సహించేందుకు, ముడి పామ్ ఆయిల్ పై దిగుమతి సుంకాన్ని పెంచి దేశీయ పామ్ ఆయిల్ రైతులను ప్రోత్సహించేందుకు చర్యలను తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. సానుకూలంగా స్పందించి గెజిట్ నోటిఫికేషన్ ద్వారా, ముడి పామ్ ఆయిల్ దిగుమతి పై సుంకాన్ని 27.5%కు పెంచింది. దీంతో ప్రస్తుతం ఆయిల్ పామ్ గెలల ధర టన్నుకు రూ.19,144 కు పెరిగింది. 2025- 26 ఆర్థిక సంవత్సరం నుంచి ఆయిల్ ఫామ్ సాగుకు టన్నుకు రూ.2000 అదనపు రాయితీ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ రైతులు పెద్ద ఎత్తున ఆయిల్ పామ్ సాగు చేపట్టి దేశానికి మార్గదర్శకంగా నిలవాలని టీజీ ఆయిల్ ఫెడ్ ఎండీ ఎస్కే యాస్మీన్ బాషా, జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యే దంపతుల ఆశీర్వాదాలు, పరామర్శలు





సత్తుపల్లి, మే 23, (తెలంగాణ పత్రిక)పెనుబల్లి మండలం, సత్తుపల్లి మండలం, కల్లూరు మండలం లో శుక్రవారం జరిగిన పలు వివాహ, పరామర్శ ల కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని ఆశీర్వదించారు. సత్తుపల్లి మండలం, కాకర్లపల్లి గ్రామం లో రిసెప్షన్ వేడుక కార్యక్రమం లో, పెనుబల్లి మండలంలో కెఎమ్ బంజర్ గ్రామంలో పరామర్శల కార్యక్రమంలో పాల్గొన్నారు. కల్లూరు పట్టణం లో ఎన్ ఎస్ పి వద్ద శ్రీ మారెమ్మ గుడి వద్ద వివాహ వేడుక కార్యక్రమం లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కల్లూరు మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు..

## రైతులు ప్రత్యామ్నాయ పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలి

**కరపత్రం ఆవిష్కరణ -జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

తెలంగాణ పత్రిక,నల్లగొండ మే 23: ప్రత్యామ్నాయ పంటల సాగు, ప్రకృతి వ్యవసాయం పట్ల జిల్లా రైతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. వరి, పత్తి వంటి సంప్రదాయ పంటలే కాకుండా , కూరగాయలు, పండ్ల తోటలు, , వాణిజ్య పంటలు సాగు చేయడం,ప్రకృతి వ్యవసాయం చేసేలా రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు.శుక్రవారం ఉదయాదిత్య భవన్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు, అభ్యుదయ రైతులు, వ్యవసాయ అధికారులతో రానున్న వానకాలం వ్యవసాయ సాగు సంసిద్ధత పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు క్రమం తప్పకుండా పండించే వరి ,పత్తి వంటి పంటల వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ప్రత్యేకించి వరిలో శ్రమ ఎక్కువ, ఆదాయం తక్కువగా ఉండడం, పంట అమ్మకంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం, అకాల వర్షాల వంటి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకుని జిల్లా రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్ళించాలని, ముఖ్యంగా కంది, కూరగాయలు, పండ్ల తోటలు,అధిక ఆదాయం ఇచ్చే వాణిజ్య పంటలవైపు వారిని మళ్లించాలని తెలిపారు. వీటితోపాటు, ప్రకృతి వ్యవసాయం పై ఎక్కువ దృష్టి కేంద్రీకరించేలా రైతులకు అవగాహన కల్పించాలని, రైతు ఉత్పత్తి సంస్థల ఏర్పాటు, మరింతమంది అభ్యుదయ రైతుల ను తయారు చేయడం పై దృష్టి సాధించాలని కోరారు .ఉద్యాన పంటలు, నూతన వంగడాల సాగుకు సంబంధించి ప్రతి 2 మండలాలను కలిపి ఒక క్లస్టర్ ఏర్పాటు చేసి మార్కెటింగ్ కు ప్రోత్సాహం కల్పించేలా నెలలోపు ప్రతిపాదనలు సమర్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు .ఉద్యాన పంటల సాగు, ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు ప్రభుత్వం తరఫున సబ్సిడీ, డ్రిప్ వంటి సౌకర్యాలను కల్పిస్తామని తెలిపారు. ప్రత్యామ్నాయ పంటలు ,ఉద్యాన పంటలు, కూరగాయల పంటల సాగు, అధిక దిగుబడులు సాధించే అంశాలపై వచ్చేవారం అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు.వ్యవసాయ రంగంలో అద్భుతమైన ఫలితాలు సాధించేందుకు రైతులు, శాస్త్రవేత్తలు,వ్యవసాయ అధికారులు,ప్రభుత్వం సమగ్రమైన ఆలోచనతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని మాజీ శాసనసభ్యులు, కట్టంగూరు రైతు ఉత్పాదక సంస్థ వ్యవస్థాపకులు నంద్యాల నరసింహారెడ్డి అన్నారు. వివిధ రకాల పంటల సాగు, ప్రకృతి వ్యవసాయంలో అద్భుతాలు సాధిస్తున్న అభ్యుదయ రైతులు మరి కొంతమంది అభ్యుదయ రైతులను తయారు చేయాలని, రైతులలో వ్యాపార దృక్పథం పెరగాల్సిన అవసరం ఉందని, రైతులు పండించిన పంటలకు పటిష్ట మార్కెట్ వ్యవస్థ ఉండాలని, మధ్యదళారీ వ్యవస్థ తగ్గాలని అన్నారు. వ్యవసాయంలో ఉత్పాదకత పెరిగి పెట్టుబడి తగ్గేలా చూడాలన్నారు. ప్రతి పంటకు పట్టిష్టమైన మార్కెట్ వ్యవస్థను ఏర్పాటు చేయటమే కాకుండా, సూక్ష్మ పరిశ్రమలు,ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయడం వల్ల రైతులు పండించిన పంటలకు విలువ ఆధారిత సౌకర్యం కలుగుతుందన్నారు. జిల్లాలో గడచిన 10 సంవత్సరాలలో నీటిపారుదల సౌకర్యాలు పెరిగినందున రైతులు వరి వైపు కాకుండా ఇతర ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని కోరారు.చందంపేట అభ్యుదయ రైతు పద్మా రెడ్డి మాట్లాడుతూ సేంద్రియ ఎరువులతో పంటలు పండించడం, సంప్రదాయ పద్ధతిలో భూగర్భ జలాలు పెంచేందుకు కందకాల తవ్వకం, ఉధ్యాన, కూరగాయల పంటల వల్ల గడిచిన 10, 15 సంవత్సరాల నుండి వ్యవసాయంలో తాను అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నానని, గత 14 సంవత్సరాలుగా పంటలకు ఎలాంటి రసాయన ఎరువులు వినియోగించలేదని తెలిపారు.వరి ద్వారా రైతులకు ఎలాంటి లాభం లేదని, అందువలన ప్రత్యామ్నాయ పంటలవైపు రైతులు వెళ్ళవలసిన అవసరం ఉందని, ఇందుకు ప్రభుత్వం అవసరమైన వ్యవసాయ పనిముట్లు, సబ్సిడీ అందజేయాలని కోరారు.ప్రకృతి వ్యవసాయ రైతు మరియు ప్రకృతి వ్యవసాయ జిల్లా స్థాయి కమిటీ సభ్యులు అంజిరెడ్డి మాట్లాడుతూ తాను గడిచిన పది సంవత్సరాల నుండి ఏలాంటి పురుగుమందులు ,ఎరువులు వాడకుండా సాధారణ పంటలతో పాటు, పనస, మామిడి , చెమ్మ వంటి కూరగాయలను పండిస్తున్నానని, రైతు స్వయం సమృద్ధి సాధించడంతోపాటు, ఆరోగ్యం, స్వచ్ఛమైన ,అత్యుత్తమ పోషక విలువలు కలిగిన పంటలను పండించేందుకు తాను ప్రకృతి వ్యవసాయం చేస్తున్నట్లు



తెలిపారు. సహజంగా పండిన పంటలలో సారం ఎక్కువగా ఉంటుందని అన్నారు.కరోనా కారణంగా చావుకు దగ్గరగా వెళ్ళిన తాను హైదరాబాదు నుండి తన సొంత గ్రామానికి వచ్చి ఆవులతో, దేశవాళి విత్తనాలను వినియోగించి ప్రకృతి వ్యవసాయం చేసిన తర్వాత తన ఆరోగ్యం బాగు పడిందని, పత్తి, వరి పంటలను, ఇతర పంటలను సైతం ఎలాంటి రసాయన మందులు వాడకుండా పంటలను పండిస్తున్నానని, తన దగ్గర వినియోగదారులు వంద రూపాయల విలువచేసే వ్యవసాయ ఉత్పత్తులను కూడా 200 ఇచ్చి కొంటున్నారని, వ్యవసాయం ద్వారా జీవన విధానాన్ని మార్చుకునే విధంగా రైతులు,ప్రజలను తయారు చేయాల్సిన అవసరం ఉందని, గత ఐదు సంవత్సరాలలో తాను ఎరువులు పురుగు మందుల పై 10 రూపాయలు ఖర్చు చేయలేదని చండూరు మండలం, జక్కులవారి గూడెం కు చెందిన ప్రకృతి వ్యవసాయ రైతు జక్కుల వెంకటేష్ అన్నారు.వ్యవసాయంపై ఉన్న మక్కువతో వచ్చిన ప్రభుత్వ ఉద్యోగాన్ని సైతం వదులుకొని గ్రామానికి వచ్చి ముందుగా సెమి ఆర్గానిక్ వ్యవసాయం చేస్తూ తర్వాత పూర్తిగా సేంద్రీయ వ్యవసాయంపై దృష్టి సారించానని, మార్కెటింగ్ చేసుకునే అవకాశం ఉన్న ప్రతి రైతు సేంద్రియ వ్యవసాయం చేయాలని నిడమనూరు మండలం, గుంటుపల్లి కి చెందిన రైతు నవీన్ రెడ్డి అన్నారు.

# మద్దిశెట్టికి పంజాబ్ నుండి జాతీయ కార్యవర్గ సమావేశ ఆహ్వానం



సత్తుపల్లి, మే 23, (తెలంగాణ పత్రిక) ఎన్డీఏ కూటమి ఎన్సీపీ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీన పంజాబ్ రాష్ట్రంలో జరిగే జాతీయ కార్యవర్గ సమావేశానికి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు ను ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ దాదా, పార్లిమెంటరీ ఉమెన్స్ ఎంపవర్మెంట్ కమిటీ సభ్యులు , ఎంపీ సునైత్ర పవార్, ఎన్సీపీ పార్టీ యూత్ జాతీయ అధ్యక్షులు ధీరజ్ శర్మ, నేషనల్ జనరల్ సెక్రటరీ యశ్ పవార్, కొందరు ప్రముఖులు హాజరు కానున్నట్లు ఎన్డీఏ కూటమి ఎన్సీపీ పార్టీ తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు తెలిపారు. ప్రత్యేక ఆహ్వానాన్ని పంపిన మహారాష్ట్ర డిప్యూటీ సిఎం అజిత్ దాదాకి మద్దిశెట్టి సామేలు ధన్యవాదాలు తెలిపారు.

# ఆధార్ కేంద్రం లేక అవస్థలు




గుండాల, తెలంగాణ పత్రిక:ఆధార్ కేంద్రం లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఏ సంక్షేమ పథకం పొందాలన్న ఆధార్ కార్డు తప్పనిసరి అంటూ ప్రభుత్వం ప్రతిపాదన పెట్టింది. రాష్ట్ర విభజన, జిల్లాల విభజన లో భాగంగా పేరు, పుట్టిన తేదీ, నూతన ఆధార్ కార్డు తదితర మార్పు చేర్పులకై మండలంలో రెండు మీసేవ కేంద్రాలున్నా ఏ మీ సేవలోను ఆధార్ కేంద్రం లేకపోవడంతో పక్క మండలాలైన మోత్కూర్, తిరుమలగిరి, జనగామ ప్రాంతాలను ఆశ్రయించాల్సి వస్తుంది. సుదూర నుండి ప్రాంతాల నుండి ఇతర మండలాలకు వెళ్లాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాకు మారుమూల ప్రాంతమైన గుండాల మండలానికి ఒక మీసేవ కేంద్రం, ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కును పంపిణి చేసిన అంబటి బాలచందర్ గౌడ్



కొండపాక, మే 23, (తెలంగాణ పత్రిక): సిఎం సహాయానిధి నీరుపేదలకు వరమని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అంబటి బాలచందర్ గౌడ్ అన్నారు. శుక్రవారం కొండపాక మండల కేంద్రానికి చెందిన నల్ల కనకయ్య కు 42000 రూపాయల సిఎం సహాయనిధి చెక్కును ఆయన అందించారు. చెక్కు మంజూరుకు సహకరించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్సీ యాదవ రెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పసుల కుమార్, చెన్న రమేష్, అల్లి రాజు, నల్ల రవి తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలు రోడ్డుకు అడ్డంగా నిలిపితే చర్యలు తప్పవు

**- మణుగూరు తహసిల్దార్ అద్దంకి నరేష్**



పినపాక,,మే 23,(తెలంగాణ పత్రిక)ఇసుక లారీలను రోడ్డు కు అడ్డంగా నిలిపి వాహనదారులకు ఇబ్బంది పెడితే చర్యలు తీసుకుంటావని మణుగూరు తాసిల్దార్ అద్దంకి నరేష్ హెచ్చరించారు. అంబులెన్స్ సైతం దారి లేకపోవడంతో ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాణాపాయం జరిగితే ఏంటని ప్రశ్నించారు. కనీసం అంబులెన్స్ కూడా దారి ఇవ్వడం డ్రైవర్లకు అవగాహన లేదా అన్నారు. ఇటువంటి సంఘటనలు పురావృతం అయితే చూస్తూ ఊరుకోమన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే సహకార సంఘాలకు ధాన్యం కొనుగోలు సెంటర్లు

**- కొనుగోలు సెంటర్లతో రైతులకు మేలు**
**- సన్న వడ్లకు బోనస్ చెల్లించడంలో పెద్దపల్లి టాప్**
**- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**







పెద్దపల్లి, ప్రతినిధి మే 23 ( తెలంగాణ పత్రిక )గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే సింగిల్ విండోలకు దాన్యం కొనుగోలు సెంటర్లను అప్పగించి ఒక వైపు సింగిల్ విండో ల ఆర్థిక పటిష్టతకు, మరోవైపు రైతుల సంక్షేమానికి కృషి చేయడం జరిగిందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. రూ. 2 కోట్ల 50 లక్షల తో నిర్మించినకేడీసీసీబీ సుల్తానాబాద్ బ్రాంచ్ నూతన సొంత భవనాన్ని శుక్రవారం ఎమ్మెల్యే విజయ రమణారావు జిల్లా కేడీసీసీబీ అధ్యక్షులు కొండూరు రవీందర్ రావు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, 2012 లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో పౌరసరఫరాల శాఖ మంత్రిగా శ్రీధర్ బాబు ఉన్నప్పుడు మొట్టమొదటిసారిగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సింగిల్ విండోలకు కొనుగోలు సెంటర్లను అప్పగించడం జరిగిందన్నారు. నాటి నుండి వాటిని విస్తరించి గ్రామ గ్రామాన రైతులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. వీటితో రైతుల కష్టాలు గట్టెక్కి ధాన్యాన్ని అమ్ముకోవడం సులభతరం అయిందన్నారు. ఇందులో కేడీసీసీబీ అప్పటి అధ్యక్షుడుగా కూడా ఉన్న రవీందర్రావు గారు కూడా ముఖ్య భూమిక పోషించారని తెలిపారు. రైతుల సంక్షేమానికి తాను మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఇందులో భాగంగా ఎలాంటి కటింగులు లేకుండా వడ్లు కొనుగోలు చేయడంలో పెద్దపల్లి నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రంలోనే అగ్ర భాగాన నిలవడం తనకు ఎంతో గర్వంగా ఉందన్నారు. అలాగే, పెద్దపల్లి నియోజకవర్గంలో రూ .60 కోట్లను సన్న వడ్లకు బోనస్ గా రైతులకు చెల్లించి రాష్ట్రంలోని ముందు ఉండడం జరిగిందని చెప్పారు.సింగిల్ విండోలకు సోలార్ యూనిట్లు కేడీసీసీబీ అధ్యక్షులు రవీందర్రావు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో తొలిసారిగా పెద్దపల్లి జిల్లాలో పిఎసిఎస్ లకు ప్రభుత్వం సోలార్ యూనిట్లు మంజూరు చేయడం ఎంతో సంతోషకరమని కేడీసీసీబీ అధ్యక్షుడు కొండూరు రవీందర్రావు అన్నారు. రైతుల సంక్షేమానికి తమ బ్యాంకు అభివృద్ధికి సింగిల్ విండోల అభివృద్ధికి ఎమ్మెల్యే విజయ రమణారావు ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. ఇందులో భాగంగా పెద్దపల్లి నియోజకవర్గంలో రెండు, మంథని, రామగుండంలో ఒకటి చొప్పున సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి చేయడం జరుగుతుందని, ఈ ఉత్పత్తుల ద్వారా ఆయా సింగిల్ విండోలు ఆర్థికంగా లాభాలు గడిస్తాయన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, కేడీసీసీబీ డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, సీఈఓ సత్యనారాయణరావు, జిల్లా డైరెక్టర్లు, వివిధ సింగిల్ విండోల చైర్మన్లు, కార్యదర్శులు, బ్యాంకు మేనేజర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిరి మహేందర్, డి. దామోదర్ రావు, వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, రైతులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బారి వర్షలతో ఐకేపి సెంటర్లను తనిఖీ చేసిన తాసిల్దార్ శ్రీకాంత్





మే 23 ( తెలంగాణ పత్రిక) మెదక్ డివిజన్ :చేగుంట మండలంలోని వివిధ గ్రామాల రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తరపున చర్యలు తీసుకుంటామని చేగుంట తాసిల్దార్ శ్రీకాంత్ అన్నారు.. మండలంలోమొత్తం 27ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 23 ధాన్యం కొనుగోలు సెంటర్లలో కొనుగోలును పూర్తిగా ముగించినట్లు తాసిల్దార్ శ్రీకాంత్ తెలిపారు. శుక్రవారం నాడు చేగుంట మండల కేంద్రంలో ఉన్న చందాయిపెట్, మక్కారాజ్ పెట్, వడియారం,ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అకస్మాత్తుగా తనిఖీ చేసి ముందుగా వరి ధాన్యం సెంటర్లలో కొనుగోలు ప్రక్రియను స్వయంగా పరిశీలించి తేమ శాతం వచ్చిన ధాన్యన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ట్యాగ్ చేసిన వరి ధాన్యాన్ని రైస్ మిల్లులకు త్వరగా తరలిస్తున్న తీరును వరి కొనుగోలు సెంటర్ల నిర్వాహకులను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీకాంత్ మాట్లాడుతూ చేగుంట మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు లో గణనీయమైన వృద్ధి దిశగా ముందుకు సాగుతున్నట్లు వారు చెప్పారు.శుక్రవారం వరకు మండలంలో 1.60 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, మెదక్ జిల్లాలో మన మండలమే అత్యధికంగా కొనుగోలు, చేసిందని వారు అన్నారు నాలుగు ఐదు రోజుల నుండి అధిక వర్షాలను పడడంతో దాని దృష్టిలో పెట్టుకుని గడిచిన వారం రోజుల్లో కొనుగోలు కేంద్రాల ద్వారా మొత్తం ధాన్యాన్ని తరలించడానికి లారీలను అదనంగా సమకూర్చుకొని ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలని పిపిసి ఇంచార్జ్ లకు ఆదేశించారు మండలంలో మొత్తం 27 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 23 ధాన్యం కొనుగోలు సెంటర్లలో కొనుగోలను పూర్తిగా ముగించినట్టు తెలిపారు, కేవలంబి కొండాపూర్ గ్రామంలో వరి కోత కొంచెం ఆలస్యమైనందున అక్కడ కూడా రేపటిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు,రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం తరపున అన్ని చర్యలు తీసుకుంటూ మండలం లో కొనుగోలు ప్రక్రియ పూర్తి చేస్తామని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని మరియు రైతులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తాసిల్దార్ శ్రీకాంత్ తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏపియం శకుంతల లక్ష్మి నర్సమ్మ, ఆర్ఐ సాయి సంతోష్, సిబ్బంది స్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# ఇంద్రవెల్లి లో నాన్ ట్రైబ్స్ పై కావాలనే కేసులు నమోదు చేస్తూ బెదిరింపులకు, బ్లాక్ మెలింగ్ పాల్పడుతున్న ఇద్దరు నిందితులు

**- ఉట్నూర్ సీఐ జి మొగిలి**



తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ–మే 23 :–ఉట్నూర్ ఐటిడిఏ పరిధిలో నివసిస్తున్న నాన్ ట్రైబ్స్ సాధారణంగా బాండ్ పై క్రయవిక్రయాలను నిర్వహిస్తూ ఉంటారు, ఇది చట్ట విరుద్ధం అయినా నివాసానికి, గ్రామ మండల అభివృద్ధికి అందరి సమిష్టి కృషి తోడుపడుతుందని సమాజంలో ఉన్న వాస్తవం. ఈ సందర్భంలో చట్టంలో ఉన్న లొసుగులను వాడుకొని ఇంద్రవెల్లి మండల కేంద్రంలో నివసిస్తూ, ఇళ్లను మరియు వాణిజ్య సముదాయాలను నిర్మించుకుంటున్న నాన్ ట్రైబ్స్ పై ఐటిడిఏ ద్వారా నోటీసులను పంపించి, వాటిని రాజీ కుదుర్చుకుంటానని తెలుపుతూ, వారి వద్ద నుండి అక్రమంగా డబ్బులను వసూలు చేస్తున్న ఇద్దరిపై ఆదిలాబాద్ జిల్లాలోని ఇంద్రవెల్లి మండలం నందు కేసు నమోదు అయిందని ఉట్నూర్ సీఐ జి మొగిలి తెలిపారు. వివరాలలో ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని అడవు చంపదరావు ఫిర్యాదు మేరకు 2023 సంవత్సరంలో ఐటీడీఏ నందు మెస్రం ఆనందరావు మరియు గవందే బిపిన్ కుమార్ విపిన్ లు ఐటిడిఏ ఏజెన్సీ ఏరియా నందు ఆడావు చెంపత రావు నిర్మించిన వాణిజ్య నిర్మాణాన్ని పై ఐటిడిఏ కోర్టు నందు ఫిర్యాదు నమోదు చేయగా, ఈ సందర్భంలో ఇరువురు నిందితులు అడవు చెంపత రావు ను కలిసి ఫిర్యాదును వెనక్కి తీసుకుంటామని తెలియజేస్తూ వారి వద్ద నుండి రెండు లక్షల వసూలు చేయడం జరిగిందని, అదేవిధంగా ఇంద్రవెల్లి పబ్లిక్ స్కూల్ యజమాని వద్ద అదే సంవత్సరం రెండు లక్షల వసూలు చేయడం జరిగిందని దర్యాప్తులో తేలిందని సిఐ గారు తెలిపారు. ఈ ఇరువురు నిందితులు ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న నాన్ ట్రైబ్స్ అందరూ కలిసి 20 లక్షల ను తనకు ఇవ్వాలని లేనియెడల ఐటీడీఏ నందు కేసులు నమోదు చేస్తానని బెదిరింపులకు పాల్పడడం జరిగిందని తెలిపారు. మెస్రం ఆనందరావు ఇంద్రవెల్లి ప్రాంతంలోని మరికొంతమందికి నాన్ ట్రైబ్స్ కు నోటీసులను పంపడం జరిగిందని విచారణలో తేలింది అని తెలిపారు. వీరిపై ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్ నందు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్టు తెలిపారు. వీరి ఇరువురిని గురువారం అరెస్టు చేసి జిల్లా జైలుకు జ్యూడిషియల్ రిమాండ్ కు పంపడం జరిగిందని తెలిపారు. ఈ అరెస్టు ఇంద్రవెల్లి ఎస్సై సాయన్న, సిబ్బంది సమక్షంలో జరిగింది. జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాల సమాచారం పైన, లేదా అక్రమాలు, అన్యాయం జరిగిన సమాచారం కైనా, ఫిర్యాదులకైనా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్రత్యేకంగా ప్రారంభించిన మెసేజ్ యువర్ ఎస్పీమొబైల్ నెంబర్ 8712659973 కి సమాచారం అందించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- జూన్ 27 వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం**
**- కోనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన జాగ్రత్తలు పాటించాలి**
**- భారీ వర్షాల నేపథ్యంలో పాటించాల్సిన అప్రమత్తత పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి, ప్రతినిధి మే 23 ( తెలంగాణ పత్రిక) రానున్న 3 రోజులు నుంచి 4 రోజులపాటు పెద్దపల్లి జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షశుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా మన పెద్దపల్లి జిల్లాలో జూన్ 27 వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు, ధాన్యం కొనుగోలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు. రైతులు భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, విక్రయించని ధాన్యం భద్రపర్చుకోవాలని, వాతావరణంలో వస్తున్న మార్పులను గమనిస్తూ ఉండాలని, వర్షాలు కురిసే నేపథ్యంలో ధాన్యం తడువకుండా టార్పాలిన్ కవర్లు కప్పాలని కలెక్టర్ తెలిపారు.

## వెంపల్లి లో ఘనంగా గంగమ్మ బోనాలు..



మల్లాపూర్ మే 23 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని వేంపల్లి లో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం గంగమ్మ తల్లి కి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా గంగపుత్ర సంఘం అధ్యక్షుడు రోడ్డు రాజు మాట్లాడుతూ ప్రతి యేడు గంగమ్మా తల్లికి బోనాలు సమర్పించడం ఆనవాయితని అన్నారు. మహిళలు మంగళహారతులతో తరలిరాగా, గంగపుత్రుల సంప్రదాయ వృత్తి కి సంబంధించిన గొళ్లెం విన్యాసాలతో ఊరేగింపు గా గంగమ్మ ఆలయానికి తరలివెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. పాడి పంటలు సమృద్ధిగా కలగాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం సభ్యులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మిస్టరీ వీడినా భద్రు హత్య కేసు...

### - తామే హత్య చేశామంటూ ఒప్పుకొని, పోలీస్ స్టేషన్ లో లొంగిపోయిన నలుగురు నేరస్తులు



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మే 23. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని తేజావత్ పంతుల్య తండా, ఆమ్లెట్ ఆఫ్ గుండెంగా గ్రామానికి చెందిన తేజావత్ నీల, భర్త: బద్రు, మహిళా ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసుతో పాటు, కొంతమంది అనుమానితులపై కేసు నమోదు చేశారు. తధానంతరం మే 22 తారీఖున గూడూరు పోలీస్ స్టేషన్ కు తేజావత్ వీరేందర్, తండ్రి: అమృ వచ్చి తేజావత్ బద్రును చంపింది మేమేనని, అట్టి నేరాన్ని ఒప్పుకొని సీఐ సూర్య ప్రకాష్ ముందు లొంగిపోయారు. అట్టి నేరంపై విచారణ జరిపి, మృతదేహాన్ని పడవేసిన భావి నుండి స్వాధీనపరుచుకొని, పంచనామ నిర్వహించి రక్తసంబంధీకులకు అప్పగించారు. తదానంతరం నిందితుడు తేజావత్ వీరేందర్ తన అవసరం నిమిత్తం బద్రు వద్ద 50 వేల రూపాయలు అప్పుగా తీసుకున్నాడని, అట్టి డబ్బులు తిరిగి ఇవ్వమని బద్రు పదేపదే అడగడమే కాకుండా, వీరేందర్ తన చెల్లి పెళ్లి కోసం అమ్ముకున్న భూమిలో, గుంటన్నర భూమిని దున్నుకొని, చెల్లి పెళ్లి కాకుండా అడ్డుపడుతున్నాడనే నెపంతో, బద్రుపై పగ పెంచుకొని ఇట్టి విషయాన్ని తేజావత్ సురేష్ తో చెప్పగా, సురేష్ ను కూడా గతంలో అతని భూమి విషయంలో తీవ్ర ఇబ్బందులకు గురి చేశాడని, బద్రుని ఇద్దరం కలిసి చంపాలని పథకం వేసుకున్నారు. సురేష్ పథకం ప్రకారం తేజవత్ కిషన్, బాదావత్ ఈర్యతో కలిసి మే 20 సాయంత్రం సుమారు 8 గంటల ప్రాంతంలో, గుండెంగా గ్రామ శివారులోని ఎస్.ఆర్.పి.ఎస్. కెనాల్ కాలువ కల్వర్టు మీద కలిసి మందు పార్టీ చేసుకొని, ఫుల్లుగా బద్రుకి మందు తాగించి, ముందుగా వారు అనుకున్న పథకం ప్రకారం తేజావత్ కిషన్, ఇది మంచి అవకాశం అని, ఇప్పుడు వస్తే అనుకున్న పనిని త్వరగా ముగించుకోవచ్చని సమాచారం ఇచ్చాడు. సురేష్, వీరేందర్ కి ఇప్పుడు అంతా రెడీగా ఉంది. నీవు వెళ్లి పని ముగించుకుని రా, మిగతాది మేమంతా చూసుకుంటామని సమాచారం ఇవ్వడంతో, తేజావత్ వీరేందర్ కెనాలపై కూర్చొని తాగుతున్న బద్రుని, వెనుక నుండి తనతో



తెచ్చుకున్న టవల్ తో, మెడ చుట్టూ గట్టిగా బిగించి, ఊపిరి ఆడకుండా చేశాడు. వెంటనే కిషన్ కాళ్లు పట్టుకొని ఉండగా, ఈర్యా ఇటుగా ఎవరు రాకుండా కాపు కాశాడు. బద్రుని చంపిన తర్వాత కిషన్, వీరేంద్రులు కలిసి పక్కనగల బావిలో పడవేసి, అదేవిధంగా అతనికి సంబంధించిన ద్విచక్ర వాహనాన్ని కూడా బావిలో పడవేసి, తేజావత్ వీరేందర్, తేజావత్ కిషన్, తేజావత్ సురేష్, బాదావత్ ఈర్యా లు గుట్టు చప్పుడు కాకుండా వెళ్ళిపోయారని గూడూరు పోలీస్ అధికారులు తెలిపారు.

## అకాల వర్షాలతో మామిడి తోట పండ్లు రాలి పోయి నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### - ఏ ఐ. కే ఎస్ . నాయకులు బి వెంకటేష్

వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక మే 23 అమరచింత మండలంలోని ధర్మాపూర్ గ్రామంలో తెలంగాణ రైతు సంఘం ఏ ఐ కే ఎస్ సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కోశాధికారి బి వెంకటేష్ మాట్లాడుతూ రైతులకు సీజన్ ప్రారంభమవుతున్న తరుణంలో అన్ని రకాల ఎరువులను రైతులకు అందుబాటులోకి తెచ్చి రైతులకు కావలసిన ఎరువులు నాన్యమైనవి తీసుకువచ్చి పెరిగిన ధరలను తగ్గించి ఎరువులు సరపర చేయాలని కోరారు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసిన వడ్ల డబ్బులు రైతుల ఖాతాలోకి జమచేసి రైతులకు ఇబ్బంది కాకుండా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు రాబోయే రోజు ల్లో రైతంగ సమస్యల పరిష్కారం కోసం గ్రామ మహాసభల నుండి అఖిలభారత మహాసభల వరకు ఏఐకేఎస్ సభలు నిర్వహించి చర్చించి రైతంగా పోరాటాలను ముందుకు తీసుకెళ్తామని కోరారు మరియు రైతు



సంఘం గ్రామ కమిటీ వేయడం జరిగింది గ్రామ కార్యదర్శిగా మన్యం అధ్యక్షులుగా బాలు మొత్తం తొమ్మిది మందితో కమిటీ వేయడం జరిగింది సమావేశంలో చేనరాయుడు రాములు దేవేందర్ మహేందర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు

## పదోన్నతులు పోలీస్ లకు మరింత బాధ్యతను పెంచుతాయి

### - బోయినిపల్లి పోలీస్ స్టేషన్ లో ఏ ఎస్ ఐ గా విధులు నిర్వహిస్తున్న మోతీరాం కు ఎస్ ఐ గా పదోన్నతి

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మే, 23)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తూ ఎస్.ఐ గా పదోన్నతి పొందిన మోతీరం(బోయినిపల్లి ఏ ఎస్ ఐ) ని అభినందించి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఐపీఎస్ ఈసందర్భంగా ఎస్పి,మాట్లాడుతూ....పోలీస్ శాఖలో పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయని అన్నారు, పదోన్నతులు పొందిన పోలీస్ సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు. పోలీసు శాఖలో క్రమశిక్షణతో బాధ్యతగా విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించే ప్రతి





ఒక్కరికీ తగిన గుర్తింపు,ప్రత్యేకత మర్యాదలు లభిస్తాయని తెలియజేశారు.

## హరితహారాన్ని నిలిపివేయండి...

### -ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా కాపాడండి.

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మే, 23) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలో అలాగే ఇతర ప్రాంతాలలో కూడా, అనేక చోట్ల రోడ్ల వెంబడి హరితహారం కార్యక్రమంలో భాగంగా చెట్లను నాటి, తిరిగి అవి పెరిగి పెద్దదైన సందర్భంలో అవే చెట్లను విద్యుత్ సంస్థ శాఖ వాళ్ళు కరెంటు తీగలకు అడ్డు తగులుతున్నయని కారణాలతో పూర్తిగా మిషన్ల ద్వారా కొట్టి వేయడం జరుగుతుంది. ప్రభుత్వాలు హరితాహారం కార్యక్రమాన్ని ప్రభుత్వ భూములలో, మైదాన ప్రాంతాలలో, అడవి ప్రాంతాలలో, కాల్వ గట్టు ప్రాంతాలలో పెట్టాల్సిన చెట్లను ఇలా రోడ్ల వెంబడి పెట్టడం వల్ల ఒకపక్క ఈదురు గాలుల బీభత్సంతో, నేలకు ఓరుగు తున్నాయి. మరో పక్క, గొర్లు, మేకలు, ఎడ్ల పాలవుతున్నాయి. మరోపక్క గ్రామీణ ప్రాంత రైతులకు అవగాహన లేక వారి భూమిలో పత్తి పండించిన తథానంతరం, ఆ పత్తి పోరకను రోడ్లకు అనుకొని ఉన్న చెట్ల వద్దకు ఆ , పొరకను కుప్పలుగా వేసి, తగలబెట్టడం జరుగుతుంది. దీనివల్ల ఒకపక్క పర్యావరణం, మరోపక్క ప్రజాధనం చెట్లు నాటిన రూపం లో,దుర్వినియోగం పాలవుతుంది. ప్రభుత్వాలకు ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా ఎలా ఖర్చు పెట్టాలి అనేది చిత్తశుద్ధి లేకపోవడం వల్ల రాజుల పైసా రాళ్లపాలు అన్నట్టు, ప్రజలు అనేక



రకాలుగా కష్టనష్టాలకు ఓర్చి ప్రభుత్వాలకు పన్నుల రూపంలో ఆదాయం కల్పిస్తే మరియు ప్రభుత్వాలు ఆ ప్రజాధనాన్ని ఏ పద్ధతిలో ఖర్చు పెట్టాలో సామాజిక స్పృహ లేకపోవడం చాలా బాధాకరమైన విషయం. ప్రతి సంవత్సరం హరితహారం కార్యక్రమం పేరిట వందల కోట్ల రూపాయలు హరితహారం కార్యక్రమం రూపంలో దుర్వినియోగం పాలవుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించి ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వాల మీద ఉంది కాబట్టి ఆ దిశగా వ్యవహరించాలని మండల సిపిఎం పార్టీ కన్వీనర్, గురజాల శ్రీధర్ డిమాండ్ చేయడం జరుగుతుంది..

## మొక్కలే మానవ మనుగడకు జీవనాధారం

### -మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్.

రాయికల్ మే 23(తెలంగాణ ప్రతిక): మానవ మనుగడ సవ్యంగా సాగాలంటే మొక్కలే జీవనా ధారం అని మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ అన్నారు. శుక్రవారం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అమృత్ 2.0 కార్యక్రమంలో భాగంగా ఉమెన్ ఫర్ ట్రీస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,చెరువు కట్టలపై,చెరువు కింద విరివిగా మొక్కలు నాటాలని,వాటి సంరక్షణ బాధ్యత మహిళా సంఘాల సభ్యులు తీసుకోవాలన్నారు. రానున్న వర్షకాలంలో మొక్కలను నాటి పచ్చదనంతో విరజిల్లేలా చూడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరం తీసుకుందామని అన్నారు.అనంతరం మెప్మా ఆర్పిలకు మొక్కలు



నాటే కిట్లను అందించారు.మెప్మా డీఎంసీ సునీత,సిఓ శరణ్య, మెప్మా ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ పట్టణ ఎన్ హెచ్ ఆర్ సి ఆధ్వర్యంలో ముఖ్య సమావేశం

### - హాజరైన రాజన్న సిరిసిల్ల జిల్లా చైర్మన్.

వేములవాడ, మే,23, తెలంగాణ పత్రిక.వేములవాడ పట్టణ ఎన్ హెచ్ ఆర్ సి(నేషనల్ హ్యూమన్ రైట్స్) కమిటీ రాజన్న సిరిసిల్ల జిల్లా చైర్మన్ శ్రీ మిట్టపల్లి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా వచ్చిన సందర్భంగా, వేములవాడ పట్టణ ఎన్ హెచ్ ఆర్ సి వేములవాడ మండల చైర్మన్ శ్రీ తంగళ్ల గణేష్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశం లో జిల్లా కమిటి సభ్యులు, మండల సభ్యులు చైర్మన్ నీ శాలువాల తో సత్కరించారు. 24/5/2025 రోజున రాష్ట్ర చైర్మన్ మరియు కమిటీ సభ్యులు వస్తున్నా నేపథ్యం లో కార్యాచరణ గురించి మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న వైస్ చైర్మన్



కోయల్ కార్ మహేష్, విజయ్, సాయినాథ్, వెంకట్ సాయి, మహిపాల్, రమేష్, మధు, తదితరులు ఉన్నారు.

## మహాత్మా బసవేశ్వరుని విగ్రహావిష్కరణ...



సంగారెడ్డి కాంసెన్సీ (తెలంగాణ పత్రిక )మే 23జహీరాబాద్ వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విశ్వగురు మహాత్మా బసవేశ్వరుని కంస్య విగ్రహనీ ఆవిషకరించ్చిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు వీరశైవ లింగాయత్ ముద్దుబిడ్డ శ్రీ సురేష్ షెత్కర్ గారిచే ఆవిష్కరించబడిన కాంస్య విగ్రహానికి కృషిచేసిన జహీరాబాద్ లింగాయత్ సమాజ్ అధ్యక్షులు రాజశేఖర్ షెట్కార్ ప్రధాన కార్యదర్శి సుభాష్ మరియు వారి కార్యవర్గ సభ్యులకు జిల్లా తరపున శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సమాజ సభ్యులు అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు గౌరవాధ్యక్షులు శూలగంటి సిద్దేశ్వర కార్యనిర్వాహక అధ్యక్షులు పట్లోళ్ల చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శి కొంకా రాజేశ్వర్ కోశాధికారి పట్లోళ్ల సంతోష్ పాటిల్ సదాశివపేట సమాజం అధ్యక్షులు గాంధీగే రాజు సిందిర్ కేర్ సతీష్ జిల్లా సలహాదారులు సిహెచ్ బసవరాజ్ అనిమిశెట్టి జయప్రకాష్ శివప్రసాద్ ఉపాధ్యక్షులు వీర మహేందర్ అవాంఛ సుధాకర్ చంద్రశేఖర్ ఠాగూర్ శివరాజ్ జిల్లా యువజన అధ్యక్షుడు మల్లికార్జున్ నవీన్ నాగరాజు సంతోష్ రవి ప్రవీణ్ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి గౌరై గట్టు శారద వినయ పాటిల్ వీరమని వసంత అన్నపూర్ణ ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని పట్టణ మండల సభ్యులందరూ పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ జహీరాబాద్ సమాజం వారు ధన్యవాదాలు తెలియజేశారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి...

రాయికల్ మే23(తెలంగాణ ప్రతిక):జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని మూటపల్లి భూపతిపూర్ గ్రామాలలో తూకం జరిగిన ధాన్యం సంచులు నిలువ ఉండడంతో విషయం తెలుసుకున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను మాజీ మంత్రి జీవన్ రెడ్డి పరిశీలించారు . అకాల వర్షాలతో వాహనాల ఇబ్బంది కాని తూకం సమస్య ఏర్పడడంతో వెంటనే కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యాన్ని పరిశీలించి అధికారులతో మాట్లాడి వాహనాల సమస్యని పరిష్కరించి అకాల వర్షం ఉంది కాబట్టి వెను వెంటనే ధాన్యం తూకం వేసి లోడ్ చేయాలని సెంటర్ సిబ్బందికి సూచించారు. గత సంవత్సరం ఈ సమయానికి 3,50,000 మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరణ కాగా ఈ సంవత్సరం 4,00000 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరిగింది అని తెలిపారు. గతంలో కన్న మెరుగు ఉంది అని అన్నారు వడ్లు పట్టడం కటింగ్ లాంటి కోతలు లేవు అని అన్నారు. గతంలో 5 కిలోల వరకు కోతలు పెట్టారు అని



అన్నారురైతులు ఎవరు అధైర్య పడవద్దని ప్రభుత్వం తడిచిన ధాన్యం ప్రతి గింజ కొనుగోలు చేస్తుంది ఇప్పటికే సంబంధిత జిల్లా కలెక్టరేట్ అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది ఎక్కడ సమస్య ఉన్న ఆ సమస్యను పరిష్కరించపడేలా చూస్తానని మాజీ మంత్రి తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజిరెడ్డి,మహీపాల్ రెడ్డి, రైతు తదితరులు ఉన్నారు.

# " ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలి..




**- అడిషనల్ కలెక్టర్ వి.విక్టర్**

ఎల్లారెడ్డి, మే23(తెలంగాణ పత్రిక):వరిధాన్యం కొనుగోలు చేసిన వెంటనే మిల్లులకు తరలించాలని, వర్షాల నుంచి ధాన్యం తడవకుండా టార్పలిన్లతో భద్రపరచాలని అడిషనల్ కలెక్టర్ వి.విక్టర్ అధికారులను ఆదేశించారు.సదాశివనగర్ మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి,కుప్రియల్ గ్రామాల్లో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.వర్షాలు పడే అవకాశం ఉన్నందున,ధాన్యం తడిపోయే ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ధాన్యంలో తేమ శాతం 17శాతానికి చేరగానే వెంటనే సంచుల్లో నింపి,లారీలలో లోడ్ చేసి మిల్లులకు తరలించాలని,వర్షాలు వచ్చినపుడు వాహనాలు వచ్చే వరకు సంచులను టార్పాలిన్లతో కప్పి సురక్షితంగా ఉంచాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గంగసాగర్,ఏపిఎం రాజారెడ్డి తదితరులు ఉన్నారు.

# గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ చందానగర్ సర్కిల్ కార్యాలయ ముట్టడించిన, యం సి పి ఐ (యు)..

**- నాయనమ్మ కుంట వాకింగ్ ట్రాక్ ఎత్తు తగ్గించాలి..**
**- ఓంకార్ నగర్ వాసులను వరద ముంపు నుండి రక్షించాలి..**
**- యం సి పి ఐ (యు ) ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి కార్యాలయం ముందు ధర్నా..**






రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, మే 23, ( తెలంగాణ పత్రిక)చందానగర్ సర్కిల్ కార్యాలయం ముందు ఓంకార్ నగర్ వాసుల సమస్యలను పరిష్కరించాలని ధర్నా యం సి పీ ఐ (యు ) మియాపూర్ డివిజన్ కార్యవర్గ సభ్యులు జి లలితా అధ్యక్షతన జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి యం సి పీ ఐ( యు) గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్ మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ పరిధిలోని ఓంకార్ నగర్ లో వెనుకబడిన వర్గాలు నిరుపేదలు గత 25 సంవత్సరాల నుండి ఇండ్లు నిర్మించుకొని ఆ సౌకర్యాలతో ఎలాంటి మౌలిక సదుపాయ లేకుండా గుంటలు తొవ్వుకొని నీరు త్రాగి అనారోగ్య బారిన పడుతున్నారు అయినా కనీసం మౌలిక సదుపాయాలు కల్పించలేని ప్రభుత్వాలు హైటెక్ సిటీకి ఆమడ దూరంలో ఉన్న ఈ పేద ప్రజలకు పట్టించు కొనే నాధుడు లేకుండా పోయారు. స్థానిక కార్పొరేటర్ పేద ప్రజల ఓట్లు అవసరమే తప్ప వాళ్ళ అభివృద్ధికి ఎలాంటి చర్య తీసుకోకుండా బడుగు బలహీన వర్గాల సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారు నాయనమ్మ కుంట చెరువు అభివృద్ధి పేరుతో వాకింగ్ ట్రాక్ నిర్మిస్తామని చెబుతూ చెరువు కట్టను తమ ఇష్టానుసారంగా మలుపుతూ పక్కనే ఉన్న ఆక్రమణదారులకు వంత పాడుతూ వారికి అనుకూలంగా చెరువు కట్టను మలుపులు తిప్పడంతో పేద ప్రకజలకు శాపంగా మారింది భారీ గా మట్టి ఎత్తు పోయడం వలన పక్కనే ఉన్న ఓంకార్ నగర్ వర్షం వచ్చినా మునిగిపోయి ఇండ్లలో వస్తున్నాయి. ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకుండా ఓంకార్ నగర్ డ్రైనేజ్ సమస్యను పరిష్కరించకుండా చెరువు కట్ట ఎత్తు పెంచడం వలన ఇవన్నీ సమస్యలు తలెత్తుతున్నాయి ఈ సమస్య పలుసార్లు కార్పొరేటర్ మరియు అధికారుల దగ్గరికి తీసుకెళ్లిన పట్టించుకోలేదు కాబట్టి ఈ రోజు యంసిపీఐ (యూ) మియాపూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జోనల్ కమిషనర్ ఎదురుగా మరియు చందానగర్ సర్కిల్ 21 కార్యాలయం ఎదురుగా బస్తీ వాసులతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది సమస్య పరిష్కరించకపోతే భవిష్యత్తులో ప్రజా ఆందోళన ద్వారానే అధికారులు మరియు రాజకీయ నాయకుల మెడలు వంచి పనులు చేపిస్తామని అన్నారు. చందానగర్ సర్కిల్ 21 డిప్యూటీ కమిషనర్ ని కలిసి సమస్య వివరించగా వారు సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలోయం సి పి ఐ( యు)మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్, మియాపూర్ డివిజన్ సహాయ కార్యదర్శి పల్లె మురళి, పార్టీ గ్రేటర్ నాయకులు అంగడి పుష్ప, దీ విమల, డివిజన్ నాయకులు శివాని, జంగయ్య, ఇషాక్, బస్తీ వాసులు పాల్గొన్నారు..

# సి ఆర్ పి బాస్కర్ కుటుంబానికి ఆర్థిక సహాయం



నర్సంపేట మే 23 (తెలంగాణ పత్రిక) ఇటీవల అకాల మరణం పొందిన దుగ్గొండి సిఆర్పి భాస్కర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఉపాధ్యాయ బృందం: దుగ్గొండి మండలంలో గత 14 సంవత్సరాలుగా సిఆర్పి విధులు నిర్వహించి ఇటీవల కాంట్రాక్టు ఉపాధ్యాయునిగా నియామకం పొందిన గంగారపు భాస్కర్ ఇటీవల గుండెపోటుతో అకాల మరణం పొందిన సందర్భంలో దుగ్గొండి మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది, సిఆర్పిలు అందరూ కలిసి 2.50 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కూతురు పేరు మీద పిక్స్డ్ డిపాజిట్ చేసిన పత్రాలను శుక్రవారం రోజు దుగ్గొండి మండల విద్యాశాఖ అధికారి ఎస్ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఇవ్వనైనది. ఇట్టి కార్యక్రమంలో పిఆర్టియు టీఎస్ దుగ్గొండి మండల శాఖ అధ్యక్షులు పోలోజు బిక్షపతి, ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ వీరన్న, అసోసియేట్ అధ్యక్షులు పరుపాటి సుధాకర్ రెడ్డి, రఘు, మండల కార్యదర్శి భానుమూర్తి , డిటిఎఫ్ బాధ్యులు శ్యాం ప్రసాద్,ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి,ఎంఐఎస్ కోఆర్డినేటర్ గీత, సిఆర్పిలు చొప్పరి శోభన్ బాబు, సరిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# మహానీయుల ఆశయాలను భావజాలాన్ని గ్రామాల్లో ప్రజలకు తెలియజేయాలి

**- గ్రామాల్లో అంబేద్కర్ సంఘాలను బలోపేతం చేయాలి**
**- రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య**



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మే,23 (తెలంగాణ పత్రిక):దేశ వ్యాప్తంగా దళితులపై మహిళలపై జరుగుతున్న సంఘటనలు అరికట్టుటలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనాయని వాటిని ఎదుర్కోవడానికి మరియు అంబేద్కర్ తో పాటు మహానీయుల ఆశయాలను భావజాలాన్ని ముందుకు తీసుకెళ్లడానికి అంబేద్కర్ యువజన సంఘాలను బలోపేతం చేయాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య అన్నారు. గురువారం రోజున జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళ పెల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు మంగళ పెల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య మాట్లాడారు .భారత దేశంలోని అన్ని వర్గాల ప్రజల చీకటి బ్రతుకులో వెలుగులు నింపిన మహానీయుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అన్నారు. దేశంలో ఉన్నత చదువులు చదివిన ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారు అంటరాని తనం ను ఎదుర్కోని పట్టుదలతో భవిష్యత్తు తరాల ప్రజల కోసం సమాన హక్కులను కల్పిస్తూ అందరికీ స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం రిజర్వేషన్లు ఓటు హక్కును కల్పించారన్నారు. పల్లెల్లో ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ తో పాటు మహనీయుల ఆశయాలను సిద్ధాంతాలను ఆలోచనలు ప్రజలకు తెలియ పరువాలని అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 31 వరకు గ్రామ గ్రామాన అంబేద్కర్ యువజన సంఘాలను ఏర్పాటు చేసి బలోపేతం చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో అంబేద్కర్ యువజన సంఘం చిట్యాల మండల కోశాధికారి కనకం తిరుపతి జిల్లా నాయకులు బండార్ రాజు, దొమ్మటి ఓదెలు, బొచ్చు నరసయ్య, సంపత్, సదానందం, భూమి రెడ్డి, సుమంత్, తదితరులు పాల్గొన్నారు

# గంగమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి...



రాయికల్ మే23(తెలంగాణ ప్రతిక):జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలో గంగమ్మ ఆలయంలో బోనాల పండుగ సందర్భంగా గంగమ్మ తల్లిని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి రాజి రెడ్డి , నాయకులు మహేందర్ గౌడ్ మహిపాల్ రెడ్డి హనుమన్లు, రాజిరెడ్డి, మహేష్, నర్సయ్య, గంగపుత్ర సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# తడిసిన ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ గా పరిగణించి కొనుగోలు చేయండి...

**- వరంగల్ జిల్లా కలెక్టర్ ను ఆదేశించిన సివిల్ సప్లై కమిషనర్...**
**- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అభ్యర్థన మేరకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలతో ఉత్తర్వులు..**


GOVERNMENT OF TELANGANA
CIVIL SUPPLIES DEPARTMENT

నర్సంపేట మే 23 (తెలంగాణ పత్రిక) నర్సంపేట నియోజకవర్గంలో గత నాలుగైదు రోజులుగా కురిసిన వర్షానికి 4 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం తడిసిందని, తడిసిన ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ గాం పరిగణించి ప్రభుత్వం కొనుగోలు చేయాలని గురువారం ఉదయం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పౌరసరఫరాలు శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలిసి విన్నవించారు.వెంటనే సానుకూలంగా స్పందించిన మంత్రి వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని సివిల్ సప్లై కమిషనర్ ని ఆదేశించడంతో కమిషనర్ నర్సంపేట తో పాటు వరంగల్ జిల్లాలో తడిసిన 6 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ గా పరిగణించి కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కి ఆదేశాలు జారీ చేశారు. రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే దొంతికి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు

# ఇంటి గ్రేటెడ్ స్కూల్ రహదారి పనులు ప్రారంభోత్సవం



కల్లూరు, మే 23, (తెలంగాణ పత్రిక) సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డా మట్టా రాగమయి ఆదేశాల మేరకు కల్లూరు మండలం చెన్నూరు గ్రామంలోఇంటి గ్రేటెడ్ స్కూల్ రహదారి పనులు ప్రారంభోత్సవం సందర్భంగా చెన్నూరు కాంగ్రెస్ నాయకులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి, కె.వి.ఆర్, గోపాలరావు మోహనరావు, ఎమ్. శ్రీను ఎమ్. వెంకటేశ్వరావు ,జమాలయ, పి వెంకటేష్ , తదితరులు పాల్గొన్నారు,

# పలు వివాహ వేడుకలకు హాజరై ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నర్సంపేట మే 23 (తెలంగాణ పత్రిక)నర్సంపేట రూరల్ మండలం చంద్రయ్య పల్లె గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జరుకుల వీరన్న కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే వెంకటాపురం గ్రామం బీసీ కాలనీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోర్కటి నర్సయ్య –ప్రేమలత కుమార్తె శ్రీలత –అజయ్ వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ....ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్, పొన్నం మొగిలి,నియోజకవర్గ యూత్ కన్వీనర్, సానబోయిన రాజ్ కుమార్ ,మాజీ ఎంపీపీ, కాట్ల కోమల భద్రయ్య, పిఎసిఎస్ చైర్మన్ ఊరటి మహిపాల్ రెడ్డి,మాజీ ఎంపిటిసి, గ్రామ పార్టీ అధ్యక్షులు పార్టీ నాయకులు పాల్గొన్నారు...



# నిర్మల్ బాక్సర్లు రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక

నిర్మల్ జిల్లా:– ప్రతినిధిమే 23 తెలంగాణ పత్రికమంచిర్యాలలో మే 24 నుంచి 26 వరకు జరుగనున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్, బాల, బాలికల బాక్సింగ్ పోటీలకు నిర్మల్ జిల్లా నుండి పలు విభాగాల లో క్రీడాకారులు ఎంపికయ్యారు. బాలికల విభాగంలో అండర్–17 కేటగిరీలో నికిత (44–46), అక్షిత (46–48), కీర్తన (48–50), అభినయ (52–54), శ్రావణి (58–60) ఎంపిక చేశారు. బాలుర విభాగంలో అండర్–14 కేటగిరీలో దీక్షిత్ (40–42), కృషి రెడ్డి (42–44), శౌర్యన్ రెడ్డి (48–50) అలాగే అండర్–17లో అభిలాష్ (44–46) బరువులలో పాల్గొననున్నారని నిర్మల్ జిల్లా బాక్సింగ్ సెక్రెటరీ, కోచ్ స్వామి తెలిపారు. జిల్లాను గర్వపెట్టేలా ఈ క్రీడాకారులు ప్రతిభ కనబర్చాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే జిల్లా క్రీడాధికారి శ్రీకాంత్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ అబ్దుల్ రజాక్, బాక్సింగ్ సంఘ అధ్యక్షుడు శ్రీధర్, కార్యవర్గ సభ్యులు వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



# ఇంటర్మీడియట్ గురుకులాల మూసివేత సరికాదు

**- మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి పేరం మల్లయ్య జిల్లా ఉపాధ్యక్షుడు కరాటి వేణు డిమాండ్ చేశారు**

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 23): విద్యార్థులు లేరనే సాకుతో రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ గురుకులాలు జూనియర్ కళాశాలలు మూసివేత సరి అయిన కాదని ఈ నిర్ణయాన్ని మార్చుకోవాలని మాల మహానాడు ఖమ్మం జిల్లా నేతలు డిమాండ్ చేశారు ఖమ్మం జిల్లాలో కూసుమంచి బాలికల సత్తుపల్లి బాలురు భద్రాచలం బాలికల ఇంటర్మీడియట్ గురుకుల కళాశాలలోను మూసివేయాలని నిర్ణయం సరింది కాదని దీనివల్ల పేద మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురువుతారని తెలిపారు ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని లేకుంటే మాల మహానాడు తరపున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నాయకులు తలారి రాధాకృష్ణ దోతుల వెంకన్న వెంకటేశ్వర్లు కమలాకర్ తదితరులు పాల్గొన్నారు



## గ్రామ పాలన అధికారి పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి



**- జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 23 (తెలంగాణ పత్రిక)గ్రామ పాలన అధికారి పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన్నట్లు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పాలన అధికారి రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు. భువనగిరి పట్టణంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయం వెనక ఉన్న వెన్నెల కళాశాలలో ఏర్పాట్లు చేసిన్నట్లు పరీక్ష ఈ నెల 25న (ఆదివారం ) రోజున నిర్వహించనున్న పరీక్షకు 151 మంది హాజరుకానున్నారని తెలిపారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నారు. పరీక్ష వ్రాసే వారు పరీక్ష కేంద్రాలకు అర్ధగంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు.

# గంభీరావుపేట మండలంలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు పంపిణీ చేసిన కలెక్టర్



- వచ్చే దసరా, దీపావళి పండుగలు నూతన గృహంలో చేసుకోవాలి
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వవద్దు, ఎవరైనా డబ్బులు అడిగితే కలెక్టర్ కి ఫోన్ చేయాలి
- 30 రోజులలోగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలి
- పెట్టుబడి లేని నిరుపేదలకు మహిళ సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందిస్తాం

గంభీరావుపేట, తెలంగాణ పత్రిక మే 23రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను లబ్ధిదారులు 30 రోజులు లోగా ప్రారంభించీ వచ్చే దసరా దీపావళి పండుగలు నూతన గృహములలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. బుధవారం కలెక్టర్ గంభీరావుపేట మండలం లో రెండో విడత క్రింద 507 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు దత్తసాయి ఫంక్షన్ హాల్లో కేకే మహేందర్ రెడ్డి తో కలిసి పంపిణీ చేశారు గంభీరావుపేట మండలంలో రెండో విడత కింద 507 లబ్ధిదారులను పారదర్శకంగా అర్హులుగా ఎంపిక చేసి ఉత్తర్వులు పంపిణీ చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని,400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల లోపు ఇంటి నిర్మాణం జరిగితే 4 దశలో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2లక్షల రూపాయలు,ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు. పైరవీలు అవసరం లేదుప్రభుత్వం అందించే సహాయం గురించి ఏ అధికారి లేదా దళారి నుంచి పైరవి వంటి చేయాల్సిన అవసరం లేదని, ఎవరైనా డబ్బులు అడిగితే స్వయంగా ఫోన్ చేయవలసిందిగా స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణం పురోగతి ప్రకారం పారదర్శకంగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని, ఎవరికి ఒక రూపాయి ఇవ్వడానికి వీలు లేదని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పూర్తి సహకారం ప్రభుత్వం నుంచి అందిస్తామని , నిర్మాణానికి అవసరమైన ఇసుక



మండల కేంద్రాలలో అందుబాటులో పెడతామని తెలిపారు. మండలంలో ఉన్న గ్రామాలకు ఇసుక రీచ్ లను అలాట్ చేశామని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పంచాయతీ సెక్రెటరీ నుండి తాసిల్దారి గారికి సమాచారం అందిస్తే వారే ఉచితంగా ఇసుక సరఫరా చేస్తారని, ఇంకా ఎవరైనా అర్హులు మిగిలిపోతే వారికి కూడా విడుదల ఎంపిక చేస్తామని తెలిపారు. 30 రోజుల లోగా నిర్మాణ పనులను లబ్ధిదారులు ప్రారంభించాలని లేని పక్షంలో మంజూరు చేసిన ఇండ్లు రద్దు అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. నిరుపేదలకు పెట్టుబడి లేని పక్షంలో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందిస్తామని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకుంటూ సొంత స్థలంలో మంచి ఇండ్లు నిర్మించుకొని ప్రజల సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పిడి హౌసింగ్ శంకర్, మండల ప్రత్యేక అధికారి హన్మంతు, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ విజయ, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు, ఎంపీడీవో రాజేందర్, తాసిల్దార్ మారుతి రెడ్డి. సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## మహిళలు అన్నింటిలో భాగస్వాములు కావాలి..

**- నాయిని చెరువును మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేస్తాం.**
**- మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్..**

హుజురాబాద్ మే 23 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉమెన్ ఫర్ ట్రీస్ అమృత్ 2.0 లో భాగంగా మహిళలు అన్ని కార్యక్రమాలలో భాగస్వాములు అయి ఆర్థిక పురోగతిని సాధించాలని మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయాజ్ అన్నారు. శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని నాయిని చెరువు ప్రాంతంలో మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్, మెప్మా డీఎంసీ శ్రీవాణి, మెప్మా ఇంచార్జి టి.ఎం.సి. జ్యోతి, సీ.ఎల్ ఆర్పీ మంజులలు పరిశీలించి, సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్, మెప్మా డీఎంసీ శ్రీవాణిలు మాట్లాడుతూ మహిళా సంఘంలోని సభ్యులు రానున్న వర్షాకాలంలో మొక్కలు నాటి, జియో ట్యాగ్ ద్వారా వాటిని విధిగా సంరక్షించాలన్నారు. మొక్కలు సక్రమంగా పెరిగే విధంగా పూర్తి భాధ్యత సంఘ సభ్యులదే



ఉంటుందని అయన అన్నారు. వర్షాకాలంలో కానీ, చలి కాలంలో కానీ, ఎండ కాలంలో కానీ వాటిని సంరక్షించి, వాటి పరిరక్షించాలని అయన పిలుపు నిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రానున్న రోజుల్లో నాయిని చెరువును మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేయబోతున్నట్లు కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో అర్పిలు,సంఘ సభ్యులు, ఈ శ్రీ కాంత్, పలువురు పాల్గొన్నారు.

## జాతరకు ముస్తాబైన వీర్లపాలెం గంగమ్మ తల్లి దేవాలయం

**- ఈనెల 25,26న జరిగే జాతరకు ఏర్పాట్లు పూర్తి**



తెలంగాణ పత్రిక,దామరచర్ల,మే 23 దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలో యాదవుల ఆరాధ్య దైవంగా వెలుగొందుతున్న గంగమ్మ తల్లి దేవాలయం ఈనెల 25,26వ తేదీలలో జరిగే జాతరకు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యింది . ప్రతి రెండు సంవత్సరాలకు ఓసారి ఆనవాయితీగా జరిగే జాతర ఉత్సవాలను కన్నుల పండుగగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ చైర్మన్ అల్లం గంగరాజు ఆధ్వర్యంలో అన్ని ఏర్పాలను పూర్తి చేశారు. గ్రామ పొలిమేరలో ప్రవేశం వద్ద వెలిసియున్న గంగమ్మ తల్లి కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా భక్తుల పూజలు అందుకుంటుంది. అమ్మవారికి ప్రతి రెండేళ్లకోసారి ఆనవాయితీగా జాతరను నిర్వహిస్తూ



ఉంటారు. బోనాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకుంటారు. సాంప్రదాయ నృత్యాలతో జాతర నాడు అమ్మవారి ఊరేగింపు కన్నుల పండుగగా చేపడుతారు. జాతర సందర్భంగా గ్రామంలో పలు సంఘాలు రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ జాతరకు వీర్లపాలెం నుండే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి వేలాదిగా భక్తులు తరలిరానున్నారని భక్తుల సౌకర్యం కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ అల్లం గంగరాజు తెలిపారు.

## కలెక్టరేట్‌కు ప్రత్యేక బస్సు సర్వీసు

నిర్మల్ జిల్లా:- ప్రతినిధి మే 23 తెలంగాణ పత్రికజిల్లా కలెక్టరేట్‌కు ప్రజలకు, అధికారులకు సౌకర్యంగా ఉండే విధంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసు ప్రారంభించింది. ప్రతి రోజు ఉదయం 10 గంటలకు, సాయంత్రం 5 గంటలకు ఆర్టీసీ బస్టాండ్ నుండి కలెక్టరేట్ వరకు ఈ సర్వీసు నడపనున్నట్టు అధికారులు తెలిపారు. కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, మహాలక్ష్మీ గుడి పరిసర ప్రాంత పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఇతర ప్రజలకు ఈ సర్వీసు ఉపయుక్తంగా మారనుంది. ఈ బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోవాలని అధికారులు సూచించారు.




## కాంగ్రెస్ పార్టీ యూత్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా శ్రీనివాస్ గౌడ్

**-వర్కింగ్ ప్రెసిడెంట్ గా లక్కాకుల రమేష్**



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మే,23(తెలంగాణ పత్రిక):జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని దూత్ పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ నియామకాన్ని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, డిసిసి అధ్యక్షులు అండ్ ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టినట్లు కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ దూత్ పల్లి ఎన్నికల ఇంచార్జీ గజ్జి రవిలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ధూత్ పల్లి గ్రామ అధ్యక్షుడిగా చెప్పాలా శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా లక్కాకుల రమేష్, ఉపాధ్యక్షులుగా వనం భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా అంకేశ్వరపు రాజు, కోశాధికారిగా ఈరగాని సారంగపాణి, ముఖ్య సలహాదారులుగా చెన్నం ఆనందం, సహదేవ్, కార్యవర్గ సభ్యులుగా నాగేశ్వర భూషయ్య, అంకేశ్వరపు మల్లేష్, దేవనపల్లి ఓదేలు, లక్కాకుల తిరుపతి, మహమ్మద్ షాబీర్, జీల అశోక్, ఈరగాని కృష్ణస్వామిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. అనంతరం వర్కింగ్ ప్రెసిడెంట్ లక్కకుల రమేష్ మాట్లాడారు. తనపై నమ్మకంతో ఈ బృహత్తరమైన బాధ్యతలను అప్పగించిన అధిష్టానం నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## వ్యాధులపై అవగాహన సదస్సు...

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 23 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎన్ సిడి డబ్ల్యూహెచ్ఓ ప్రతినిధి డాక్టర్ శైలేంద్రనాథ్ అవగాహన సదస్సు నిర్వహించారు. డాక్టర్ మాట్లాడుతూ బీపీ షుగర్ తోపాటు క్యాన్సర్ సంబంధించిన వ్యాధులపై ఏఎన్ఎంలు కు వైద్య సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి సిహెచ్ రమేష్ వినోద్ మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




## కామారెడ్డి పట్టణంలో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలి

**- కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి ,మే 23 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి పట్టణంలో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని, దోమల వ్యాప్తి అరికట్టేందుకు ఫాగింగ్ నిర్వహించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని వార్డ్ నెంబర్ 17, అశోక్ నగర్, స్నేహపురి కాలనీ, తదితర వార్డుల్లో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కామారెడ్డి పట్టణంలోని అన్ని వార్డుల్లో నిరంతర పారిశుధ్య పనులను చేపట్టాలని మున్సిపల్ అధికారులు, సిబ్బందికి తెలియజేశారు. వర్షాకాలంలో మురికి కాల్వల్లోని నీరు ప్రవహించే విధంగా చూడాలని, మురికి కాల్వలు, రోడ్లపై నీరు నిలవకుండా ఉండేవిధంగా పనులు చేపట్టాలని అన్నారు. నీటి నిల్వ ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయాలని, ఫాగింగ్ చేపట్టాలని తెలిపారు. వార్డుల్లోని ప్రజలు దోమల బారి నుండి కాపాడే విధంగా ఫాగింగ్ నిర్వహించాలని తెలిపారు. మురికి కాల్వల్లో పేరుకుపోయిన చెత్త, ఇసుక ను జె.సి.బి. తో తొలగించాలని అన్నారు. ప్రతీ వార్డ్ ల ఇంచార్జీలు ప్రతీ రోజు



వార్డుల్లో పర్యటించి శానిటేషన్ కార్యక్రమాలు పరిశీలించాలని, అధికారులు కూడా పర్యవేక్షించాలని తెలిపారు. పట్టణంలో ఎలాంటి పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా శానిటేషన్ కార్యక్రమాలు సజావుగా నిర్వహించాలని తెలిపారు. త్రాగునీటి పైప్ లైన్ లు లీకేజీ లేకుండా చూడాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, సహాయ ఇంజనీరు శంకర్, శానిటరీ ఇన్స్పెక్టర్, తదితరులు పాల్గొన్నారు.

## మండల అధ్యక్ష పదవి కోసం, అంతర్గత పోరు

**- ఎవరికి వారే అధ్యక్షులుగా నామినేషన్, ఎవరికి వరించెను**



మే 22 (తెలంగాణ పత్రిక) లి : మెదక్ జిల్లా చేగుంట లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి కోసం అంతర్గత పోరు పాత కొత్త అనే పదానికి అర్థం లేదు వివరాల్లోకి వెళితే మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల మరియు బ్లాక్ జిల్లా అధ్యక్ష పదవుల కోసం అప్లికేషన్ లు అందజేశారు, ఎక్కువ పోటీ మండల అధ్యక్ష పదవి కోసం 25 మంది అప్లికేషన్ పెట్టుకున్నారు, జిల్లా ఇంచార్జీలు మెట్టు సాయి తెలియజేశారు, మండల అధ్యక్ష పదవి కోసం, ఎవరికి వారే నేనే అధ్యక్షుని అని డప్పు కోరుకుంటున్నారు,అలానే కొన్ని రోజుల నుంచి పెండింగులో ఉన్న,మండల మార్కెట్ చైర్మన్ కోసం కూడా కష్టపడిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు,కాకుండా నిన్న మొన్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పార్టీలోకి వచ్చిన వ్యక్తులు, మార్కెట్ పదవి, నాకే ఇవ్వల్లి, నాకే మంత్రి అండ ఉంది అని మాజీ మంత్రి అండకూడ ఉంది అంటు వారికి వారే పేపర్ ప్రకటనలు ఇచ్చుకోవడం, జరుగుతుంది, కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి రాకముందు పార్టీ కోసం కష్ట పడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలం, ఏమి కావాలి మేము ఎప్పుడు కాంగ్రెస్ పార్టీ జెండనే మొస్తూనే ఉండల మాకు డబ్బు లేకపోవచ్చు కానీ ప్రజల బలం ఉంది ఒకవేళ నిన్న మొన్న వచ్చిన వారికి పదవి ఇచ్చిన పాత క్యాడర్,నుంచి కష్టాలు తప్పవు,అని కొంత మంది ఆలోచనలు, వ్యక్త మవుతున్నాయి, ఇది గమనించి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు పార్టీ జెండా పట్టుకున్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి, వారు కోరారు

# అధికారం లేకపోయినా ఆధిపత్యం..!?

## ప్రమోషన్ లేకుండా విధి నిర్వహణ..?




మొదటి పేజీ తరువాయి

**తెలంగాణ పత్రిక అశ్వారావుపేట:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావుపేట పట్టణంలో రెవెన్యూ కార్యాలయం నందు ఓ సీనియర్ అసిస్టెంట్‌గా 17-5-2023 సంవత్సరం నందు అక్రమాలకు పాల్పడ్డాడని జిల్లా కలెక్టర్ అనుదీప్ దిరిశెట్టి సదర ఉద్యోగినీ జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు సివిల్ సప్లై విభాగంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించాల్సిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కార్యాలయంలోని ఉన్నత స్థాయి అధికారి అండదండతో సివిల్‌సప్లై అధికారిగా చలామణి అవుతూ రెండు మండలాల్లో భారీగా రైస్ మిల్లర్లు మరియు గ్యాస్ ఏజెంట్లు అలాగే వివిధ రకాల సముదాయాలలో వసూళ్లకు పాల్పడినట్లు సమాచారం.

అంతేకాకుండా గతకొంత కాలంలో రేషన్ బియ్యంగ్యాస్ నిలవలపై దాడులు నిర్వహించిఅధిక మొత్తంలో సొమ్ములు చేసుకున్నట్లు భారీ స్థాయిలో విమ ర్శలు కొనసాగుతున్నాయి. సివిల్ సప్లై విభాగం నందు డిప్యూటీ సివిల్ సప్లై అధికారిగా వరదరాజు ఉన్నప్పటికీ ఒకే ఉద్యోగంపై ఇద్దరి అధికారులు విధులు నిర్వహించడం కలెక్టర్ కార్యాలయంలో సంచలన సృష్టిస్తుంది.

సదరు ఉద్యోగి అధికారం లేకపోయినప్పటికీ మండలంలో ఆధిపత్యం చెలాయించి ప్రమోషన్ లేకపోయినప్పటికీ విధి నిర్వహణ కొనసాగించి మొత్తంలో సొమ్ము చేసుకున్నాడని తేటతెల్లమవుతుంది.

**పేట విధినిర్వహణలో భారీ నుండి అతి భారీ అవినీతి..?**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వారావుపేట మండలం రెడ్డిగూడెం, తిరుమల కుంట. వంటి ప్రాంతాల్లో గత కొంతకాలం నుండి సీతారామ ప్రాజెక్ట్ రైట్ కెనాల్ పనులలో భూసేకరణ సమయంలో పాకలు గూడెం గ్రామానికి చెందిన ఓగిరిజన రైతు ముడియం భద్రం పేరు పై ఓ ఫారెస్ట్ భూమిని రెవిన్యూ భూమిగా మార్చి కొందరు రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై పహాణీ మరియు (వన్. బి) భూమి యాజమాన్య పత్రాలు సృష్టించి సుమారు 5ఎకరాలకు నష్టపరిహారం 50లక్షల రూపాయల వరకు అవినీతికి పాల్పడిన ఘటనలో అప్పటి డిప్యూటీ తాసిల్దారిగా విధి నిర్వహణ చేసిన సదర ఉద్యోగి ప్రధాన పాత్ర వహించినట్లు విశ్వసనీయ సమాచారం. ఇట్టి అక్రమాలను గుర్తించిన ఇరిగేషన్ శాఖ స్పందించి వెంటనే బ్యాంకు లావాదేవులను నిలుపుదల చేయటంతో సదరు ఉద్యోగి జిల్లా హెడ్ క్వార్టర్ నందు ఉన్నత స్థాయి అధికారితో మరల బ్యాంక్ ఎకౌంటు నుండి ఆ నష్టపరిహారం పొందినట్లు తెలుస్తుంది. అంతేకాకుండా అప్పటి ఉన్నత స్థాయి అధికారికి అశ్వారావుపేట రెవెన్యూ శాఖ కార్యాలయానికి సంబంధాలు ఏర్పడి వారం వారం తనిఖీలు పేరుతో సదర ఉద్యోగిని కలసి అనేక అక్రమాలకు పాల్పడ్డారని విశ్వసనీయ సమాచారం.

**పట్టణంలో గ్యాస్ నిల్వల పై దాడి కేసు నీరుగార్చిన వైనం..!?**





అశ్వారావుపేట పట్టణంలోని గత కొంతకాలం క్రితం హెచ్‌పి గ్యాస్ మరియుభారత్ గ్యాస్ వినియోగం పెరగటం వాటి నిలవలు సైతం పెరగడంతో సివిల్‌సప్లై అధికారులు దాడులు నిర్వహించడం జరిగింది. ఈ దాడుల్లో సివిల్ సప్లై విభాగం నందు పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ దాడుల్లో పాల్గొనడం భారీ స్థాయిలో గ్యాస్ సిలిండర్లు పట్టుబడినప్పటికీ వారితోఒప్పందాన్ని కుదుర్చుకొని కేసును నీరుగాచారని పట్టణంలో భారీ స్థాయిలో విమర్శలలో కొనసాగుతున్నాయి. ఏదిఏమైనా ప్రభుత్వరంగంలో ఒకవ్యక్తిఉద్యోగం మరో వ్యక్తి నిర్వహించటం పలు అనుమానాలకు భావిస్తున్న చట్టబద్ధత నేరమైనప్పటికీ స్పందించాల్సిన అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారో దీని వెనక ఉన్నత స్థాయి అధికారులు ఆస్తులు ఉన్నట్లు తేటతెలమవుతుంది. ఇప్పటికైనా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ స్పందించిన సీనియర్ అసిస్టెంట్ విధులు నిర్వహించాల్సిన అధికారి డిటి సివిల్ సప్లైఅవతారంతే అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు



# ఆకలి సరిగ్గా అవడం లేదా..
# ఆహారం తినాలనిపించడం లేదా..
# అయితే ఈ చిట్కాలను
# పాటించండి..

**తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం కాకపోతే అజీర్తి ఏర్పడుతుంది. దీంతో ఆకలి వేయదు. ఆహారం తక్కువగా తింటారు. ఆకలి తగ్గేందుకు పలు ఇతర కారణాలు కూడా ఉంటాయి. జీర్ణాశయంలో ఎంజైమ్‌లు లేదా జీర్ణ రసాల ఉత్పత్తి తగ్గడం, లివర్ పనితీరు మందగించడం, మలబద్ధకం, గ్యాస్ వంటి సమస్యలు ఉండడం వంటి కారణాల వల్ల కూడా ఆకలి ఉండదు. దీంతో ఆహారం సరిగ్గా తినలేకపోతుంటారు. అయితే పలు రకాల చిట్కాలను పాటిస్తే అజీర్తిని తగ్గించి ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేయవచ్చు. దీంతో ఆకలి కూడా పెరుగుతుంది. ఆకలి అసలు లేని వారు కొన్ని చిట్కాలను పాటిస్తే ఎంతో మేలు జరుగుతుంది. ఇక ఆ చిట్కాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.**

**మిరియాలు..:** ఆకలిని పెంచడంలో మిరియాలు అద్భుతంగా పనిచేస్తాయి. మిరియాలను పొడిగా చేసి చిటికెడు మోతాదులో తీసుకుని కాస్త తేనెతో కలిపి ఉదయం, సాయంత్రం భోజనానికి 30 నిమిషాల ముందు చప్పరించాలి. దీంతో అజీర్తి తగ్గుతుంది. గ్యాస్, కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. మిరియాల పొడిని మజ్జిగలో కలిపి తాగుతున్నా ఉపశమనం లభిస్తుంది. ఆకలి పెరుగుతుంది. మిరియాలలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థలో ఎంజైమ్‌ల ఉత్పత్తిని పెంచుతాయి. జీర్ణ రసాలు సక్రమంగా ఉత్పత్తి అయ్యేలా చేస్తాయి. దీంతో ఆకలి పెరుగుతుంది. మిరియాలను తేనెతో కలిపి తినడం వల్ల రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది. దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే మలబద్దకం తగ్గుతుంది. మిరియాలతో కషాయం తయారు చేసి కూడా తాగవచ్చు.

**అల్లం రసం..:** ఆకలిని పెంచేందుకు అల్లం రసం కూడా ఎంతో పనిచేస్తుంది. ఒక టీస్పూన్ అల్లం రసాన్ని ఉదయం, సాయంత్రం భోజనానికి ముందు సేవించాలి. అల్లంలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవన్నీ పైత్యాన్ని తగ్గిస్తాయి. వికారం, అజీర్తి సమస్యల నుంచి బయట పడేస్తాయి. ఆకలి పెరిగేలా చేస్తాయి. ఆకలి లేని వారు రోజూ అల్లం రసాన్ని తాగుతుంటే ఫలితం ఉంటుంది. అలాగే ఉసిరికాయ జ్యూస్‌ను రోజూ తాగుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఉసిరికాయల్లో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థలో ఉండే ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తాయి. దీంతో అజీర్తి తగ్గి ఆకలి పెరుగుతుంది. రోజూ ఉదయం పరగడుపునే 30 ఎంఎల్ మోతాదులో ఉసిరికాయ జ్యూస్‌ను తాగుతుంటే మంచి ఫలితం ఉంటుంది.

**యాలకులు..:** యాలకులను కూడా ఆహారంలో భాగం చేసుకోవచ్చు. భోజనం చేసిన తరువాత రాత్రి పూట ఒక యాలక్కాయను నేరుగా అలాగే నమిలి తినాలి. ఇది అజీర్తిని తగ్గిస్తుంది. జీర్ణాశయంలో గ్యాస్ ఉత్పత్తిని అరికడుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. దీంతో ఆకలి పెరుగుతుంది. యాలకులను తినడం వల్ల రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది. అలాగే నోట్లో ఉండే బ్యాక్టీరియా తగ్గుతుంది. నోటి దుర్వాసన నుంచి ఉపశమనం లభిస్తుంది. యాలక్కాయను రాత్రిపూట తింటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది. నిద్ర చక్కగా పడుతుంది. పిప్పిళ్ల చూర్ణం పావు టీస్పూన్ మోతాదులో తీసుకుని దానికి ఒక టీస్పూన్ తేనెను కలిపి రాత్రి పూట నిద్రకు ముందు తీసుకోవాలి. ఈ మిశ్రమం ద్వారా ఆకలి పెరగడమే కాదు, పొట్ట దగ్గరి కొవ్వు కూడా కరుగుతుంది. ఇలా పలు చిట్కాలను పాటిస్తే ఆకలిని పెంచుకోవడమే కాదు, ఇతర ప్రయోజనాలను కూడా పొందవచ్చు.

# అట్టడుగు వర్గాలను ఆదుకోవడంలో నిర్లక్ష్యం..!

న్యూఢిల్లీ, : సామాజిక న్యాయం అంటే సమాజంలో అట్టడుగున ఉన్న దళితులు, ఆదివాసీలు, బడుగు బలహీనవర్గాలవారు ఇతర కులాలతో పాటు సమానంగా అభివృద్ధి కావడం. అంటరానితనం, కుల వివక్ష అంతం కావాలి. బలహీనులపై దాడులు చేసిన మోతుబరులతో రాజీ కుదిర్చే అధికార యంత్రాంగం తీరు మారి, 'చట్టం తన పని తాను చేసుకునేలా' రూపొందడం విధానాల మార్పు ద్వారానే సాధ్యం. గిరిజనులు కేంద్రీకరించివున్న 30 మండలాల్లో సగం ఆవాసాలకు కనీసం రోడ్డు కూడా లేదని రాష్ట్ర ప్రభుత్వ గణాంకాలు ఘోషిస్తున్నాయి. మహిళపై నేరాలు నానాటికీ పెచ్చరిల్లుతున్నాయి. దళిత, గిరిజన, వెనుకబడిన తరగతులు, మహిళలు, మైనార్టీ తరగతుల సమస్యల పరిష్కారానికి రాయితీలు కల్పించడం మాత్రమే పరిష్కారం కాదు. శ్రామికులకు, ఆరుగాలం కష్టపడ్డ అన్నదాతలకు శ్రమకు తగిన ప్రతిఫలం దక్కడంలేదు. వారి కష్టఫలితం వారికి దక్కితేనే జీవన ప్రమాణాలు మెరుగవుతాయి. అదే విధంగా కార్మికులకు కనీసవేతనం 18 వేలు చెల్లించడంతోపాటు, కార్మిక చట్టాలను పటిష్టపర్చడం అవసరం.అప్పుడో ఇప్పుడో నష్ట పరిహారం లేదా సబ్సిడీ ఇవ్వడం కాకుండా పంట పండించడానికి చేసిన ఖర్చుకు 50 శాతం అదనంగా ధర రైతుకు చెల్లించేలా చట్టం చేయాలి. కౌలురైతులు, ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపట్ల ప్రత్యామ్నాయ కార్యక్రమం స్పష్టమైన డిమాండ్లు రూపొందించింది. యువ ఉద్యోగులు, ఉపాధ్యాయుల మెడ మీద కత్తిలా వేలాడుతున్న సిపిఎస్ విధానాన్ని తెచ్చింది వాజ్‌పాయ్ ప్రభుత్వమే. మన్మోహన్ సింగ్‌తో పాటు రాజశేఖరరెడ్డి, కిరణ్‌కుమార్ రెడ్డి ప్రభుత్వాలు దాన్ని యధాతథంగా అమలు చేశాయి. సిపిఎస్ రద్దు చేస్తామని 14లో హామీనిచ్చిన చంద్రబాబు ఆ ఊసే ఎత్తలేదు. పెట్టుబడిదారీ విధానాన్ని అమలు చేస్తున్న ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర పాలక పార్టీలు ఖజానాను సంపన్నులకు దోచిపెట్టడమేగాక అవినీతిని పెంచి పోషిస్తున్నాయి. ప్రపంచబ్యాంకు ఆదేశిత సంస్కరణలు, జలయజ్ఞం వగైరా అవినీతి అందరికీ తెలిసిందే! అవినీతి రహితంగా ప్రభుత్వ పాలన, పారదర్శకంగా నిర్ణయాలు, పంచాయతీలకు మున్సిపాలిటీలకు నిధులు వంటి అంశాలను ప్రత్యామ్నాయ కార్యక్రమం పేర్కొంది. రాజకీయ అవినీతిని అంతం చేయడం ప్రత్యామ్నాయ శక్తులకే సాధ్యం. ఎన్నికల సంస్కరణలు, ప్రధానంగా దామాషా ఎన్నికల విధానం నేటి అవసరం. మౌలికమైన భూమి సమస్య మొదలు విశ్వ వ్యాపితమైన పర్యావరణ అంశం వరకు అనేక విషయాలపై ప్రత్యామ్నాయ కార్యక్రమం పూర్తిగా సామాన్య పజల కోర్కెలను ప్రతిబింబించేదిగా వుంది. సంపన్నుల కొమ్ముకాసే చర్యలవల్ల కొద్దిమంది కోటీశ్వరులవుతున్నారు. కాబట్టి ఈ విధానాలకు ప్రత్యామ్నాయం రావాలి.

# ఆతిథ్యంలోనూ అత్తెసరే..



అతిథి మర్యాదలు చేయడంలో ఆడవాళ్లే ముందుంటారు. ఇంటికి చుట్టాలు వచ్చినా.. స్నేహితులు వచ్చినా ఆత్మీయంగా చూసుకుంటారు. అందుకే.. ఆతిథ్యరంగంలోనూ ఆడవాళ్లే ఆధిపత్యం చెలాయిస్తున్నారు. హాస్పిటాలిటీలో మహిళల వాటా 52 శాతంగా లెక్కతేలింది. అయితే.. నాయకత్వంలో మాత్రం వెనకబడి పోతున్నారు. కేవలం 30 శాతం మంది మాత్రమే కీలక పదవుల్లో ఉంటున్నారట. 'ఎంపవరింగ్ ఉమెన్ ఇన్ హాస్పిటాలిటీ' నిర్వహించిన ఓ సర్వే ఇందుకు సంబంధించిన అనేక విషయాలను వెల్లడించింది. ఆతిథ్య రంగంలో మహిళలు అద్భుతమైన పురోగతి సాధిస్తున్నా.. ఉన్నత స్థాయుల్లో వారికి ఎదురుదెబ్బలే తగులుతున్నాయని ఈ సర్వే పేర్కొంటున్నది. హాస్పిటాలిటీ రంగంలో 23 వరకు సీఈవో స్థాయుల్లో మహిళల వాటా కేవలం 6 శాతం మాత్రమే. ఇక వేతనాల్లోనూ మహిళలపట్ల వివక్ష కనిపిస్తున్నట్లు తేలింది.

ఆతిథ్య, పర్యాటక రంగాల్లో పురుషుల కంటే మహిళలు సగటున 14.7 శాతం తక్కువగా వేతనం అందుకుంటున్నారట. అయితే, గతేడాదితో పోలిస్తే వారి జీతభత్యాలు 4.2 శాతం నుంచి 5.2 శాతానికి పెరగడం గమనార్హం. వృత్తిపరమైన విభజన వల్లే ప్రమోషన్లు, జీతాల్లో అసమానత ఉన్నదని పరిశోధకులు అంటున్నారు. జీతాలు అందించే నాయకత్వ పదవుల్లో పురుషులే ఎక్కువగా ఉంటున్నారు. తక్కువ వేతన ఉద్యోగాలైన ఫ్రంట్‌లైన్ సర్వీసుల్లో మహిళల ప్రాతినిధ్యం ఎక్కువ.

దాంతోపాటు ఇంటి సంరక్షణ బాధ్యతల కారణంగా మహిళలు పార్ట్‌టైమ్, సౌకర్యవంతమైన పాత్రల్లోనే పనిచేసే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇది వారి ప్రమోషన్‌లు, వేతన పెరుగుదలపై ప్రతికూల ప్రభావం చూపుతున్నదని సర్వేకారులు వెల్లడించారు.

అయితే, ఆతిథ్యరంగంలో మహిళలకు మార్గదర్శకత్వం కల్పించడంతోపాటు, ప్రొఫెషనల్ నెట్‌వర్క్‌లను విస్తరించడం వల్ల వాళ్లు మరింతగా రాణించే అవకాశం ఉన్నదని చెబుతున్నారు.

# కొబ్బరినీళ్లకు తోడుగా..

వేసవితాపాన్ని తీర్చడంలో కొబ్బరినీళ్లు ముందుంటాయి. పొటాషియం, మెగ్నీషియం, సోడియంలాంటి ఎలక్ట్రోలైట్లతోపాటు అనేక పోషకాలతో నిండిన ఈ నీళ్లు.. ఆరోగ్యానికి భరోసా ఇస్తాయి. శరీరాన్ని హైడ్రేటె డ్‌గా ఉంచడంతోపాటు కండరాలు, నరాల పనితీరుకు మద్దతుని స్తాయి. అలాంటి కొబ్బరినీళ్లకు ఇతర పదార్థాలను జోడించడం ద్వారా మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు సమకూరుతాయి.

పుదీనా : కొబ్బరి నీళ్లకు పుదీనాను జోడిస్తే.. అద్భుతమైన రిఫ్రెషింగ్ డ్రింక్ తయారవుతుంది. ఇది శరీరాన్ని చల్లబరచడంతోపాటు జీర్ణవ్యవస్థ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సమర్థంగా పనిచేస్తుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యను తగ్గిస్తుంది. పుదీనాలోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ లక్షణాలు.. రోగ నిరోధక శక్తిని పెంచుతాయి.

నిమ్మరసం : విటమిన్ సితోపాటు హైడ్రేషన్‌కు మద్దతునిచ్చే ఎంజైమ్‌లు నిమ్మరసంలో పుష్కలంగా ఉంటాయి. ఆమ్ల స్వభావం కలిగిన నిమ్మరసం, ఆల్కలీన్ కొబ్బరినీళ్లతో కలిసి.. శరీర పీహెచ్‌ను సమతుల్యం చేయడంలో సాయపడుతుంది.

తేనె : కొబ్బరినీళ్లకు తేనె కలిపి తీసుకోవడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ఆయుర్వేదం చెబుతున్నది. తేనెలో యాంటీ ఆక్సిడెంట్లు,



ఎంజైములు, యాంటీ మైక్రోబియల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి కొబ్బరినీటిలోని ఖనిజాలతో కలిసి.. ఇన్ఫెక్షన్లతో పోరాడే శక్తిని శరీరానికి అందిస్తాయి. రోగ నిరోధక శక్తిని పెంచి ఆరోగ్యానికి అండగా నిలుస్తాయి.చియా విత్తనాలు : ఫైబర్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా లభించే చియా విత్తనాలను కొబ్బరినీళ్లలో కలిపితే.. శరీరానికి కావాల్సిన శక్తినిచ్చే పానీయం సిద్ధమవుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. శరీరం ఎక్కువసేపు హైడ్రేటెడ్‌గా ఉండటంలో సహాయపడుతుంది. గుండె, మెదడు ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

## తిరంగా ర్యాలీ ఆహ్వానం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 23 (తెలంగాణ పత్రిక)దేశ భద్రత కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి, "ఆపరేషన్ సింధూర్" తో శత్రువుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన మన వీర భారత జవాన్ల విజయానికి సంఘీభావంగా, వారి త్యాగాలకు గౌరవం తెలియజేయడానికి తిరంగా ర్యాలీ వివేకానంద విగ్రహం నుండి దుర్గమ్మ గుడి వరకు 25వ తేదీ ఆదివారం సాయంత్రం నాలుగు గంటల 30 నిమిషాలకు భారత త్రివిధ దళాలు గౌరవ వందనం చేద్దామని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి తునికి దశరథ పిలుపునిచ్చారు. ఈ యాత్రలో కుల మతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా, వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ భారత జవాన్లకు బాసటగా నిలవాలని,ఈ యొక్క తిరంగా సంఘీభావ యాత్రను విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాం.

# రైతులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

**- జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 23 (తెలంగాణ పత్రిక)రైతులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు.లారీల కొరత లేకుండా మిల్లులకు తరలించిన ధాన్యాన్ని వెంటనే అన్లోడ్ చేసి కొనుగోలు కేంద్రాలకు లారీలను వెంటనే తరలించాలని మిల్లుల యాజమాన్యులకు ఆదేశించారు.అకాల వర్షాల సూచన ఉన్నందున సంబంధిత అధికారులందరూ కొనుగోలు కేంద్రాలలోనే ఉంటూ ధాన్యం కొనుగోలు మరింత వెంగవంతం చేస్తున్నారు.హమాలీలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలును మరింత వేగవంతం చేయాలన్నారు.రైతులు ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని కష్టపడి పండించిన ధాన్యానికి చివరి గింజ వరకు మద్దతు ధర అందిస్తామని కలెక్టర్ రైతులకు భరోసానిచ్చారు.శుక్రవారం పోచంపల్లి మండల కేంద్రంలో జూలూరు పిఎసిఎస్, ముక్తాపూర్ పిఎసిఎస్, జిబ్లక్ పల్లి పిఎసిఎస్, దంతూర్ పిఎసిఎస్, శివారెడ్డి గూడెం పిఎసిఎస్, ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పర్యటిస్తూ ఆకస్మికంగా తనిఖీ చేశారు.పర్యటనలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ , జూలూరు పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు



కేంద్రంలో జాలి మిషన్ పనిచేయకపోవడం వలన కలెక్టర్ సంబంధిత అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సాయంత్రం వరకు జాలి మిషన్ పని చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ధాన్యం తేమశాతం వచ్చిన తర్వాత ధాన్యాన్ని కాంటా వేసి వెంటనే లోడింగ్ చేసి తక్షణమే మిల్లులకు తరలించాలన్నారు.ధాన్యం కొనుగోలు పూర్తి అయిన కేంద్రాలలో ఉన్న హమాలీలను అత్యధికంగా ధాన్యం పండించిన కొనుగోలు సెంటర్లలో ఏర్పాటు చేసి తక్షణమే ధాన్యాన్ని తరలించాలన్నారు. రైతులకు ఎక్కడ కూడా ఇబ్బంది రానివ్వద్దని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. అకాల వర్షాలు ఉన్నందున్న ధాన్యం తడవకుండా సరిపడ టార్పాలిన్లు కేంద్రాలలో ఏర్పాటు చేసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో



సంబంధిత అధికారులందరూ నిమగ్నమై కొనుగోలు కేంద్రాల్లో, మిల్లుల వద్ద,ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ధాన్యం కొనుగోలును మరింత వేగవంతం చేస్తున్నారన్నారు. లారీలు కొరత లేకుండా లారీల సంఖ్య పెంచాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఎక్కువ కాంటాలు ఏర్పాటు చేసి ధాన్యం తడవకుండా ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలన్నారు.ధాన్యాన్ని కొనుగోలు చేయడమే కాకుండా రైతుల ఖాతాల్లో 48 గంటల్లోనే డబ్బులు జమ అవుతున్నాయన్నారు.కలెక్టర్ వెంట డిఎం సివిల్ సప్లై హరికృష్ణ, ఇన్చార్జి డిఎస్ఓ రోజా రాణి, ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి, కేంద్రం నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

## స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలి

**- సమగ్ర భూ సర్వే మాత్రమే భూ సమస్యల శాశ్వత పరిష్కారం కు మార్గం**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి**

పాలకుర్తి మే22(తెలంగాణ పత్రిక):హరిత విప్లవ పితామహుడు డాక్టర్ స్వామినాథన్ నాయకత్వంలో 2005లో ఏర్పడిన జాతీయ వ్యవసాయ కమిషన్ నివేదిక పరిగణంలోకి తీసుకొని వ్యవసాయ ఉత్పత్తుల ధరలు నిర్ణయం చేయాలని, సమగ్ర భూ సర్వే మాత్రమే భూ సమస్యకు శాశ్వత మార్గమని సిపిఎం జిల్లా కార్యదర్శి మూకు కనకారెడ్డి అన్నారు. పాలకుర్తి మండలంలోని ఈరవెన్ను గ్రామంలో రెండో రోజు క్లాస్కు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న అధ్యక్షత వహించగాలికనకా రెడ్డిలి పార్టీ నిర్మాణం క్లాస్ బోధించారు.భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర జిల్లా కమిటీ సభ్యులు బి చందు నాయక్ బోధించారు.ఈ సందర్భంగా. కనకా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ దేశంలో నెలకొన్న రైతు ఆత్మహత్యలు వ్యవసాయ సంక్షోభం పరిష్కారం కోసం యూపీఏ వన్ ప్రభుత్వం నియమించిన స్వామినాథన్ కమిషన్ 2006లో నివేదిక కేంద్ర ప్రభుత్వం కు అందించి 20 సంవత్సరాలు అవుతున్న అమలుకు నోచుకోలేదు అన్నారుస్వామినాథన్ కమిషన్ సమగ్ర ఉత్పత్తి ఖర్చు పరిగణంలోకి తీసుకొని పంటల ధరలు నిర్ణయం చేయాలని కేంద్ర ప్రభుత్వం భూమి కౌలు కుటుంబ సభ్యుల శ్రమ పెట్టుబడి పై వడ్డీ మొదలగు అంశాలు ఉత్పత్తి ఖర్చు నుంచి ధరలు నిర్ణయం చేసి స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం ధరలు నిర్ణయం చేస్తామని రైతులను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తుందని



విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2 నుంచి అమలు చేయనున్న భూభారతి చట్టం రైతుల సమస్యలు పరిష్కారం చేయాలన్నారులిజిల్లాలో గతంలో కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం ఇవ్వాలన్నారులిరైతులకు సరఫరా చేసే విత్తనాలు కల్తీ విత్తనాలను అరికట్టాలని. ప్రైవేటు విద్యాసంస్థలు అధిక ఫీజులను అరికట్టి. ప్రభుత్వ స్కూల్స్ లో సరైన సౌకర్యాలు కల్పించాలని వారు అన్నారు.అర్హులైన వారందరికీ ఇంటి స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలన్నారుఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల కమిటీ సభ్యులు సోమసత్యం, ఏదునూరి మదార్, బెల్లి సంపత్, నాయిని శ్రీను, కోడగాని మల్లేష్, బి కుమార్, తోటకూరి శాంతమ్మ, బచ్చుశ్రీలత, కందుల స్వప్న, గడ్డి వెంకటమ్మ, తోటరాజు, జక్కుల శోభన్ బాబు, గోగుల సోమ నరసయ్య, బిక్షపతి, ఐలయ్య, కొనకటి బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థికి స్ఫూర్తి పౌండేషన్ ఆర్థిక చేయూత

కల్లూరు, మే 23, (తెలంగాణ పత్రిక)కల్లూరు మునిసిపాలిటీ కి చెందిన విద్యార్థి గంపల ఉమాసాయి దీపక్ ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం సి ఎస్ సి విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ యాదాద్రి భువనగిరి నందు విద్యను అభ్యసిస్తున్నారు. ఆర్థిక పరిస్థితులు బాగలేని కారణంగా కాలేజీ ఫీజు లు చెల్లించలేని పరిస్థితి లో స్ఫూర్తి పౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమంలను పత్రిక కథల ద్వారా తెలుసుకొని స్ఫూర్తి పౌండేషన్ ప్రతినిధి పేద విద్యార్థుల ఆశాదీపం, వరక రామారావును సంప్రదించగా వారి స్థితిగతులు పరిశీలించి స్ఫూర్తి పౌండేషన్ చైర్మన్ శ్రీవ్యాల్ దృష్టికి తీసుకెళ్లగా స్ఫూర్తి పౌండేషన్ ధాతల సహకారంతో స్ఫూర్తి పౌండేషన్ బోర్డు మెంబర్ తేజస్విని, వావిలాల సమక్షంలో ఒక లక్షా ఎనిమిది వేల రూపాయిలు చెక్ ను విద్యార్థికి తల్లీ దండ్రి సమక్షంలో శుక్రవారం అందించారు. మా ఆర్థిక పరిస్థిని అర్థం చేసుకొని ఆపదకాలంలో



ఆపన్న హస్తంలా మీ ఆర్థిక చేయూతకు జీవితాంతం ఋణపడి ఉంటామని, మేము సైతం సమాజానికి సేవ చేస్తామని..హర్షం వ్యక్తం చేస్తూ స్ఫూర్తి పౌండేషన్ దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## డ్రైనేజ్ సమస్య వలన బస్టాండ్ ప్రాంతంలో దుర్వాసన

ఇల్లంతకుంట మే 23 తెలంగాణ పత్రిక %ఎ%ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బస్టాండ్ ముందు తేలికపాటి వర్షానికి మురికి నీరు నిల్వ ఉండటం వలన దుర్వాసన వస్తుందని దుకాణదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇల్లంతకుంట గ్రామానికి చెందిన ఎర్రోజు వెంకట రామ బ్రహ్మం మాట్లాడుతూ డ్రైనేజీ సమస్య వల్ల మురికి నీళ్లు బస్టాండ్ ఆవరణలో నిలువ ఉండి దుర్వాసన రావడం



జరుగుతుందిని. దుర్వాసన వల్లన , విషజ్వరాలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా బస్టాండ్ నుండి గ్రామపంచాయతీ వెళ్లే దారి మధ్యలో మూల మలుపు ప్రమాదకరంగా మారిందని తరచూ రోడ్డుపై ఆటోలు, తినుబండారాల బండి రోడ్డుపై పెట్టడం వలన ఎదురుగా వచ్చే వాహనాలు కనబడక ప్రమాదాలు జరుగుతున్నాయని. అధికారులు వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు.

## వరి ధాన్యం తూకం వేసి వెంటనే రైస్ మిల్లులకు తరలించాలి

**- కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్**

కామారెడ్డి మే 23,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి త్వరగా తూకం వేసి మిల్లులకు తరలించాలని కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) అన్నారు. శుక్రవారం సదాశివనగర్ మండలంలోని అడ్లూరు ఎల్లారెడ్డి, కుప్రియల్, కామారెడ్డి మండలంలోని సారంపల్లి గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వర్షాకాలం ప్రారంభం కానున్న దృశ్య, అకాల వర్షాల కారణంగా కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసిపోతున్నదని, వరి పంట తడిసిపోకుండా ముందస్తుగా తూకం వేసి సంబంధిత మిల్లులకు తరలించాలని కేంద్రం ఇంచార్జీలను ఆదేశించారు. అకాల వర్షాలకు ధాన్యం



తడిసిపోకుండా టార్పాలిన్ లను వరి పంటపై కప్పివేయాలని తెలిపారు. ఆయన వెంట సంబంధిత తహసీల్దార్లు, పంచాయతీ కార్యదర్శులు, కేంద్రాల ఇంచార్జీ లు ఉన్నారు.

## లంచం తీసుకుంటూ పట్టుబడిన కానిస్టేబుల్

కామారెడ్డి ,మే 23 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లాలో ఓ కానిస్టేబుల్ ఏసీబీకి చిక్కారు. ఓ కేసు విషయంలో బాధితుడి నుంచి డబ్బులు తీసుకుంటూ కానిస్టేబుల్ సంజీవ్ అవినీతి నిరోధక శాఖ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. అనంతరం కానిస్టేబుల్‌ను అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు వివరాలు ఆరాతీస్తున్నట్లు తెలుస్తోంది. కాగా.. సంజీవ్ కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ నుంచి కోర్టులో సీడీవోగా పనిచేస్తున్నారు. ఈ క్రమంలో ఓ కేసులో ఉన్న వ్యక్తి నుంచి డబ్బులు డిమాండ్ చేసినట్లు సమాచారం. తీరా.. లంచం ఇవ్వలేని బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. అయితే లంచం డబ్బులు డిమాండ్ చేసిన వ్యవహారంలో కానిస్టేబుల్‌తో పాటు ఇంకా ఎవరెవరి పాత్ర ఉందనే విషయమై ఏసీబీ విచారణ జరుపుతోంది. ఈక్రమంలో పలువురు పోలీసు అధికారులను పిలిపించి వివరాలు ఆరాతీస్తున్నట్లు సమాచారం.

## మైనర్ల చేతికి మొబైల్స్ బైకులు ఇవ్వద్దు

**- ఎస్సై రామారావు**

తెలంగాణ పత్రికఖమ్మం/స్టాపర్ మే 23 మైనర్లు 18 ఏళ్ల కన్నా తక్కువ వయసున్న వారు.మొబైల్ ఫోన్లు, బైకులు ఇవ్వడం మంచిది కాదు. మొబైల్ ఫోన్ల వాడకం వల్ల, బైక్ నడపడం వల్ల వారికి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది. శుక్రవారం వైరా ఎస్సై పి రామారావు మాట్లాడుతూమైనర్లు బైక్ నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ ఫోన్ వాడటం చాలా ప్రమాదకరం. ఇది డ్రైవర్ దృష్టిని ప్రమాదాలను



పెంచుతుంది.భద్రత మైనర్లకు బైక్ ఇవ్వడం వల్ల భద్రతకు ముప్పు ఏర్పడుతుంది.తల్లిదండ్రులు మైనర్లకి మొబైల్స్, బైకులు ఇవ్వకుండా చూడాలి.వారిని డ్రైవింగ్ చేయకుండా నిరోధించాలి.వారికి డ్రైవింగ్ యొక్క ప్రమాదాలను వివరించాలి.సురక్షితంగా ఉండేలా చూడాలి ఎస్సై తెలిపారు వాహనాలను తోలేటప్పుడు ఆ వాహనాలకు నెంబర్ ప్లేట్స్ లేకుండా వాడొద్దు అని తెలిపారు, ముఖ్యంగా యువత మద్యం మత్తులో వాహనాలు నడపద్దని ఆయన సూచించారు

## ఆర్థిక సహాయం అందించిన ములుగు జిల్లా 108 ఉద్యోగులు.





ఏటూరునాగారం(ములుగు) మే23 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:సహోద్యోగి కుటుంబానికి ఆర్థిక సహాయంచేసిఆపద్బాంధవులుగా నిలిచిన ములుగు జిల్లా 108 ములుగు జిల్లా వెల్ఫేర్ అసోసియేషన్ఉద్యోగులు.ములుగు జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ అంబులెన్స్ డ్రైవర్ మార్కెండయ్యే కుమారుడు ఈ నెల14 వ తేదీనఅనారోగ్యంతో హైదరాబాద్ లోని ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస శ్వాస విడిచారు.లక్షల రూపాయలు అప్పు చేసి మరీ వైద్యం చేపించగా ఫలితం లేకుండాపోయింది. పేద కుటుంబం అప్పటికే అప్పులపాలైన తోటి ఉద్యోగి కుటుంబానికి ఏదైన సహాయం చెయ్యాలనే ఆలోచనతో ములుగు జిల్లా 108 ఉద్యోగ సంఘం సభ్యులు కొంత డబ్బుని పోగేసి దిశ దిన ఖర్మ రోజున ఉమ్మడి వరంగల్ జిల్లా 108,1021962 ప్రోగ్రాం మేనేజర్ మరిజ లక్ష్మణ్,రాష్ట్ర ఉద్యోగ సంఘ అధ్యక్షుడు బాలాజీ నాయక్ చేతుల మీదుగా 35000 రూపాయల ఆర్థిక సహాయం చేసి ఆ పేద కుటుంబానికి భరోసాగా నిలిచారు,ఆసరాగా ఆదుకున్నారు. ఆపదలో ఆదుకున్న తోటి ఉద్యోగులకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలుతెలిపారు.అనంతరం ఈ కార్యక్రమానికి ప్రాతినిధ్యం వహించిన సాయి రెడ్డి,రాజేష్ మాట్లాడుతూ జిల్లాలోని ఏ ఉద్యోగి కుటుంబంలో ఆపద వచ్చిన అందరి సమన్వయంతో ముందుకువచ్చి ఆదుకుందామనిఅన్నారు ఆర్థిక సహాయం అందించిన వారిలో ములుగు జిల్లాలోని 108,102 ఉద్యోగులు పాల్గొన్నారు.

## వడ్లు కొనుగోలు చేయండి మహాప్రభో...

**- నెల రోజుల నుండి కొనుగోలు కేంద్రంలోనే వడ్లు**

**- మొలకలు వచ్చిన వరి ధాన్యం**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 23రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలోని ఆవుల బిక్షపతి ఆవుల రాజశేఖర్ అనే రైతులు వడ్లు కొనుగోలు కేంద్రాలలో వడ్లు పోసి 30 రోజులు





అవుతున్న వరి ధాన్యం తూకం వేయకపోవడంతో గత ఐదు రోజుల నుండి కురుస్తున్న అకాల వర్షాలకు వరి ధాన్యం మొలకలు వచ్చాయి మొలకలు వచ్చిన వడ్లను చూసి రైతులు ఆవేదన చెందుతూ అధికారులు రైతుల గోడును ఎవరు పట్టించుకోవడం లేదంటూ వాపోతూ ఇప్పటికైనా అధికారులు తమ బాధను పట్టించుకుని మొలకలు వచ్చిన తమ వడ్లను కొనుగోలు చేయాలని అధికారులను కోరుకుంటున్నారు

## పిడుగుపాటుతో మృతి చెందిన గొర్లకాపర్ల కుటుంబాలకు పదిలక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి

**- భారత యాదవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సిద్ధి రమేష్ యాదవ్.**




ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మే 23తెలంగాణ పత్రిక) మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం ఓటాయి గ్రామంలో నిన్న కురిసిన అకాల వర్షం, పిడుగుపాటుతో గొర్ల కాపరి ఏషబోయిన చేరాలు యాదవ్ మృతి చెందడం జరిగింది. మృతి చెందిన గొర్ల కాపరి ఏషబోయిన చేరాలకు ప్రభుత్వం తరపున పది లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని, 1994 లో గొర్ల కాపర్ల కోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 559, 1016 జీవోలను ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదని, ఆవేదన వ్యకం చేశారు. వెంటనే గొర్ల కాపరులకు ఇచ్చిన జీవోలను అమలుపరచాలని, రాష్ట్రవ్యాప్తంగా పిడుగుపాటుతో మరణించిన ప్రతి గొర్ల కాపరి కుటుంబానికి పది లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని భారత యాదవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సిద్ధి రమేష్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.


## ఆపరేషన్ సింధూరం విజయవంతం పట్ల జవాన్లకు కృతజ్ఞతలు



**- వేములవాడ అర్బన్ మండలం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు**

వేములవాడ, మే,23, తెలంగాణ పత్రిక.వేములవాడ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు ఐదు రోజులపాటు జరుగుతున్న వృత్యాంతర శిక్షణలో భాగంగా ఈరోజు ఉదయం ప్రార్థన సమయంలో వేములవాడ అర్బన్ మండలంలో పనిచేస్తున్న ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులు అందరూ ఆపరేషన్ సింధూర్ విజయవంతమైనందుకు వీర సైనికులకు కృతజ్ఞతలు తెలుపుతూ తరువాత యుద్ధంలో వీరమరణం పొందిన జవాన్ల ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాల పాటు మౌనం పాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి భూక్య బన్నాజీ ,మండల్ రిసోర్స్ పర్సన్ లు కమలాకర్ రెడ్డి, చక్రపాణి ,రామచంద్రం సదానందం ,రాజు, కిషన్ వెంకటేశం, నిర్మల శిక్షణ ఆర్గనైజర్ బొజ్జ కృష్ణ, పట్టణ సిఆర్పి ఆకుల శ్రీనివాస్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రెడ్డి బిజినెస్ గ్రూప్ డైరీ ని రామ లింగారెడ్డికి అందజేసి నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఖమ్మం జిల్లా అధ్యక్షులు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 23):– రెడ్డి బిజినెస్ గ్రూప్ జిల్లా అధ్యక్షులు ఎల్ఐసి ఎండిఆర్టి ఏజెంట్ కేర్ హెల్త్ సీనియర్ హెల్త్ అడ్వైజర్ అయినటువంటి నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి స్వయంగా తిరుమల పాలెం పోలీస్ స్టేషన్ వెళ్ళి రామలింగారెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అలాగే రెడ్డి బిజినెస్ గ్రూప్ డైరీ ని అందజేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి తో పాటు కరాటే వేణు బీరెల్లి జానకి రెడ్డి బద్దం నవీన్ రెడ్డి సోలిపురం దుర్గారెడ్డి మరికొందరు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి నష్టపరిహారం అందజేత

పటాన్చెరు మే 23 తెలంగాణా పత్రిక: బొల్లారం మున్సిపల్ పరిధిలోని లక్ష్మి నగర్ కాలనీలో నివాసం ఉంటున్న నక్క శ్రీను బాబు విద్యుత్ షాక్ తో మరణించాడు. చందా నగర్ లో నిర్మాణంలో ఉన్న ఓ ఇంటిలో కరెంట్ పని చేస్తుండగా షాక్ తగిలి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. దీంతో విషయం గురించి మృతుని బంధువులు బొల్లారం మున్సిపల్ బిజెపి ప్రెసిడెంట్ కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి కి సమాచారం అందించారు. చందా నగర్ లో ఇంటి యజమానిని పిలిపించి మృతుడు శ్రీను బాబు భార్య కుమారి కి రూ 13,00,000/- ఇప్పించడం జరిగింది. మృతునికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుని కుటుంబం తరపున మాట్లాడి నష్టపరిహారం ఇప్పించిన ఆనంద్ కృష్ణారెడ్డి కి అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజల చెంతకు చేరువవుతున్న రెడ్ క్రాస్ సేవలు

**- ఇది సమాజ హితానికి గొప్ప ముందడుగు**
**- రెడ్ క్రాస్ సేవలు పల్లె పల్లెకు చేరాలి**
**- పరకాల పట్టణ కేంద్రంలో రెడ్ క్రాస్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ నూతన భవనానికి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**






పరకాల నియోజకవర్గం మే 23 (తెలంగాణ పత్రిక పరకాల పట్టణ కేంద్రంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించనున్న బ్లడ్ స్టోరేజ్ సెంటర్ నూతన భవనానికి శుక్రవారం రోజు భూమిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డా. కడియం కావ్య,జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షురాలు పి. ప్రావీణ్య, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డా. పి. విజయచందర్ రెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు పాలకవర్గ సభ్యులు సంయుక్తంగా శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ పరిపూర్ణ సామాజిక మార్పు కోసం యువతను స్ఫూర్తిదాయక మార్గంలో నడిపించాలి అని అన్నారు.మత్తుపదార్థాల వాడకాన్ని అరికట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలన్నారు. రెడ్ క్రాస్ భవన నిర్మాణానికి రూ. కోటి 50 లక్షల నిధులు మంజూరయ్యాయి అని, మరిన్ని సేవల కోసం అవసరమైతే నా వంతు సహాయం చేస్తాను," అని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ...రెడ్ క్రాస్ సేవలు గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాలి. రక్తాన్ని సేకరించి భద్రపరచడమే కాకుండా, ప్రమాదాల సమయంలో, ప్రసవాల్లో, థలసీమియా బాధితులకు ఇది ప్రాణ రక్షక సాధనంగా నిలుస్తుంది. ప్రతి ఒక్కరూ కనీసం మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలి."అలాగే కౌమార దశ బాలికల కోసం అవసరమైన ఐరన్ మాత్రలను అందించే కార్యక్రమం ప్రారంభించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షురాలు పి. ప్రావీణ్య , రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డా. పి. విజయచందర్ రెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, బొమ్మినేని పాపిరెడ్డి (ట్రెజరర్), సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, డా. మాగంటి శేషుమాధవ్, డా. సంధ్యారాణి, బిళ్ళ రమణారెడ్డి, శాశ్వత సభ్యులు, సిబ్బంది, ప్రభుత్వ అధికారులు, పోలీసు అధికారులు, మున్సిపల్ ప్రతినిధులు, ఇతర పార్టీల నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటవెంటనే మిల్లులకు తరలించాలి

**- విత్తనాలను అధిక ధరలకు విక్రయించరాదు**
**- ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలి**
**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**





పాలకుర్తి మే22(తెలంగాణ పత్రిక):ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, విత్తనాలకు అధిక ధరలకు విక్రయించరాదని, ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన ప్రక్రియలో పారదర్శకంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. శుక్రవారం, జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గంలోని ఈరవెన్ను, గూడూరు గ్రామాల పరిధిలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని, కొనుగోళ్ల రిజిస్టర్ లను, వడ్లు తూర్పారపట్టే విధానాన్ని తనిఖీ చేశారు. రైతుల నుంచి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వలు, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు.నియోజకవర్గంలో ఇప్పటికే దాదాపుగా ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయని, మిగిలిన ఈ రెండు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణను త్వరితగతిన పూర్తిచేసి, మిల్లులకు తరలించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, లారీల కొరత రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు.అలాగే కేంద్రంలో ఉన్న రైతులతో మాట్లాడారు. కేంద్రానికి ధాన్యాన్ని తీసుకొచ్చి ఎన్ని రోజులు అయింది? తేమ శాతం ఎంత ఉంది? కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? ధాన్యం అమ్మకాల వివరాలతో కూడిన రసీదులు అందిస్తున్నారా? వడ్ల తూకం సరిగా వేస్తున్నారా? అని ఆరా తీశారు. అనంతరం అదే మండల (పాలకుర్తి) కేంద్రంలో ఉన్న ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం, అలాగే శ్రీ సుధ ఫెర్టిలైజర్స్ దుకాణాలను సందర్శించి, కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ నేపథ్యంలో విత్తనాల క్రయవిక్రయాల రికార్డులు, కంపెనీల పత్రాలు, విత్తన ప్యాకెట్లపై లేబుల్స్, వ్యాపార లైసెన్స్, కొనుగోళ్ల రిజిస్టర్ లను, స్టాక్ నిల్వలతో కూడిన ధరల పట్టిక బోర్డును పరిశీలించారు.రైతులు అధీకృత విత్తన డీలర్ల వద్దనే విత్తనాలను కొనుగోలు చేయాలని, విత్తనాలను కొనుగోలు చేసిన తర్వాత విధిగా రైతు సంతకంతో కూడిన రసీదును ఇవ్వాలన్నారు. విత్తనాలను అధిక ధరలకు విక్రయించరాదని, అలా చేస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అదే విధంగా దుకాణంలో విత్తనాలు కొనుగోలు చేసిన పలువురు రైతులకు తానే స్వయంగా ఫోన్ చేసి మాట్లాడారు.ఎక్కడ కొన్నారు? ఎంతకు కొన్నారు? విత్తనాలకు అదనంగా నగదు ఏమైనా చెల్లించారా? ఈ విత్తన రకమే అని ఎలా తెలిసింది? గత సీజన్ లో ఏం వేశారు? రాబడి ఎంత వచ్చింది? బీటీ 3 రకం విత్తనాల అమ్మకాలు ఎక్కడైనా జరుగుతున్నాయా? అలాంటి వాటిని కొనుగోలు చేశారా? వంటి వివరాలను అడిగారు.ఈ మేరకు రైతులు స్పందిస్తూ.. ఆగ్రోస్, శ్రీ సుధ దుకాణాల్లో కొనుగోలు చేశామని, నాలుగు, ఐదు రకాల విత్తనాలు తీసుకున్నామని, మొత్తం రూ. 900, రూ. 1150కు కొనుగోలు చేశామని, పక్క రైతులు వాడారని, దిగుబడి బాగా వచ్చిందని, అందుకే ఆ రకమే కొనుగోలు చేశామని, గత సీజన్ లో కూడా రాబడి అధికంగా వచ్చిందని, అదనంగా నగదు అసలు చెల్లించలేదని, బీటీ 3 రకం విత్తనాలు ఎక్కడా కూడా లేవని రైతులు కలెక్టర్ కు వివరించారు. అందుకు గాను బీటీ 3 విత్తనాలు ఎక్కడా కూడా ఉపయోగించడానికి వీల్లేదని, అవి ఇంకా ప్రభుత్వ ఆమోదం పొందలేదని రైతులకు అవగాహన కల్పించారు. అలాగే వారి గ్రామాల్లోని రైతులకు కూడా ఈ విషయాన్ని తెలియజేయాలని కోరారు.లితదనంతరం స్థానిక మండలంలోని బమ్మెర గ్రామ పరిధిలో నిర్వహిస్తోన్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను కలెక్టర్ పర్యవేక్షించారు.ఈ క్రమంలో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల క్షేత్రస్థాయి ధ్రువీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, పక్కా సమాచారం సేకరించాలని, అర్హులను పారదర్శకంగా గుర్తించాలని, వారి వివరాలను ఆన్లైన్ లో తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తహసీల్దార్ నాగేశ్వర చారి, ఎంపిడిఓ రాములు, ఆర్ఐ రాకేష్ పాల్గొన్నారు.

# వరి కొనుగోలులో ప్రభుత్వం పూర్తిగా విఫలం

**- ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు**





కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక):వారి కొనుగోలు ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని దీంతో రైతులు రోడ్డు మీద పడాల్సిన పరిస్థితి ఏర్పడదని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అన్నారు. శుక్రవారంకొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని ముత్తంపేట , పారిగాంలో రైతులతో కలిసి ఎమ్మెల్యే హరీష్ బాబు రాస్తారోకో నిర్వహించారు.మండలంలోని ముత్తంపేట వరి కొనుగోలు కేంద్రం వద్ద వడ్ల కొనుగోళ్లలో జాప్యాన్ని నిరసిసూ రైతులు రాస్తారోకో నిర్వహిస్తున్నారని తెలుసుకొని వారికి సంఘీభావంగా రోడ్డుపై కూర్చొని రాస్తారోకో కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నరు .ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి, పౌర సరఫరాల శాఖ మంత్రి తడిసిన ధాన్యాన్ని కొంటామని చెప్తున్నారని, ఇక్కడేమో మాయిశ్చర్, తప్ప, తాల అని తీవ్ర జాప్యం చేస్తూ రైతులను నట్టేట ముంచుతున్నారని తెలిపారు. అకాల, చెడగొట్టు వానల వలన రైతులు ఆందోళనకు గురవుతున్నారని వారిని, ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలియజేశారు.కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం పండితే ఇప్పటివరకు 3500 మెట్రిక్ టన్నులు కూడా కొనుగోలు చేయలేదని విమర్శించారు. యాసంగి ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని అన్నారుఅడిషనల్ కలెక్టర్, సివిల్ సప్లైస్ డేవిడ్ దీక్ష శిబిరాన్ని సందర్శించి వరి కొనుగోళ్లను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు.సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు సివిల్ సప్లై కమిషనర్ చౌహన్ తో మాట్లాడి తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కమిషనర్ తడిసిన ధాన్యాన్ని కూడా కొంటామని హామీ ఇవ్వడం జరిగింది.పారిగాం లోకూడా ఇదే తరహా రాస్తారోకో నిర్వహిస్తున్నారని తెలుసుకొని రైతులకు సంఘీభావం తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యనారాయణ ,ఎమ్మార్వో పుష్పలత, ఏవో ప్రేమలత, గిరీషన్, భాజపా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, జిల్లా కార్యదర్శి రాజేందర్ గౌడ్, మండల అధ్యక్షురాలు చనకపురే లావణ్య, మాజీ జడ్పీటీసీ ఎల్ములే మల్లయ్య, మాజీ ఎంపిటిసి దుర్గం మోతిరాం, ఒడ్డేటి నాని, కుంచాల సత్తయ్య, శివరాం, నర్సింగ్ రావు, బాలాజీ, సురేష్, శ్రీను, సాయి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేసిన పిసిసి ప్రధాన కార్యదర్శి,మాజీ కౌన్సిలర్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 23 (తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల మరియు సినీటోగ్రాఫీ శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్ర ప్రభుత్వం ఏరియా ఆసుపత్రిలో 23వ వార్డు మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో పేదలకు రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ పాల్గొని పేదలకు రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేసి మాట్లాడుతూ..రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేద ప్రజలు ఆపదలో ఉంటే తానే ఆపదలో ఉన్నట్లుగా భావించి అనునిత్యం ప్రజల మధ్య పేద ప్రజలకు సేవలు చేస్తూ ఎంతోమంది పేద విద్యార్థులను ప్రతీక్ రెడ్డి పౌండేషన్ ద్వారా ఉన్నతమైన చదువులు చదివించి డాక్టర్లను ఇంజనీర్లను పైలెట్లను చేసిన ఘనత కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి దక్కుతుందని అన్నారు.ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధిలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి పాత్ర కీలకమని అన్నారు.మహాత్మ గాంధీ యూనివర్సిటీ బ్రాహ్మణవెల్ల ప్రాజెక్ట్ శ్రీశైలం సొరంగం పనులు బీబీనగర్ ఏమ్స్ ఆస్పత్రి కోసం ఎంపీగా ఉన్న సమయంలో 1300 కోట్లు నిధులు తీసుకొని వచ్చి ఆసుపత్రిని అభివృద్ధి చేయించడం జరిగింది.రాష్ట్రంలో అనేక రోడ్లను ఫోర్ లైన్లుగా మార్చి గౌరెల్లి టు భద్రాచలం వయా చత్తీస్గడ్ రోడ్లు వేయించడం మండల కేంద్రాలకు ఆర్ అండ్ బి శాఖ ద్వారా డబల్ రోడ్డు గ్రామీణ ప్రాంతాల రవాణా సౌకర్యం సులభంగా చేసిన ఘనత కుమార్ రెడ్డి వెంకట్ రెడ్డి కి దక్కుతుందని అన్నారు.కోమటిరెడ్డి వెంకటరెడ్డి వారికి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీర్వాదంతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో మరి ఉన్నతమైన పదులను అలంకరించాలని ఆ భగవంతుని కోరుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కైరవకొండ వెంకటేష్ రాచమల్ల రమేష్ శిగ నరేష్ గౌడ్ రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి పిట్టల బాలరాజ్ పల్లెలరా యాదగిరి దాసరి మధు గ్యాస్ చిన్న బండారు రవివర్ధన్ డాకురి ప్రకాష్ చిన్నగారి బలరాం జువ్వాడి శ్రీధర్ గౌడ్ రషీద్ షానూర్ బట్టు మహేందర్ లింగం సత్తి సాయి ప్రభాకర్ గంగారం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు సైబర్ నేరాలు, మోసాలపై అవగాహన సదస్సు



ఎద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మే 23. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమంలో భాగంగా, నాలుగవ రోజు స్థానిక గూడూరు పోలీసుల ఆధ్వర్యంలో, ఉపాధ్యాయులకు సైబర్ నేరాలు, సైబర్ మోసాలు, ఆడపిల్లల పట్ల, మహిళ పట్ల నేరాలు వంటి అంశాలపై, ట్రైనీ ఎస్సై కోటేశ్వరరావు, అమృనాయక్, రవి ఉపాధ్యాయులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. మహిళల, బాలికల భద్రతకు సంబంధించి పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రవికుమార్, ఎమ్మార్పీలు రవిచంద్ర, ఆదినారాయణ, మనోహర్, శ్రీనివాస్, రవి, యాకయ్య, మమత, రజిత మరియు సీఆర్పీలు ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ ని పరామర్శించిన ఆర్టీఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్యరెడ్డి.



తుర్కపల్లి మే 23 (తెలంగాణ పత్రిక) : యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో శుక్రవారం నాడు మాజీ ఎంపీటీసీ గిద్దె కర్ణాకర్ ను రాష్ట్ర ఆర్టీఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్యరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగాఇటీవల ప్రమాదం జరిగి,కాలుకు శస్త్రచికిత్స చేయించుకొని దత్తాయపల్లిలోని తన స్వగృహంలో కోలుకుంటున్న మాజీ ఎంపీటీసీని ఆర్టీఐ కమిషనర్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే గాయం నుంచి పూర్తిగా కోలుకుని ప్రజాక్షేత్రంలో ప్రజల్లోకి వెళుతారని ఆత్మస్థైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు దేవరుప్పుల మల్లేష్, ద్యానబోయిన మల్లేష్, ఎరుకల వెంకటేష్ గౌడ్,జెర్రిపోతుల చంద్రయ్య, ద్యానబోయిన నవీన్,కార్తిక్,గొప్ప కొండల్ రెడ్డి, ధ్యాన బోయిన బొందయ్య,( పవీణ్,గుజ్జుక రామచంద్రయ్య,పోషయ్య బండారి శ్రీను పాల్గొన్నారు.

## 26న కామారెడ్డిలో మెగా రక్తదాన శిబిరం

కామారెడ్డి ,మే 23 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం సోమవారంకామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆదిత్య హాస్పిటల్ లో రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుంది రక్తదానం చేయాలనుకున్న రక్తదాతలు ఈ రక్తదాన శిబిరానికి విచ్చేసి రక్తదానం చేసి తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలను కాపాడ లని శిబిరం నిర్వాహకులు కోరారు మన నిజామాబాద్ కామారెడ్డి జిల్లాల్లో సుమారుగా 250 మంది చిన్నారులు తలసేమియా వ్యాధితో బాధపడుతున్నారు వారికి ప్రతి 15 నుండి 20 రోజులకు ఒక యూనిట్ రక్తం వారి జీవితాంతం అవసరం ఉంటుంది సకాలంలో వారికి రక్తం అందనట్లయితే వారి ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఉంటాయి. ఈ చిన్నారుల కోసం నిర్వహిస్తున్న మెగా రక్తదాన శిబిరంలో రక్తదానం చేయవలసిందిగా జిల్లా వ్యాప్తంగా ఉన్న స్వచ్ఛంద సంస్థలు విద్యాసంస్థలు సామాజిక సేవా సంస్థలు,ఉపాధ్యాయ సంఘాలు, ఉద్యోగ సంఘాలు,అన్ని కుల సంఘాలకు,వ్యాపార సంఘాలకు మిగిలిన వారందరికీ పేరుపేరునా విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేస్తున్న రక్తదాతలను అభినందించాలనే మంచి ఉద్దేశంతో ఆదిత్య హాస్పిటల్ సిరిసిల్ల రోడ్ కామారెడ్డి వారు ప్రతి రక్తదాతకు స్టీల్ వాటర్ బాటిల్ ను,ప్రశంస పత్రం మరియు కీ చైన్ ను అందించడం జరుగుతుంది.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం

నల్లబెల్లి మే 23 (తెలంగాణపత్రిక): నల్లబెల్లి మండలంలోని ముచ్చింపుల గ్రామానికి చెందిన బోట్ల.ఎర్ర సాంబయ్య భార్య రజిత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారము బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్ సూచన మేరకు ఒక క్వింటా బియ్యం శుక్రవారం అందజేయడం జరిగింది. అనంతరం మృతురాల కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్. పార్టీ కార్యకర్తలు నాయకులు బోట్ల పవన్. ధర్మారం సాంబయ్య బొనగాని మోహన్.కక్కర్ల సురేష్. పులి రవి. దొమ్మటి రవి తాళ్లపల్లి అనిల్. మధుకర్. ప్రవీణ్. నరేష్. రాజు. తిరుపతి. దయాకర్. కుమారస్వామి. రమేష్. రాజేష్. ప్రశాంత్.ప్రవీణ్. తదితరులు పాల్గొన్నారు..

## మండల ప్రెసిడెంట్ గా శ్రీనివాస్ కార్యదర్శి గా బ్రహ్మేంద్రరావు

తెలంగాణ పత్రిక అశ్వారావుపేట టౌన్ మే 23:అశ్వరావుపేట నియోజకవర్గం అశ్వరావుపేట మండలం వినాయకపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు అరహ కమిటీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఆదేశాల మేరకు మరియు అశ్వరావుపేట నియోజకవర్గం ఇంచార్జ్ కట్రం స్వామి దొర ఆధ్వర్యంలో అశ్వరావుపేట మండలం ప్రజల కోరిక మేరకు నార్లపాటి శ్రీనివాస్ ను మండల పార్టీ ప్రెసిడెంట్ గా మరొకసారి అవకాశం ఇచ్చినందుకు మరియు అశ్వరావుపేట మండల నూతన ప్రధాన కార్యదర్శిగా ఉప్పల బ్రహ్మేంద్రరావు ని నియమించడం జరిగింది ఈ అవకాశం కల్పించిన అశ్వరావుపేట మండల ప్రజలందరికీ పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము ఇది మాకు మరింత బాధ్యత కల్పిస్తుంది. ప్రజల ఆశయాలకు న్యాయం చేయడమే మా ప్రధాన లక్ష్యంగా పార్టీ విజయ పరంపరను కొనసాగిస్తూ అందరి సమిష్టి సహకారంతో ముందుకు సాగడానికి సిద్ధంగా ఉన్నాము అని తెలుగుదేశం నాయకులు తెలియజేయటం జరిగింది.

# ధాన్యం కొనుగోళ్ళు త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి మే 23,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కొనుగోలు కేంద్రాలలోని ధాన్యాన్నీ త్వరగా కాంటాలు పూర్తి చేసి వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పేర్కొన్నారు. గురువారం భిక్కనూర్ మండలం లోని జంగంపల్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అకాల వర్షాలు ఉన్నందున కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని త్వరగా తూకం వేసి రైస్ మిల్లులకు తరలించాలి అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 446 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 70,358 మంది రైతుల నుండి 851 కోట్ల విలువైన 3.67 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరిగిందని తెలిపారు. దీంట్లో 1.88 మెట్రిక్ టన్నుల దొడ్డు రకం, 1.78 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం కొనుగోలు చేశామని. ఇప్పటి వరకు 56,544 రైతులకు 762.99 కోట్ల వరకు డబ్బులు చెల్లింపులు కూడా పూర్తయ్యాయనీ తెలిపారు. గతేడాది పోలిస్తే అనగా రబీ 2023-24 ఇదే సమయానికి 58694 రైతుల నుండి 2.79 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయగా, అదేవిధంగా ఆ క్రిందటి ఏడాది అనగా రబీ 2022-23 సీజన్ లో 44707 రైతుల వద్ద నుంచి 2.52 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ను కొనుగోలు చేశామన్నారు. గత రెండు సీజన్ లతో పోలిస్తే ఈ రబీ సీజన్ లో ధాన్యం కొనుగోళ్ళు, రైతులకు చెల్లింపులు 40% అధికంగా చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు సన్న రకం ధాన్యం అమ్మిన 27,542 మంది రైతులకు బోనస్ చెల్లింపులకు రూ.82.96 కోట్లు ప్రభుత్వానికి సిఫార్సు చేశామన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఉన్న కొనుగోలు కేంద్రాలలో అకాల వర్షాలను దృష్టి లో ఉంచుకొని కేంద్రాలలో తగినన్ని టార్పాలిన్ లను ఏర్పాటు చేయాలనీ మార్కెటింగ్ శాఖ వారికి సూచించారు. అలాగే రైతులు తమ వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో అమ్ముకునే క్రమములో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ పౌరసరఫరాల సంస్థ జి.రాజేందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లిఖార్జున బాబు, డి.సి.ఓ రామ్మోహన్, సంబందిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి పనులను వేగవంతం చేయండి.!

### హుస్నాబాద్ పట్టణంలో ద్విచక్ర వాహనంపై తిరుగుతూ పరిస్థితిని పరిశీలించిన మంత్రి పొన్నం

హుస్నాబాద్ ప్రతినిధి మే 23 (తెలంగాణ పత్రిక) హుస్నాబాద్ పట్టణంలో రాత్రి కురిసిన వర్షానికి ఇళ్లలోకి, షాపులలోకి నీళ్ళు వచ్చిన ప్రాంతాలను శుక్రవారం మంత్రి పొన్నం ప్రభాకర్ ద్విచక్ర వాహనంపై తిరుగుతూ పరిశీలించారు. జాతీయ రహదారి విస్తరణ లో భాగంగా పెండింగ్ డ్రైనేజీ పనులు ఆలస్యం వల్లే రాత్రి కురిసిన వర్షానికి ఇళ్లలోకి,షాపులోకి నీళ్లు వచ్చాయని తెలిపారు స్థానిక నాయకులు, అధికారులతో కలిసి సమస్యాత్మక ప్రాంతాలు మల్లెచెట్టు చౌరస్తా , అనభేరీ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా, సిద్దిపేట రోడ్డు, పోతారం రోడ్డు వద్ద నాళాలను,కల్వర్టు లను పరిశీలించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ పాత డ్రైనేజీ నాళాలు మూసుకుపోవడం జాతీయ రహదారి పనుల్లో డ్రైనేజీ నిర్మాణాలు పూర్తి కాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని డ్రైనేజీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జాతీయ రహదారి అధికారులను, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పట్టణంలో వర్షం కురిసినప్పుడు ఇబ్బందులు రాకుండా ఉండడానికి తక్షణం తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.వర్షాకాలం సమీపిస్తుండటంతో పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.కాంట్రాక్టర్లు పనులలో జాప్యం చేసి నిర్లక్ష్యం వహిస్తే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు.ఎల్కతుర్తి నుండి సిద్దిపేట జాతీయ రహదారి పనుల్లో



పట్టణంలో పనులు వేగవంతం చేయాలి స్థానికులు సహకరించాలని పట్టణంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల డ్రైనేజీ కనెక్టివిటీ పూర్తి కాకపోవడంతో హుస్నాబాద్ లో వర్ష ప్రభావంతో ఇళ్లలోకి షాపులలోకి నీళ్ళు పోయాయని మంత్రికి అధికారులు వివరించారు పట్టణంలో ఇళ్లలోకి దుకాణాల్లోకి నీళ్ళ పోకుండా చర్యలు తీసుకుంటున్నామని స్థానికులు సహకరించాలని కోరారు. మున్సిపల్ అధికారులకు ఆదేశాలు ప్రతి కల్వర్టు దగ్గర మున్సిపల్ సిబ్బందిని పెట్టి వర్షం పడినప్పుడు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## బంజారా బిడ్డకు అరుదైన గౌరవం..!

### - ప్రముఖ బంజారా ప్రవచనకర్త ఎస్పీ నాయక్ మహారాజ్ కు ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ లో చోటు- హర్షం వ్యక్తం చేసిన గిరిజన సంఘ నేతలు




హుస్నాబాద్ ప్రతినిధి మే 23 (తెలంగాణ పత్రిక) హుస్నాబాద్ నియోజకవర్గంలోనే అక్కన్న పేట మండలం నందారం గ్రామంలో దేవా నాయక్ తండాకు చెందిన ఎస్పీ నాయక్ అనే గిరిజన బిడ్డకు అరుదైన గౌరవం దక్కింది హైదరాబాద్ ఆడిటోరియంలో ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ ఆధ్వర్యంలో బుక్ ఆఫ్ రికార్డర్ లో చోటు దక్కింది ప్రముఖ బంజారా ప్రవచనకర్త ఎస్పీ నాయక్ కు వండర్ బుక్ రికార్డులో చోటు దక్కింది. తన సేవలను గుర్తించి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇండియా చీఫ్ కోఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్ చేతుల మీదగా అలాగే డీసీపీ మధుకర్ స్వామి చేతుల మీదగా ఈ అవార్డును తీసుకున్నట్లు ఎస్పి నాయక్ తెలిపారు.అనంతరం బింగి నరేందర్ గౌడ్ మాట్లాడుతూ ఎస్పీ నాయక్ అతి చిన్న వయసులో బంజారా జాతిలో పేరు ప్రఖ్యాతలు సంపాదిస్తూ అటు భక్తి మార్గంలో ఇటు సమాజంలో జాతి శ్రేయస్సు కోసం అనునిత్యం ఓ బోధకుడిలా ఓ సేవకుడిలా పనిచేస్తున్నారు అన్నారు తన ప్రతి తండాలో విగ్రహ ప్రతిష్టలు చేస్తూ గుళ్ళు గోపురాలలో తండాలు తిరుగుతూ బంజారా ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ హాతి రాం బాబా ఇలా బంజారా జాతిలో ఉన్న దైవాల చరిత్రలను బోధిస్తూ బంజారా జాతిని సన్మార్గంలో నడిపిస్తున్న నాయకుడు అంటూ కొనియాడారు ఎన్నో పాటలు రాసి పాడి బంజారా భక్తి పాటల మాంత్రికుడుగా పేరు తెచ్చుకొని అనేక వేదికలపై ఎన్నో ప్రశంసలు అందుకున్నారు వాటిలో అప్పా అవార్డు. బంజారా స్వరం అవార్డు. గద్దర్ అవార్డు. కీర్తి పురస్కారం. కొమరం భీమా వార్డ్. ఇలా ఒకటి కాదు రెండు కాదు అనేక అవార్డు అందుకుంటూ తను సేవలను గుర్తించి గతంలో ఇండియాన్ ఎంపైర్ యూనివర్సిటీ బెంగళూరు వారు కూడా గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. ఇలాంటి పాటల మాటల మాంత్రికుడికి ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ గుర్తించి ఎస్పీ నాయక్ కు అవార్డు లభించిందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఎస్పీ నాయక్ మాట్లాడుతూ ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డులో నాకు చోటు కలిగినందుకు ధన్యుణ్ణి అంటూ నేను చేసే సేవలను గుర్తిస్తూ అనేక అవార్డులు నాకు వరించాయని నా ఊపిరి ఉన్నంతవరకు బంజారా జాతి శ్రేయస్సు కోసం బంజారా ధర్మం కోసం దేశ ధర్మం కోసం నేను అనునిత్యం పని చేస్తానంటూ పేర్కొన్నారు ఈ అవార్డు రావడం పట్ల హుస్నాబాద్ నియోజకవర్గ లోని పలు గిరిజన సంఘ నేతలు వర్షం వ్యక్తం చేశారు.

## మానవత్వం చాటుకున్న వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య..

వరంగల్ జిల్లా మే 23 (తెలంగాణ పత్రిక) వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మరోసారి మానవత్వం చాటుకున్నారు. పరకాల పర్యటనలో భాగంగా హనుమకొండ నుండి పరకాల రోడ్డు మార్గంలో వెళుతూ రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని చూసి తన వాహనాన్ని నిలిపివేశారు. వరంగల్ ఎంపీ కడియం కావ్య స్వయానా ఒక డాక్టర్. రాజకీయ నాయకురాలు అనే కాదు డాక్టర్గా ఎందరికో వైద్య సేవలను అందించారు. తాజాగా ఆమెలో మరోసారి డాక్టర్ బయటికి వచ్చారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ వ్యక్తులకు వెంటనే ప్రథమ చికిత్స చేసి అందరిచేత ప్రశంసలు అందుకున్నారు. దామెర మండలం, సైలని బాబా దర్గా సమీపన బైక్ యాక్సిడెంట్ జరిగింది. అటుగా వెళుతున్న పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తన వాహనాన్ని ఆపి సంఘటన స్థలంలో జరిగిన ప్రమాదం గురించి ఆరా తీశారు. వెంటనే గాయపడిన వారికి ప్రథమ చికిత్స నిర్వహించి అంబులెన్స్ పిలిపించి, సమీప ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు. వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ఇలా



రోడ్డు ప్రమాదాలకు గురైన వారికి సాయం చేయడం మొదటిసరేం కాదు. గతంలోనూ తన కాన్వాయ్ని ఆపి.. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి ప్రథమ చికిత్స చేసి ఆసుపత్రికి తరలించారు.

## ఏరియా హాస్పిటల్ ను ఆకస్మిక తనికి చేసిన ఆర్.జి 1 జిఎం లలిత్ కుమార్



గోదావరిఖని:మే23(తెలంగాణ పత్రిక ప్రతినిధి) ఈ రోజు ఆర్.జి 1 ఏరియా జిఎం లలిత్ కుమార్ ఏరియా హాస్పిటల్ ఆకస్మిక తనికి చేయటం జరిగింది. ఈ సందర్భంగా హాస్పిటల్ లో మందుల స్టోరేజ్ యొక్క స్థితి మరియు పేషెంట్ కు అందుతున్న మందుల వివరాలను సంబందిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిఎం మాట్లాడుతూ ఎక్కడ కుడా మందుల కొరత రాకుండా తగు చర్యలను తీసుకోవాలని సూచించారు. అవసరమైతే మందులను లోకల్ గా కొనుగోలు చేసి అందించేలా చూడాలని సూచించారు. ప్రతి ఒక్క ఉద్యోగికి తప్పని సరిగా మందులు అందేలా చూడాలని తెలిపారు. మెడికల్ స్టోర్ కి వెళ్ళి మెడికల్ కెపాసిటీ తెలుసుకున్నారు. పేషెంట్ లకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా తగు సౌకర్యాలు కల్పించారు సూచించారు. ఏరియా హాస్పిటల్ లోని క్యాజువాలిటీ వార్డ్ ను సందర్శించి అక్కడ పేషెంట్ లకు అందుతున్న వైద్య సేవల గురించి వైద్య అధికారులను అడిగి తెలుసుకోవటం జరిగింది. జిఎం తో పాటు డివైసిఎంఓ డాక్టర్ అంబిక, సెక్యూరిటీ ఆఫీసర్ వీరా రెడ్డి ఏరియా హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీలకు నిధులు కేటాయింపు హర్షణీయం: వాసరి లింగా రావు



కొండపాక, మే 23, (తెలంగాణ పత్రిక): పంచాయతీలకు పెండింగ్ నిధుల విడుదల చేయడం హర్షణీయమని కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసరి లింగా రావు అన్నారు. శుక్రవారం కొండపాక మండల కేంద్రంలోని దుద్దెడ ఎక్స్ రోడ్డు లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క లకు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచుల పదవీ కాలం మూడేళ్ల ముందు నుంచి చేసిన పనులకు బిల్లులు రాక అనేక ఇబ్బందులు పడ్డారని తెలిపారు. గత ప్రభుత్వం స్థానిక సంస్థలకు కనీస గౌరవం కూడా ఇవ్వలేదన్నారు. పెండింగ్ బిల్లుల కోసం ఎదురుచూస్తున్న గ్రామపంచాయతీలకు ప్రభుత్వము రూపాయలు రూ.153 కోట్లు విడుదల చేయడం పదివేల పెండింగ్ బిల్లుల

## మడేలయ్య దేవాలయానికి గ్రానైట్ ఇచ్చిన హరీశ్



నంగునూరు, మే 23 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామంలో రజక సంఘం కుల దైవమైన మాడేలయ్య దేవాలయానికి అవసరమైన గ్రానైట్ రాయిని మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు తన స్వంత ఖర్చులతో అందించారు. మడేలయ్య గుడికి అవసరమైన 1600 చదరపు అడుగుల గ్రానైట్ అందించారు. ఈ గ్రానైట్ రాయిని శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు బెదురు తిరుపతి, కత్తుల జనార్ధన్ రెడ్డి, వంగర మల్లారెడ్డి, చిలకల తిరుపతిరెడ్డి, బెదురు మల్లేశం, బండి మల్లేశం సమక్షంలో రజక సంఘం నాయకులకు దేవాలయం వద్ద అందించారు. ఈ సందర్భంగా హరీష్ రావుకు రజక సంఘం సభ్యులు అనరాజుల పరశురాములు, బండి నరసింహులు, సురేశ్, శీను, మల్లేశం, తిరుపతి, మల్లేశం తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

## సైబర్ క్రైమ్ పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి : ఎస్ఐ ప్రవీణ్ కుమార్



మునగాల - ప్రతినిధి, మే 23, (తెలంగాణ పత్రిక)ఉపాధ్యాయ వృత్యంతర శిక్షణలో భాగంగా మునగాల మండలం కేంద్రంలో ఐదు రోజుల పాటు నిర్వహించిన సదస్సులో శుక్రవారం మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న ఆర్థిక నేరాలకు సంబంధించినటువంటి సైబర్ క్రైమ్ గురించి, విద్యార్థులు దురాలవాట్లకు గురై డ్రగ్స్ కు అలవాటు పడుతున్నారని అటువంటి విషయాలను కూలంకషముగా వివరించారు. మండలంలోని పాఠశాలల్లో ఎక్కడైనా విద్యార్థులు గాని సమాజంలో ఇతరులు గాని డ్రగ్స్ వంటి దురాలవాట్లకు బానిసలైతే వారిని గుర్తించి పోలీసు వారికి తెలియజేయాల్సిందిగా కోరారు. మండలం లోని ఉపాధ్యాయులందరితో కలిపిగ్రూపును తయారు చేసి డ్రగ్స్ నుండి విద్యార్థుల ఆరోగ్యము కాపాడలని, సైబర్ క్రైమ్ ద్వారా ఆర్థికంగా నష్టపోవద్దని ఉపాధ్యాయులకు తెలియజేసినారు. ఎక్కడైనా సైబర్ క్రైమ్ జరిగిన గంట లోపల 1930కు ఫోన్ చేసి తెలియజేసినట్లయితే వారి సొమ్ము భద్రంగా సమకూర్చే అవకాశం ఉందని తెలియజేశారు. పై విషయాల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడుతూ, సమాజం లోని వ్యక్తుల ఆర్థిక నష్టాన్ని నివారించుకోవచ్చు అని స్పష్టంగా తెలియజేశారు.

## మందకృష్ణ మాదిగ కు శుభాకాంక్షలు తెలియజేసిన రాజేందర్ కుమార్ మాదిగ

గోదావరిఖని:మే23(తెలంగాణ పత్రిక ప్రతినిధి)పద్మశ్రీ అవార్డును స్వీకరించడానికి ఢిల్లీకి బయలుదేరిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ను ముందస్తుగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మార్పీఎస్ అనుబంధ ఎం ఎస్ పి పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధి కొండల రాజేందర్ కుమార్ మాదిగ ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ ఉద్యమ సంస్థను స్థాపించి 30 సంవత్సరాలు సుదీర్ఘంగా పోరాటం చేసి ప్రజలకు ఉపయోగపడే అనేక పథకాలు తీసుకొచ్చారు. ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ సాధించిన పోరాట యోధుడు గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ త్యాగాలను గుర్తించి భారత ప్రభుత్వం అత్యున్నత గౌరవప్రదమైన పద్మశ్రీ అవార్డును ప్రకటించింది ఈ సందర్భంగా ఈనెల 27వ తారీకు నాడు ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదగా గౌరవ మన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారు పద్మశ్రీ అవార్డును స్వీకరించబోతున్న శుభ సందర్భంగా రామగుండం రైల్వేస్టేషన్లో మందకృష్ణ మాదిగ అన్న గారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి వేలవంతులు లక్ష డబ్బులు మహాకళ ప్రదర్శన నిర్వహణ కమిటీ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రముఖ వాగ్గేయకారు రామంచ భరత్ గారు సలిగంటి రవికుమార్ అబ్దుల్ సలీం రామంచ భారత్ మంద శివ

# పామాయిల్ తోటలు పరిశీలించిన భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు :-ప్రభాకర్ రెడ్డి..!





దమ్మపేట మే 23 తెలంగాణ పత్రిక:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి శుక్రవారం దమ్మపేట మండలం మారుమూల గిరిజన ప్రాంతం పామాయిల్ గిరిజన రైతు తోటలు జగ్గారం. గండుగులపల్లి గ్రామాలలో సన్నా చిన్న కారు రైతు తోటలు పరిశీలించి ఆఫ్ టైప్ మొక్కలను ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో వారి తోటలు చూసి కొన్ని చెట్లు తొలగించిన వాటిని కూడా పరిశీలించడం జరిగింది.. ప్రభాకర్ రెడ్డి పామాయిల్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ 1.పామాయిల్ తోటలు వేసుకుని అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సోదరులను ప్రోత్సహిస్తూనే మరొక్క కుంభకోణం కొంతమంది అధికారులు చేస్తుంటే రక్షించ వలసిన వాళ్ళు కాపాడ వలసిన వాళ్లు ఈ జిల్లాలో ముగ్గురు మంత్రులు గిరిజన ఎమ్మెల్యేలు ఉన్నా కూడా అక్రమాలు అరికట్టలేని పరిస్థితుల్లో ఉన్నారని వ్యక్తపరిచారు. 2016 నుండి 2022 వరకు ఓ ప్రభుత్వ ఉద్యోగి నాసిరకం మొక్కలు నర్సరీలో కలిపి రైతు తోటలకి సప్లై చేసినారని రైతులు ఆవేదన వ్యక్తపరుస్తూ ఉంటే కనీసం రైతు బాధ తెలుసుకోవటానికి స్థానిక ఎమ్మెల్యేకూడా మా బాధలు తెలుసుకోవడానికి ఖాళీ లేనట్లు వ్యవహరిస్తున్నారని వ్యక్తపరుస్తున్నారు. నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించండి. విత్తన చట్టంలో ఆయిల్ ఫామ్ ని చేర్చండి. అక్రమాలను వెలుగు తీయండి. మీరు చేయకపోతే మా బిజెపి పార్టీ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి తెలియపరిచి తగు న్యాయం చేయుటకు రైతు పక్షాన మేము ఉంటామని ఈ సందర్భంగా రైతులకు హామీ ఇచ్చారు. గిరిజన నాయకుడు కారం శ్రీరాములు మాట్లాడుతూ. మా గిరిజన హరిజన సన్న చిన్న పామాయిల్ రైతు సోదరులు విజ్ఞప్తి మేరకే ఈ ఆఫ్ టైప్ పామాయిల్ మొక్కల సమస్య ప్రభుత్వ దృష్టికి కేంద్ర ప్రభుత్వ దృష్టికి సంబంధించిన అందరికీ తెలియపరుస్తారని ఉద్దేశంతో ఈరోజు ఈ సమస్య ఈ జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి గారికి వివరించటం జరిగింది మా యొక్క సమస్యని తెలుసుకొని మా గిరిజన తోటలు నష్టపోయిన రైతు సోదరుల తోటలను ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు న్యాయం చేస్తారని న్యాయం చేయాలని ఈ సమస్య పరిష్కారం కోసం రైతు సోదరులకు అండగా ఉండాలని ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వారిని గిరిజన నాయకుడిగా కోరనైనది. ఈ కార్యక్రమంలో.. రైతులు రైతు సంఘ నాయకులు తుంబూరు మహేష్ రెడ్డి చెలికాని సూరిబాబు వెంకట్రావు కొరస. వీరస్వామి. కురుస ముత్యాలు కొమరం భీముడు వెంకటరావు వసంతరావు వీరస్వామి రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆఫీసులో దివ్యాంగుల వయోవృద్ధుల జిల్లా స్థాయి కమిటీ సమావేశం

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మే 23 తెలంగాణ పత్రిక కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన దివ్యాంగుల జిల్లా స్థాయి కమిటీ సమావేశం మరియు వయోవృద్ధుల జిల్లా స్థాయి కమిటీ సమావేశ%శీ% ఐ.డి.ఓ.సి సమావేశ మందిరం నందు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ దివ్యాంగులైన చిన్నపిల్లలకు విద్య ముఖ్యమని, డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్, స్పెషల్ ఎడ్యుకేషన్, ఐ.ఈ.డి. స్కూల్స్ నందు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని జిల్లా విద్యాశాఖ, ఐసిడిఎస్ అధికారులు శ్రద్ధ వహించి దివ్యాంగ పిల్లలను గుర్తించి పాఠశాలకు పంపే విధంగా తమ చర్యలు తీసుకోగలరని తెలిపారు. ఆర్.బి.కే.ఎస్. వాహనం ద్వారా చెక్ అప్స్, హోం విజిట్స్, ఎడ్యుకేషన్, భవిత స్కూల్స్ ద్వారా అలవెన్సులు, స్కాలర్షిప్లు మంజూరు చేస్తారని, వాటిని కచ్చితంగా అమలు చేసేటట్లు చూస్తామని, అన్ని సంక్షేమ పథకాలలో ఐదు శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని, బ్యాక్లాగ్ వేకెన్సీస్ నింపుటకు చర్యలు తీసుకుంటామని, యూ.డి.ఐ.డి. కార్డులు మంజూరు చేయుటకు , సదరు సమస్యలను పరిష్కరించుటకు చర్యలు తీసుకుంటామని, జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా అర్హులైన దివ్యాంగులకు పనులు కల్పిస్తామని, అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాలు నందు ర్యాంపులు లేని చోట ర్యాంపులు ఉండేలా చర్యలు తీసుకుంటామనీ, సివిల్ సప్లై డిపార్ట్మెంట్ ద్వారా అంత్యోదయ కార్డులు జారీ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని, బ్యాటరీ ఆపరేటర్ సైకిల్స్ రిపేర్ చేయుటకు టెక్నీషియన్లను నియమిస్తామని, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన మరియు ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన వంటి ఇన్సూరెన్స్ స్కీమ్స్ సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు. జిల్లా వయోవృద్ధుల కొరకు ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా మరియు వెల్నెస్ సెంటర్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని, జిల్లాలోని అన్ని మండలాలలో ఆయుర్వేదిక్ క్యాంపులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని, వయోవృద్ధులకు సహాయ సహాయ ఉపకరణములు కొరకు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తల్లిదండ్రుల మరియు వయోవృద్ధుల పోషణ లు మరియు సంక్షేమ చట్టం ద్వారా వయో వృద్ధులకు రక్షణ కల్పిస్తామని, మెయింటెనెన్స్ ట్రిబ్యునల్ ద్వారా కేసులు త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోహిత్ రాజ్ జిల్లా ఎస్పీ, , వేణుగోపాల్ అడిషనల్ కలెక్టర్, డి.అనసూర్య ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్, ఎస్.జయలక్ష్మి అడిషనల్ డిఎంహెచ్ఓ, సిహెచ్ రాజేష్ మెప్మా పీడి, జిల్లా ఉపాధి కల్పనాధికారి కే.శ్రీ రామ్, జిల్లా ఇండస్ట్రియల్ ఆఫీసర్ మధుసూదన్ రెడ్డి, ఈ.ఇందిరా బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్, కే. సంజీవరావు జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్, డి మధు ఆర్డిఓ కొత్తగూడెం, డి. దామోదర్ రావు ఆర్డీవో భద్రాచలం, ఈడి ఎస్సీ కార్పొరేషన్ ఆర్ ఉపేందర్, జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా, సిడిపివోలు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి:జిల్లా కలెక్టర్


## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



నిర్మల్ జిల్లా :– ప్రతినిధి మే 23 తెలంగాణ పత్రిక: పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని కలెక్టర్, శాసన సభ్యులు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పదో తరగతి విద్యార్థులు కృషితో మంచి ఫలితాలు సాధించారని, వారి విజయంలో భాగస్వాములైన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గర్వంగా ఉందని, భవిష్యత్తులో మరింత స్థాయిలో రాణించి, జిల్లాకు గౌరవం తీసుకురావాలని కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్, ఎమ్మెల్యేలు విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి వారి జీవిత లక్ష్యాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ, పదవ తరగతిలో గొప్ప ఫలితాలు సాధించడం అభినందనీయమని, క్రమశిక్షణతో విద్యను కొనసాగించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు దేశవ్యాప్తంగా ప్రతిభ చూపుతున్నారు అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ప్రజాప్రతినిధులు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా విద్యాధికారి పి. రామారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ అలీ, భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ఏక్త యాత్ర ను విజయవంతం చేసిన హిందూ బంధువులందరికీ,బిజెపి శ్రేణులకు ధన్యవాదాలు

## - బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్



కరీంనగర్ టౌన్,మే23(తెలంగాణ పత్రిక)హనుమాన్ జయంతి రోజున కేంద్ర మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన "హిందూ ఏక్తాయాత్ర" ను విజయవంతం చేసిన హిందూ బంధువులందరికీ, బిజెపి నాయకులు, కార్యకర్తలు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దూబాల శ్రీనివాస్ తెలిపారు. కరీంనగర్లో 12 సంవత్సరాల క్రితం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభమైన హిందూ ఏక్తా యాత్రకు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో గుర్తింపు , ప్రాధాన్యత వచ్చిందని తెలిపారు.ప్రతి ఏటా హనుమాన్ జయంతి రోజున కరీంనగర్ పట్టణంలో అత్యంత వైభవంగా హిందూ ఏక్తాయాత్ర నేడు హిందువుల సంఘటితశక్తి కి దిక్సూచిగా మారిందని పేర్కొన్నారు. 22న హనుమాన్ జయంతి రోజున హిందూ ఏక్తాయాత్ర ఎంతో వైభవంగా జరిగిందని , వర్షాన్ని లెక్కచేయకుండా అశేష సంఖ్యలో తరలివచ్చిన హిందూ బంధువుల రాకతో ఏక్తా యాత్ర విజయవంతం అయిందన్నారు.రాజకీయాలకతీతంగా ప్రజలు, హిందూ ధర్మం గురించి ఆలోచించే సమాజం,యువత స్వచ్ఛందంగా ఈ యాత్రలో పాల్గొన్నారని వారందరికీ ధన్యవాదాలుతెలియజేస్తునట్లు చెప్పారు. యాత్ర విజయవంతం కోసం కృషిచేసిన బిజెపి నాయకులు కార్యకర్తలు అందరికీ యాత్రకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

## - ప్రత్యేక పూజలు నిర్వహించిన హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్,సిపిఐ నేత చాడ వెంకటరెడ్డి.. భక్తులకు మహా అన్న ప్రసాదం ఏర్పాటు- ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యమైన వారికి ధన్యవాదాలు..



చిగురుమామిడి,మే23 (తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి గ్రామ శివారులోని శ్రీ స్వయంభు పాంబండ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం, ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాలను ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ గురూజీ ఉమేష్ స్వామి ఆధ్వర్యంలో ఆలయంలో మహా పూర్ణాహుతి,మూర్తుల ప్రతిష్ట మహోత్సవం,శిఖర ప్రతిష్ట, శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఉదయం నుండి నిర్వహించారు.భక్తులను ఆకట్టుకునే విధంగా ఆలయాన్ని కోటి 50లక్షల రూపాయలతో అందంగా నిర్మించారు. స్వామివారిని దర్శించుకునేందుకు హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితెల సతీష్ కుమార్,సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,మాజీఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి,హైదరాబాద్ యూసఫ్ గూడ మాజీ కార్పొరేటర్ గుర్రం మురళీ గౌడ్,సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, విగ్రహదాతలు ఆకవరం భవాని శివప్రసాద్ లు హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.10సంవత్సరాల కాలంలో లక్షలాది మంది భక్తుల నమ్మకాన్ని నిలబెడుతూ మరో కొండగట్టుల దినదిన అభివృద్ధి చెందుతున్న భక్తుల చిరకాల వాంఛ విగ్రహ ప్రతిష్టతో నెరవేరిందని పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధి కురిసి పంటలు బాగా పండాలని వారు కోరారు.విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి వచ్చిన భక్తులకు మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు.విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను తిలికించేందుకు రాష్ట్రం నలుమూలనల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఆలయానికి వచ్చిన అతిథులను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. హైదరాబాద్ యూసుఫ్ గూడా మాజీ చైర్మన్ గుర్రం మురళి గౌడ్ దంపతులు ఆలయ అభివృద్ధి కోసం లక్ష రూపాయలను,విగ్రహ ప్రతిష్ట లో గజమాలను అందజేశారు.ఆలయ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆగమశాస్త్ర పండితులు నమిలికొండ రమణాచార్య స్వామి,సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల ఆధ్యక్షుడు మామిడి అంజయ్య,సిపిఐ పార్టీ మండల అధ్యక్షుడు నాగేల్లి లక్ష్మారెడ్డి,యజ్ఞశాల నిర్మాణ దాతలు చిట్టుమల్ల సుజాత విశ్వనాథం గుప్తా,మాజీ వైస్ ఎంపీపీ ఆకవరం భవాని శివప్రసాద్,మోహన్ రెడ్డి,నాయకులు సన్నీల్ల వెంకటేష్, గోలి బాపురెడ్డి,ముక్కెర సదానందం,బొడిగ పరుశురాములు,పిడిశెట్టి రాజు,తెరాల సత్యనారాయణ, దుడ్డేల లక్ష్మీనారాయణ,కత్తుల రమేష్,పోటు మల్లారెడ్డి,రామోజు కృష్ణమాచారి,బరిగెల సదానందం,హనుమల్ల సత్యనారాయణ,జక్కుల బాబు, తెరాల అమర్,తాడం శేఖర్,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జరగబోవు స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలి

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి



సమావేశంలో మాజీ జడ్పిటిసి తీయల తిరుమల్ గౌడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు అనంతరెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

కామారెడ్డి మే 23,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :రాష్ట్రంలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచే విధంగా పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి ఎన్నో పథకాలు అమలు చేస్తుందని గుర్తు చేశారు ఎన్నికలకు ముందు చెప్పిన హామీలను దశలవారీగా అన్ని అమలు చేస్తూ ప్రజల మన్నాలు పొందుతూ ఉందని ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రతి కార్యకర్త నాయకులు ప్రతి ఊరిలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం చేయాలని ఆయన సూచించారు ఈ

# జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో నివసించే యువత అన్ని రంగాల్లో ముందుండాలి

## ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మే 23 తెలంగాణ పత్రిక :కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లాలోని గిరిజన ప్రాంతాలు మరియు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు,మైదాన ప్రాంతాల్లోని వలస గిరిజన యువతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వివిధ రకాల కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంది.ఇందులో భాగంగానే ఈ రోజు దమ్మపేట పోలీసుల ఆధ్వర్యంలో దమ్మపేట మండలంలోని కొండ రెడ్ల గ్రామమైన పూసుకుంటలో ఉండే 12 మంది యువకులకు దమ్మపేట పోలీసుల ఆధ్వర్యంలో డ్రైవింగ్ లైసెన్సులను ఇప్పించడం జరిగినది. శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ చేతుల మీదుగా వారికి లైసెన్స్ కాపీలను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలో ,,ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువతకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా ఉంటుందని తెలిపారు.వారికి క్రీడా పోటీలు నిర్వహించడం,ఉద్యోగాలు సాధించేలా వారిని ప్రోత్సహించి కోచింగ్ ఇప్పించడం వంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు.ఎంతోమంది ఏజెన్సీ ప్రాంత యువత మద్యానికి బానిసలై వాహనాలను నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురై తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని అన్నారు.కనీసం డ్రైవింగ్ లైసెన్సులు కూడా లేకుండా పోలీసుల వాహన తలిఖీలలో పట్టుబడుతున్నారని అన్నారు.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఏజెన్సీ ప్రాంతాలలో నివసించే యువతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రైవింగ్ లైసెన్స్ లను ఇప్పించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం పూసుకుంట గ్రామ యువతను వారి గ్రామ సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లికి బోనాలు

## - సల్లంగా చూడో పోచమ్మ తల్లో అంటూ ప్రత్యేక పూజలు..-24న ఎల్లమ్మతల్లికి బోనాలు...



చిగురుమామిడి,మే23 (తెలంగాణ పత్రిక):సల్లంగా చూడో పోచమ్మ తల్లో అంటూ కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్నముల్కనూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లికి శుక్రవారం బోనాల కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షుడు పైడిపల్లి చంద్రయ్య, ఉపాధ్యక్షులు చప్పులతో ప్రతి గడప నుండి మహిళలు బోనాలను నెత్తిన పెట్టుకొని శివసత్తులు నృత్యాల మధ్య గ్రామంలోని పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని మొక్కులు చెల్లించుకున్నారు. ఈనెల 24న శనివారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి పెద్ద ఎత్తున బోనాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దాదాపు కోటి రూపాయలతో భక్తులు మెచ్చే విధంగా అన్ని హంగులతో రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని నిర్మించినట్లు చెప్పారు. భవిష్యత్తులో అందరం ఐక్యమత్యంతో మరింత పెద్ద ఎత్తున జాతరను నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు పైడిపల్లి చంద్రయ్య గౌడ్,ఉపాధ్యక్షులు చిలువేరు శ్రీనివాస్ గౌడ్, చిలువేరు వెంకటేష్,పైడిపేల్లి సతీష్ గౌడ్,పైడిపల్లి వెంకటేష్,పైడిపేల్లి రమేష్,పూదరి వేణుగోపాల్ గౌడ్,చిలువేరు వేణు గౌడ్, పైడిపల్లి తిరుపతి గౌడ్, పైడిపల్లి కనకయ్య గౌడ్,రంగు లక్ష్మయ్య,గట్టు రాజు గౌడ్,మడ్డి సత్తయ్య, గట్టు తిరుపతి,పైడిపల్లి అంజయ్య,జాగిరి కిషన్,బుర్ర రంగయ్య,పైడిపల్లి అంజయ్య, ముంజ ఐలయ్య,పైడిపల్లి కనకయ్య,పైడిపల్లి తిరుపతి, మల్యాల శ్రీనివాస్,నోముల తిరుపతి,పైడిపల్లి అంజయ్య,గట్టు తిరుపతి,వెంకటేష్,పైడిపల్లి నరేష్,మేడి అంబదాస్,రంగు శ్రీధర్,రంగు శ్రీకాంత్,పైడిపేల్లి అనిత,బండారి చంద్రశేఖర్ గౌడ్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తరగతికి ఒక ఉపాధ్యాయుని

# చొప్పున నియమించేందుకు కృషి

### - ప్రాథమిక విద్యలో గట్టి పునాది వేసి పిల్లల,దేశ భవిష్యత్తుకు బంగారు బాట వేయాలి

### :జిల్లా విద్యాశాఖ అధికారి కందుల సత్యనారాయణ-రాజపేటలో ఉపాధ్యాయుల శిక్షణా కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన డీఈవో






యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 23 (తెలంగాణ పత్రిక): ప్రాథమిక పాఠశాల స్థాయిలో పిల్లలు వారి తల్లిదండ్రుల లక్ష్యాలు నెరవేరేందుకు ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుని చొప్పున ప్రతి పాఠశాలకు కనీసం ఐదు ఉపాధ్యాయులు ఉండేలా సిఫారసు చేసినట్లు,శిక్షణ లోని అంశాలను తరగతి గదిలో అమలుచేసి ప్రాథమిక స్థాయి విద్యలో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు కోసం గట్టి పునాదివేయాలని,దేశ బంగారు బాటకు దోహదపడుతుందని జిల్లా విద్యాధికారి కందుల సత్యనారాయణ అన్నారు.రాజాపేట ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల కెపాసిటీ బిల్డింగ్ ట్రైనింగ్ కేంద్రాన్ని జిల్లా విద్యాధికారి కందుల సత్యనారాయణ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు.ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇక్కడ జరిగే 5 రోజుల శిక్షణ కార్యక్రమం ను సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలన్నారు.ప్రతి ఉపాధ్యాయులు నిబద్ధతతో విధులు నిర్వహించాలని,విద్యార్థులకు మంచి నైతిక విలువలతో కూడిన నాణ్యమైన విద్యను బోధించాలని సూచించారు.ప్రతి విద్యార్థి ధారాళంగా

చదవాలని,గణిత పరిక్రియలు సులభంగా నేర్చుకునేలా ప్రోత్సహించాలని,దానికి అనుగుణంగా భోదనా మెలుకువలు ఈ శిక్షణ ద్వారా నేర్చుకోవాలని అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు ప్రభుత్వ పాఠశాల ను తనదిగా భావిస్తూ విద్యార్థుల నమోదు పెంచుకోవాలని సూచించారు.మండల విద్యాధికారి చందా రమేష్ మాట్లాడుతూ ఈ 5 రోజుల శిక్షణ కార్యక్రమం గూర్చి వివరించారు.మండలంలో జరుపుతున్న బడిబాట కార్యక్రమం,చేసిన కార్యక్రమాల గూర్చి డీఈఓ కు వివరించారు.రాజపేట మండలంలో గత ఏడాది పాఠశాలల పనితీరు, ప్రస్తుత శిక్షణ తరగతులు చక్కగా కొనసాగుతున్నాయని డివో సంతృప్తి వ్యక్తం చేస్తూ ఎంఈఓ చందా రమేష్ ను ప్రత్యేకంగా అభినందించారు.జిల్లాలోనే రాజపేట మండలం ఆదర్శంగా ఉందని కితాబిచ్చారు.ఈ కార్యక్రమం సందర్భంగా డిఇఓ శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులచే నేరుగా చర్చించారు. కష్టపడుతూ ఇష్టంగా బోధన చేయాలని డిఇఓ అన్నారు.గత విద్యా సంవత్సరం సింగారం ప్రాథమిక పాఠశాలలో పాఠశాల సంఖ్య గణనీయంగా పెరగడం పట్ల ప్రధానోపాధ్యాయురాలు సరితను డిఈఓ అభినందిస్తూ ప్రత్యేకంగా ప్రశంసించారు.ఒకరికి మించి ఒకరు మండలంలోని పాఠశాలల వారు ఓటపోటీగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.గత విద్యా సంవత్సరం తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ, ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయుల కృషి వల్ల ఈ విద్యా సంవత్సరం అన్ని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం. శశికుమార్, జే. ప్రభాకర్, ఎంఆర్పీలు నమిల భరత్ కుమార్ గౌడ్, జే. కరుణాకర్,జే. మహేందర్, ఎస్. శ్రీధర్, కె. నరేష్,రాజ రాజేశ్వరి,కె.సరిత తదితరులు పాల్గొన్నారు. శిక్షణ తరగతుల నిర్వహణ సందర్భంగా ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎంఈఓ చందా రమేష్ ను డిఇఓ ప్రశంసించారు.

# నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు

### -ప్రతి ఉపాధ్యాయుడు మార్గదర్శకుడే-.... -వందేమాతరం' రవీందర్





పాలకుర్తి మే23(తెలంగాణ పత్రిక):జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలకుర్తిలో మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నరసయ్య అధ్యక్షతన నిర్వహించబడుతున్న ఐదు రోజుల ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమంలో భాగంగా నాలుగవ రోజు శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు తక్కలపల్లి రవీంద్ర హాజరై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

ప్రస్తుత సమాజాన్ని మార్పు చేసే గొప్ప అవకాశం ఉపాధ్యాయులకు మాత్రమే ఉన్నదన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు మార్గదర్శకుడై ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు చేరుకోవడంలో ముఖ్య పాత్ర పోషిస్తారు అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు బాగుపడినప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఎంతోమంది మేధావులు,నాయకులు, గొప్పవారు అందరు కూడా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులే అని కొనియాడారు. ప్రతి ఉపాధ్యాయుడు ప్రేమతో విద్యార్థుల మనసును గెలుచుకున్నప్పుడే ఉన్నతమైన వ్యక్తులుగా ఎదిగి వారు గమ్యాన్ని చేరుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 35 ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాలల నుండి 100 మంది ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు శిక్షణ తరగతులకు హాజరవుతున్నారు. 8 మంది రిసోర్స్ పర్సన్స్ తెలుగు, గణితం, ఇంగ్లీషు విజ్ఞాన శాస్త్రాలలో ప్రత్యేక శిక్షణను అందిస్తున్నారు. మండల విద్యాశాఖ అధికారి పోదుగంటి నరసయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసే ప్రతి కార్యక్రమాన్ని కూడా విద్యార్థులకు అందే విధంగా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ మంది విద్యార్థులను నమోదు చేయడానికి కృషి చేయాలని, తల్లిదండ్రులను గ్రామ ప్రజా ప్రతినిధులను, యువకులను కోరారు. ప్రభుత్వ పాఠశాలలో రెండు జతల ఉచిత స్కూల్ యూనిఫార్మ్, వారానికి మూడు కోడిగుడ్లతో పౌష్టికాహారంతో మధ్యాహ్న భోజనాన్ని అందిస్తూ, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు అందించి. మంచి శిక్షణ పొందిన ఉపాధ్యాయుల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో బోధిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ శిక్షకులుగా సూర్య ప్రకాష్, శేషగిరిరావు, ప్రణయ్, శ్రీనివాస్, ఏకాంబరం, క్రాంతి కుమార్, రమేష్, ప్రధానోపాధ్యాయులు ఇమ్మడి అశోక్, చిదురాల శ్రీనివాస్,దోకూరు రాములు, తండ మల్లయ్య, వెంకటేశ్వరరావ, శైలజ, సరళ, ఎంఆర్సి సిబ్బంది రమేష్, అరుణ కిషన్ సరేష్, సునీత, సాంబయ్య, ,మల్లేష్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ శిరీష హాస్పిటల్‌లో బాలింతమృతి

### మెజిస్టేరియల్ విచారణకు ఆదేశించిన- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి-ప్రభుత్వ వైద్యులు రోగులను ప్రైవేటుకు రెఫర్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం- జిల్లా కలెక్టర్

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మే 23: గత డిసెంబర్లో కాన్పు కోసం ఆస్పత్రికి వచ్చిన దామరచర్ల మండలం, జైత్రం తండాకు చెందిన అడావత్ రాజేశ్వరికి వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్యం సరిగా లేనప్పటికీ సకాలంలో ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం లో నిర్లక్ష్యం వహించి రాజేశ్వరి మృతికి కారణమైన మిర్యాలగూడ శిరీష ఆస్పత్రి పై మెజిస్టీరియల్ విచారణతో పాటు, శాఖా పరమైన విచారణకు ఆదేశిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.గత సంవత్సరం డిసెంబర్లో మృతురాలు రాజేశ్వరి కాన్పు కోసం మిర్యాలగూడలోని శిరీష ఆస్పత్రికి వెళ్లగా, అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్ శిరీష చివరి క్షణం వరకు ఆసుపత్రిలో ఉంచుకొని అనంతరం నల్గొండ లోని ప్రభుత్వ ప్రధానాస్పత్రికి పంపించగా, డిసెంబర్ 28 న నల్గొండ ప్రభుత్వ ప్రధానాస్పత్రిలో ప్రసవానంతరం రాజేశ్వరి మృతి చెందిన విషయం తెలిసిందే. రాజేశ్వరి మృతి చెందిన సంఘటనలో నిర్లక్ష్యం వహించిన మిర్యాలగూడ శిరీష ఆస్పత్రి పై మెజిస్టేబుల్ విచారణకు ఆదేశిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా కేంద్రంలోని ఉదయాదిత్య భవన్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో మాతృ మరణాలపై నిర్వహించిన సమీక్ష సందర్భంగా ఈ కేసు విచారణకు రాగా వైద్యాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇలాంటి సంఘటనలు జిల్లాలో పునరావృతం అయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పేషెంట్ల అవగాహన లోపం, నిర్లక్ష్యం, తదితర కారణాలవల్ల మాతృ మరణాలు సంభవించకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారుఈ మధ్యలో ఏదైనా ఆరోగ్య సమస్య తలెత్తినట్లయితే తక్షణమే చికిత్స అందించాలని, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం స్థాయిలో సాధ్యం కానట్లయితే ఏరియా ఆసుపత్రులకు రిఫర్ చేయాలని అన్నారు. ప్రభుత్వ వైద్యులు రోగులను ప్రైవేట్ ఆస్పత్రులకు రిఫర్ చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.బాల్య వివాహాలు, మూఢనమ్మకాలు, తదితర కారణాలవల్ల ప్రసవమైన తర్వాత మహిళలు మరణిస్తున్నారని, మరికొన్ని కేసుల్లో సరైన చికిత్సలు తీసుకోకపోవడం, పౌష్టికాహార లోపం వల్ల మరణాలు సంభవిస్తున్నాయని,



ఈ అంశాల పట్ల ముఖ్యంగా మారుమూల గిరిజన ప్రాంతాలలోని ప్రజలు, గర్భిణీ స్త్రీలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని, ఇందుకుగాను ఆశ, అంగన్వాడి, ఏఎన్ఎంలు ఇళ్లిళ్ళు తిరిగి వారికి అవగాహన కల్పించాలన్నారు. మాతృ మరణాలను నివారించేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు ఐసిడిఎస్, రెవెన్యూ ,పంచాయతీరాజ్ తదితర అన్ని శాఖలు తోడుగా నిలవడంతో పాటు, అవసరమైన అన్ని రకాల సహకారాలు అందిస్తామని తెలిపారు. గ్రామాలలో ఎవరైనా ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్ముతున్నట్లు తమ దృష్టికి వస్తే అలాంటి వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ , డి సి హెచ్ ఎస్ మాతృనాయక్, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ అరుణ కుమారి , జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, డిప్యూటీ డిఎంహెచ్వోలు, వైద్యాధికారులు, ఎం సి హెచ్ సూపర్వైజర్లు, సిడిపివోలు, ఆశ కార్యకర్తలు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు .

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ

### పంపిణీ చేసిన ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్

సత్తుపల్లి మే 23(తెలంగాణ పత్రిక): మున్సిపాలిటీ కేంద్రంలోని రాణి సెలెబ్రేషన్స్ ఫంక్షన్ హాల్ నందు స్థానిక ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి పాల్గొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో భాగంగా లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. సత్తుపల్లి పట్టణంలో 369 మందికి మండలం లోని గ్రామాల వారీగా మొత్తం 581 మంది పేద కుటుంబ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలు 10 సంవత్సరాల నిరీక్షణ తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం పేదవాడి ఇంటి కల నెరవేర్చడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక చొరవతో తెలంగాణ రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఇందిరమ్మ గృహ నిర్మాణాలతో పండగ వాతావరణం తలపిస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో మాత్రమే పేద కుటుంబ సభ్యులకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న రాష్ట్ర మంత్రివర్యులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి, రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి , ఖమ్మం జిల్లా ఎంపీ రామసహాయం రఘురామ్ రెడ్డికి ప్రజలందరూ తరపున స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయ్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణం మున్సిపల్ కమీషనర్ నరసింహ, ఎమ్మార్వో, నిర్మాణశాఖ డి ఈ ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇల్లు నిర్మాణంలో మొదటినుండి చేపట్టవలసిన ప్రతి అంశాన్ని



లబ్ధిదారులకు పూర్తిగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పంచాయతీ సెక్రెటరీ, ప్రభుత్వ అధికారులు,సిపిఐ పార్టీ దండు ఆదినారాయణ,సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ సుజాల రాణి తోట, సత్తుపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్స్,సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, చల్లగుళ్ళ కృష్ణయ్య,ఉడతనేని అప్పారావు, దొడ్డా శ్రీను, ఇమ్మనేని ప్రసాద్ రావు, ముత్తా రెడ్డి,సుబ్బారెడ్డి, కమల్ పాషా, నరకుల్ల అప్పారావు, మాజీ ఎంపీపీ చల్లారి వెంకటేశ్వరరావు, సత్తుపల్లి పట్టణంలో అన్ని వార్డుల మరియు సత్తుపల్లి మండలం లోని అన్ని పంచాయతీల ఇందిరమ్మ కమిటీలు, సత్తుపల్లి మండలం, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు, ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాల రవాణా,ఉత్పత్తి విక్రయాలపై ప్రత్యేక నిఘా

### జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపిఎస్.,



సిరిసిల్ల, మే 23, (తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నట్లుగా,రవాణా, ఉత్పత్తి చేస్తున్నట్లు సమాచారం అందింతే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ప్రజలకు,రైతులకు జిల్లా ఎస్పీ సూచించారు.వానాకాలం సాగు ప్రారంభమవుతున్న వేళను దృష్టిలో వుంచుకోని రైతన్న నకిలీ విత్తనాల బారీన పడకుండా ముందస్తు చర్యలకై జిల్లా పోలీసులు సిద్ధంగా ఉందని నకిలీ విత్తనాల సరఫరా,ఉత్పత్తి,అమ్మకాలు అరికట్టడానికి వ్యవసాయ శాఖ,జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో తరచు తనిఖీలు చెప్పట్టడం జరుగుతుందన్నారు.జిల్లాలో నకిలీ విత్తనాల అక్రమ రవాణా, విక్రయాలను అడ్డుకోవడానికి పోలీస్,వ్యవసాయ అధికారులచే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని,గతంలో నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారియొక్క కదలికలను ఎప్పటికప్పుడు గమనించడం జరుగుతుందన్నారు.నకిలీ విత్తనాలు కలిగి ఉన్నా, అమ్మిన,రవాణా చేసే వ్యక్తుల పై క్రిమినల్ కేసులు,పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందన్నారు.జిల్లాలో ఒక్క రైతుకు కూడా నకిలీ విత్తనాలతో మోసపోకుండా చూసే బాధ్యత వ్యవసాయ, పోలీసు అధికారులు పై ఉంటుందని,జిల్లా పరిధిలో ఉన్న ఫర్టిలైజర్ షాప్, సీడ్స్ షాప్స్ లపై నిఘా ఉంచి ఆకస్మిక తనికిలు చేస్తూ నకిలీ విత్తనాల విక్రయాలను,రవాణాను అడ్డుకట్ట వేయడం జరుగుతుందని,రైతులు సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ షాప్ నుండి విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండా బిల్ తీసుకోవాలని సూచించారు.రైతులకు ఎవరైనా నకిలీ విత్తనాలు,నకిలీ పురుగుల మందులు అమ్ముతున్నారని సమాచారం ఉంటే డయల్100 కి లేదా పోలీస్ వారికి సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు.

# నవ వధూవరులను దీవించిన మంత్రి పొంగులేటి



తెలంగాణ పత్రిక ఖమ్మం స్టాఫర్ /మధిర మే 23 రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మధిర లో పర్యటించారు. పర్యటనలో భాగంగా రెడ్డి గార్డెన్స్ నందు జరుగుతున్న కోట జయరాజు కుమార్తె డా.కోట వినూత్న, డా. వెంకట్ ల వివాహ వేడుకకు, సాయి నగర్ కాలనీ నందు నల్లగట్ల సాయిప్రణిత్ వివాహ వేడుకకు, కాలనీ నందు అఖిల్ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినూతన వస్త్రాలను కానుకగా అందించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు యన్నం కోటేశ్వరరావు తండ్రి అనారోగ్యంతో ఉండగా వారిని పరామర్శించారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు, దేవిశెట్టి రంగారావు, పాక్స్ చైర్మన్ కటికల సీతారామి రెడ్డి సభ్యులు అమరవాది సత్యనారాయణరెడ్డి, వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, రమేష్, బండి వెంకటేశ్వర్లు, లక్ష్మారెడ్డి, అక్కినపల్లి నాగేశ్వరరావు, చిలకా సత్యం, సోమ రవికాంత్, తమ్మిశెట్టి బాల కృష్ణ నరసింహారావు, చిలకా రాజేంద్రప్రసాద్, గద్దల యశోద పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో

# ఐదు రోజుల ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ

గరిడేపల్లి:(తెలంగాణ పత్రిక) మే 23: గరిడేపల్లి మండలంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఐదు రోజుల "ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ" కార్యక్రమంనకు జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో కె. అశోక్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమం జరుగుతున్న విధానాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. అదేవిధంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే నాణ్యమైన మెరుగైన విద్య అందుతుంది కావున గ్రామాలలోని ప్రతి బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అదేవిధంగా జూన్ 6 నుండి జరిగే బడిబాట కార్యక్రమాన్ని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్ మాట్లాడుతూ మండల పరిధిలో అన్ని గ్రామాలలో ఇప్పటికే ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని మరలా జూన్ 6 నుండ బడిబాట



కార్యక్రమంలో గుర్తించిన అడ్మిషన్ల అందరూ ఉపాధ్యాయులు చేర్చుకోవటానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమములో మండల ఎంఆర్పిలు, ఆర్ రాంబాబు, బి సైదులు, ఆర్రవీందర్, బి నాగేశ్వరరావు, బి కోటేశ్వరరావు, బి నాగేశ్వరరావు, రాంబాబు సి ఆర్ పి లు రామకృష్ణ ,అశోక్, రాములు మరియు మండల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మీ ఎన్నికలలో మీ కన్నా ఎక్కువ శ్రమ పడతా మంత్రి పొన్నం

భీమదేవరపల్లి మండలం ప్రతినిధి మే 23 (తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పార్టీని బలపరిచే లక్ష్యంతో, భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గ్రామ, మండల, బ్లాక్ , స్థాయిలకు యువ రక్తాన్ని చేర్చడం ద్వారా పార్టీని పటిష్టం చేయాలని ఉద్దేశంతో ఈ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. అనుబంధ సంఘాలు, మహిళా విభాగాలు, బూతు స్థాయి నేతలు అందరూ దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను పార్టీ కార్యకర్తలు తీసుకోవాలని స్థానిక సంస్థలు ఎన్నికలలో కాంగ్రెస్ జెండాను ఎగరవేయాలని పిలుపునిచ్చారు. మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం హామీలను కొనసాగిస్తూ, కొత్తగా 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, గ్యాస్ సిలిండర్ ఆరోగ్యశ్రీ రూ 10 లక్షలు, ఇల్లు రుణమాఫీ, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలను అమలు చేస్తున్నాం. గత 10 ఏళ్లలో ఇచ్చిన 443 డబల్ బెడ్ రూములు ఇండ్లలో, ముల్కనూరుకు 243, హుస్నాబాద్ టౌన్ కు 140, మండలానికి 60 ఇండ్లను కేటాయించాం. ప్రస్తుతం ఏడాదికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం లక్ష్యం, ఉన్నారు. పేదలకు సన్నబియ్యం, ట్రాక్టర్ల పంపిణీ, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీ బస్సులు కొనుగోలు, గ్రామాలలో తాగునీరు, సీసీ రోడ్లు, అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు . హనుమకొండ జిల్లాలో వంగర వద్ద నవోదయ పాఠశాల, దేవాదుల ప్రాజెక్టు ద్వారా నీటి పంపిణీ వంటి కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. హుస్నాబాద్ నియోజకవర్గం అంటే ఎక్కడికి వెళ్లినా గౌరవం పెంపొందించేలా చేస్తున్నామని తెలిపారు.

